whether in view of the paucity of medical aid facilities to the fishermen in the coastal areas in Srikakulam district, the Government propose to start a hospital for the benefit of the fishermen at Jagannadhapuram village, Palthalagam firka, Narasannapeta taluq?

The Minister for Health and Medical (*Sri Y. Sivarama Prasad*) :—

The answer is in the affirmative.

శ్రీ టి. పాపారావు:— అది ఎప్పటికి తయారవుతుంది?

శ్రీ వై. శివరామప్రసాద్ :— Dirctor of Medical Services నుంచి ప్రపోజల్సు రాగానే మొదలు పెట్టుతారు.

ANTI RABIC TREATMENT.

335—

* 727 Q.—*Sri K. Ramachandra Reddy* :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(*a*) whether it is a fact that on 30-3-1962 the treatment to persons for dog-bite was stopped in the Anti-Rabic Clinic of the Osmania General Hospital, Hyderabad for want of necessary Serum ; and

(*b*) whether it is the only Anti-Rabic Clinic Centre in the city ?

Sri Y. Sivarama Prasad :—

(*a*) The treatment to persons for dog-bite was not stopped altogether on 30-3-1962 at the Anti-Rabic Clinic of the Osmania General Hospital, Hyderabad, but no injections were given on that day to the patients as the stock of Vaccine was exhausted.

(*b*) Besides the one in the Osmania General Hospital, Hyderabad there is another clinic for Anti-Rabic Treatment run by the Secunderabad Division of the Municipal Corporation of Hyderabad at Komarguda Municipal Dispensary.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ-నార్త్):—ఇంతకుముందు కుక్క కాటుకు గురి అయిన వారికినిసర్టిఫై చేసే అధికారం హెల్త్ ఆఫీసరుకు ఉండేది. ఇప్పుడు హెల్త్ ఆఫీసరుతో బాటు తాసిల్దారుకూడ సర్టిఫై చేయాలనే నిబంధన ఉన్నదా? లేక పాత నిబంధనే అమలులో ఉన్నదా ?

శ్రీ వై. శివరామప్రసాద్:—ఇంకా తేలికగా ఈ treatment అందజేయటం ఎలాగా అనే విషయం ఆలోచిస్తున్నాము.

శ్రీ టి. పోతరాజు:—హెల్త్ ఆఫీసరు సర్టిఫికెట్ పొందటమే చాల కష్టముగా ఉన్నది. మళ్లీ తాశిల్దారుకూడ సర్టిఫై చేయాలంటే వారిద్దరు చుట్టూ తిరగటానికి రోగులు కష్టపడుతున్నారు. తాశిల్దారు సంగతి వదిలివేసి హెల్త్ ఆఫీసరు సర్టిఫికేట్ యిస్తే చాలుననే విషయం ఆలోచిస్తారా ? ఈ treatment బెజవాడ గవర్నమెంటు హాస్పిటల్‌లో సీరం సరిపడినంత లేదని, ఎక్కువ మంది వస్తే ట్రీట్‌మెంట్ సాధ్యం కాదని చెబుతున్నారు. అక్కడ తగినంత సీరం సప్లై చేయిస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్:—కర్ణం సిఫార్సు, తాసిల్దారు సర్టిఫికేటు కావాలనే దాన్ని గురించి, ఆ కష్టాలన్నీ తొలగించటానికి ఆలోచిస్తున్నా మని మనవి చేస్తున్నాను. బెజవాడ హాస్పిటల్ సంగతి వేరే ప్రశ్న వేస్తే విచారిస్తాము.

శ్రీ వి. సత్యనారాయణ:—కుక్క కరవగానే హాస్పిటల్‌కు వచ్చి complaint చేస్తే వారికే నేరుగా వైద్యము చేయటానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్:—ఆ procedure అంతా తేలికచేయటానికి ఆలోచిస్తున్నాము.

CONSTITUTION OF BOARD OF INDUSTRIES

336—

* 679 Q.—*Sri P. Rajagopal Naidu* (Put by *Sri K. V. Narayana Reddy*): - Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether any Board of Industries has been constituted in the State ; and

(*b*) if so, its functions ?

The Minister for Industries (*Sri M. N. Lakshminarasayya*) :—

(*a*) There is a Board of Industries constituted under the State Aid to Industries Act, one Board for Andhra and one Board for Telengana region have been constituted.

(*b*) The Boards of Industries assist the State Government in dealing with applications for the grant of aid under the State Aid to Industries Acts.

శ్రీ కె. వి. నారాయణ రెడ్డి:—ఆంధ్ర ప్రాంతం కొరకు ఒక బోర్డు తెలంగాణాకు ఒక బోర్డు ఉన్నది. వీటి integration ఎందుకు కాలేదు.

Sri M. N. Lakshminarasaiah :—The question of integration of both the Acts is under the active consideration of the Government.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:—Integration కాకపోవటంవల్ల తెలంగాణా ఇండస్ట్రియ లిస్టుకు 25 వేలు, ఆంధ్ర ఇండస్ట్రియ లిస్ట్సకు 1 లక్ష దొరుకుతోంది. అది తెలంగాణా వారికి నష్టంగా ఉన్నదని తెలుసా ?

శ్రీ యమ్. యన్. లక్ష్మినరసయ్య:—ఆ రెండు బోర్డ్సు శీఘ్ర కాలంలో integrate చేసే ప్రయత్నం ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—రెండు బోర్డ్సు ఉన్నవని అన్నారు. మెంబర్సు ఎవరు ? వారు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి చేసిన సూచనలు ఏమిటి ? వాటిని ఏ విధంగా ప్రభుత్వం అమలు జరిపింది ?

శ్రీ యమ్. యన్. లక్ష్మినరసయ్య:—ఆంధ్ర అడ్వైజరీ బోర్డులో 12 మంది ఉన్నారు. తెలంగాణాకు 6 గురు ఉన్నారు.

Industrial Estate, Vijayawada నుంచి representation, Industrial Estate, Vizagapatam నుంచి representation Industrial Estate, Ellore నుంచి representation, ఇద్దరు శాసన సభ్యులను ఎన్నుకోవలసియున్నది. తేది నిర్ణయించారు Andhra Chamber of Commerce నుంచి ఒక మెంబరును elect చేసి పంపాలి. ఎలెక్షను పెట్టుకొన్నారు, మెంబరును పంపిస్తామని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు చేసిన సూచనలు గవర్న మెంటు అమలుజరిపిందా ?

డా॥ యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—Industries కు అప్లికేషన్సు వస్తే scrutinise చేసి ఎక్కడ యివ్వాలంటే అక్కడ ప్రభుత్వం పరిశీలించి అమలులో పెడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు అప్లికేషన్సును రికమెండ్ చేయటమేనా ? లేక పారిశ్రామికాభివృద్ధికి సూచనలు చేయటంకూడా ఉన్నదా?

డా॥ యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—ఉన్నది.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—ఈ బోర్డు భారీ, లఘు పరిశ్రమలన్నింటికి సంబంధించినదా ? లేక Small Scale Industries కేనా ?

డా॥ యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—ఇది Small Scale Industries కు సంబంధించినది.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) :—ఆంధ్ర ఇండస్ట్రియల్ బోర్డు ఎవరెవరికి ఎంత అప్పులు యిచ్చినది వివరములతో రిపోర్టు యిస్తారా ?

డా॥ యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—ప్రయత్నం చేస్తాము.

శ్రీ వి. కె. నాయక్ :—Integrated Act గురించే నాలుగేళ్లనుంచి చెబుతున్నారు. త్వరలో యిస్తారా ? ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నది ?

శ్రీ యమ్. యన్. లక్ష్మీనరసయ్య:—నాలుగేండ్లనుంచి చెబుతున్న విషయం నాకు తెలియదు. ఇప్పుడు ప్రభుత్వంయొక్క active consideration లో ఉన్నది. శీఘ్ర కాలంలోనే integrate చేసి బిల్లు తేస్తామని అనుకొంటున్నాను.

HANDICRAFTS AND COTTAGE INDUSTRIES EMPORIUM AT HYDERABAD.

337—

* 684 Q.—*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Deshpande*):—Will the hon. Minister for Industries be pleased to State :

(*a*) whether a Ladies' Consultative Committee was constituted for advising the Government on handicrafts and cottage industries emporium at Hyderabad ; and

(*b*) if so, the personnel of the committee ?

Sri M. N. Lakshminarasayya :—

(*a*) Yes, Sir.

(*b*) Statement is placed on the Table of the House.

Statement placed on the Table of the House.

1. Mrs. Narotham Reddy.
2. „ Bruton.
3. „ Jaivant Rao.
4. „ A. De.
5. „ Roda Mistry.
6. „ M. P. Pai.
7. „ B. L. Oates.
8. „ A Bawa.
9. „ Sriram Bhoopal.
10. „ P. M. Nayak.
11. Miss. Mrinalini Chattopadyay.
12. Miss S. Krishnaswamy.
13. Mrs. Yudhvir, M. P.
14. „ Shyamala Devi, Secretary, Andhra Yuvati Mandali.
15. „ Sushila Varma.
16. „ Sugunamani, Joint Secretary, Regional Handicrafts Training Centre, Barkatpura, Hyderabad.

శ్రీ కె. యల్. నరసింహారావు :— మంత్రిగారు ఆ సంఘంలో ఉన్న సభ్యుల పేర్లు ఇచ్చారు. మిసెస్ నరోత్తమరెడ్డి అని యీ విధంగా ఫలానా వారి భార్యలు అని ఆ సభ్యుల పేర్లు ఉన్నవి. వారికి వేరే పేర్లు అంటూ ఏమీ లేవా? వారికి పరిశ్రమలలో సరుకులు తయారుచేయటములో ప్రావీణ్యత ఉన్నదా? లేదా, ఈ పరిశ్రమలలో తయారైన సరుకులు ఉపయోగించటములో ప్రావీణ్యత ఉన్నదా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— మిసెస్ నరోత్తమరెడ్డి అని వ్రాయటములో తప్పులేదండి. The functions of the Committee are-to advise and assist the management in effecting improvements in methods of display, service and scales, determination from time to time of categories and articles that may be displayed in the emporium, selection and procurement of goods from societies and other sources for scale in the emporium, laying down specific standard of quality and design in different types of products, suggesting changes in design and workmanship to bring up articles of sub-standard quality to acceptable standerds, planning and organising competitions and exhibitions for improving the design, workmanship and popularity of handicraft products, preparation of annual budget of the emporium.

శ్రీ కె. యల్. నరసింహారావు :—ఆ సభ్యులు పరిశ్రమలను గురించి theoritical knowledge ఉన్నవారా? వారిలో ఈ పరిశ్రమలు గురించి ప్రత్యేకమైన విజ్ఞానం కలిగిన వారు ఉన్నారా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అందరూకూడ అనుభవం కలిగినటువంటి

శ్రీ టి పోతరాజు :—చేతి పరిశ్రమల విక్రయశాలలో వస్తువుల ధరలు చాలా ఎక్కువగావుండి, సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నవనే విషయం మంత్రిగారికి తెలుసునా ?

Sri M. N. Lakshminarasayya :—I think they are within the reach of everybody, sir.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇందులో అఫీషియల్ మెంబర్స్ ఎంతమంది? అఫీషియల్ మెంబర్స్ అంటే ఆఫీసర్స్ భార్యలు అని అర్థం.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆ ఇన్ఫర్మేషన్ నా దగ్గర లేదండి.

శ్రీ వి. రామారావు :—అందరూ హరిజనేతరులే ఉన్నారు. హరిజన కమ్యూనిటీకి చెందిన మహిళలు లేరు. ఈ కమ్యూనిటీనుండికూడ మహిళలను తీసుకొంటారా ?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇదంతా కమ్యూనల్ బేస్ మీద చేసింది కాదు. ఎవరెవరికి అనుభవం ఉన్నదో వారిని వేశాము. హరిజనులలో అనుభవము కలిగిన మహిళలుఉంటే తప్పకుండా వేస్తాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఆడవారితో అది రన్ చేస్తున్నారు కాబట్టి, అది ప్రాఫిటబుల్‌గానే రన్ అవుతున్నదని అనుకొంటాను ?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—హైదరాబాదులో నడిచే ఎంపోరియమ్ ప్రాఫిటబుల్‌గానే నడుస్తున్నది.

AGRO-INDUSTRIAL DEVELOPMENT

338—

* 881 *Q.*—*Sri Vavilala Gopalakrishnayya* :—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether the Planning Commission advised the States to draw up schemes for agro-industrial development to increase employment potential and *per capita* income :

(*b*) if so, whether a scheme was drafted ; and

(*c*) whether a copy of the scheme be placed on the Table of the House ?

Sr M. N. Lakshminarasayya :—

(*a*) Yes, Sir.

(*b*) The matter is under consideration of Government.

(*c*) Does not arise in view of the answer to item (*b*) above.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Consideration లో ఉన్నదన్నారు. మన రాష్ట్రానికి సంబంధించిన డిటెయిల్స్ కొన్ని అయినా ఉన్నాయా ?

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:— Details ఉన్నవి. పుస్తకరూపంలో మన స్టేట్ గవర్నమెంటుకు అందజేశారు. అవి పరిశీలనలో ఉన్నవి. కొన్ని మనం ఇదివరకే normal procedure లో అమలు జరుపుకొన్నాము. రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ వారు సజెస్ట్ చేశారు. మనంకూడ సజెస్ట్ చేసి పెట్టుకొన్నాము. ఎన్నో ఐటమ్స్ ఉన్నవి. ఆ రిపోర్ట్ ఇంకా పరిశీలనలో ఉన్నది. ఆ రిపోర్టు పరిశీలన అయిన తర్వాత తప్పకుండా మెంబర్స్ అందరికీ అందులో ఉన్న ఇన్ఫర్మేషన్ అందచేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అందులో ఉన్న ముఖ్యమైన సూచనలు ఏమిటో మాకు అందజేస్తే మేముకూడ సలహాలు చెప్పటానికి వీలుంటుంది.

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:— దానికి ఎడ్వయిజరీబాడీ ఒకటి ఉన్నది. ఆ రిపోర్ట్ ఎడ్వయిజరీబాడీ పరిశీలించిన తర్వాత కావాలంటే, మెంబర్సుకు అందజేస్తాము.

HANDLOOM INDUSTRIAL CORPORATION

339—

* 1032 *Q.—Sri Md. Ismail* (*Samalkot*) :—Will the hon. Minister for Industries be pleased to state:

(*a*) whether there is any proposal to start a Handloom Indsutrial Corporation in the State; and

(*b*) if so, when it is likely to be started ?

Sri M. N. Lakshminarasayya.—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

TRANSFER OF THE PROHIBITION FROM THE POLICE TO EXCISE DEPARTMENT.

340—

* 209 *Q-Sarvasri G. C. Kondaiah, P. Singarayya and K. Rajmallu*- Will the hon. Minister for Excise and Prohibition be pleased to state:

(*a*) the reasons for the transfer of the prohibition from the Police Department to the Excise Department; and

(*b*) whether any measures to ensure better enforcement of Prohibition with greater strictness are under consideration of the Government?

The Minister for Excise and Prohibition (Sri M. R. Appa Rao) :—

(*a*) The reasons for the transfer of the Prohibition from the Police Department to the Excise Department is to intensify the enforcement of Prohibition.

(*b*) Yes, Sir.

శ్రీ జి. సి. కొండయ్య:— ఈ విధంగా ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాత ప్రొహిబిషన్ కట్టుదిట్టంగా జరుగుతుందని గవర్నమెంటు భావిస్తున్నదా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— ఇంకా ఎక్కువ బాగా జరగాలనే ఉద్దేశ్యంతో కొన్ని steps తీసుకొంటున్నాము. ప్రొహిబిషన్ ఆఫీసర్స్‌యొక్క జాయింట్ కాన్‌ఫరెన్స్ ఒకటి జరిగింది. వారు కొన్ని రికమండేషన్స్ చేశారు. ఇప్పుడు మద్రాసు ప్రొహిబిషన్ యాక్టు మాదిరి మన యాక్టు ఉన్నది. అట్లా కాకుండా, బొంబాయి, మైసూరు యాక్టులమాదిరి మార్చాలని, ఇంకా కొన్ని సూచనలు చేశారు. ఇవాళ సాయంత్రం ఒక కాన్‌ఫరెన్స్ పెట్టాము. ఆ కాన్‌ఫరెన్స్‌లో డిస్కస్ చేసి ఇంకా దీనిలో ఏమి మార్పులు తీసుకురావాలనేది ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ప్రొహిబిషన్‌కు ప్రత్యేకశాఖ పెట్టినా, వారు ఒంటరిగా పోలేక పోలీసుల ప్రొటక్షన్ తీసుకొంటున్నారు. అది ప్రభుత్వానికి తెలుసా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— అందుకనే మళ్ళీ ఆలోచన చేయవలసిన అవసరం వచ్చింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మళ్ళీ పోలీసు డిపార్టుమెంటువారికి ఇవ్వటానికి ఆలోచన చేస్తున్నారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— అన్ని విషయాలు ఆలోచించటానికి, ఒక కాన్‌ఫరెన్స్ పెట్టాము.

శ్రీ సి. నారాయణరెడ్డి:— ఈ డిపార్టుమెంటు వచ్చిన తర్వాత, కరప్షన్ ఎక్కువైనమాట వాస్తవమా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— ఆ విషయం నేను చెప్పలేను. ఇదివరకు ఎంత ఉన్నదో, ఇప్పుడు ఎంత ఉన్నదో పరిశీలిస్తేగాని చెప్పలేను.

శ్రీ జి. సి. కొండయ్య:— పోలీసు డిపార్టుమెంటులో ఉన్నప్పుడు ఎంత అమలుజరిగిందో, ప్రత్యేక డిపార్టుమెంటుగా ఉన్నప్పుడుకూడ ప్రొహిబిషన్ అంతే అమలుజరుగుతున్నది. అప్పుడెంత కరప్షన్ ఉన్నదో, ఇప్పుడూ అంతే ఉన్నది. పైగా యీ ప్రొహిబిషన్ డిపార్టుమెంటువల్ల అదనంగా ఖర్చవుతున్నది. కాబట్టి ప్రొహిబిషన్ తిరిగి పోలీసువారికి అప్పగించటానికి ప్రయత్నం చేస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్:— ఆలోచిస్తున్నామని చెప్పారు.

శ్రీ టి. పోతరాజు:— మంత్రిగారు తన సమాధానంలో యాక్టు గురించి ఆలోచిస్తున్నామని చెప్పినట్లు విన్నాను. ప్రొహిబిషన్ ఉంచుటమా? లేదా? అన్నదికూడా ఆలోచిస్తారా?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— కాదండి. ఇంకా ఎక్కువగా తీవ్రంగా అమలు జరపటం ఎలాగా అన్నది ఆలోచిస్తున్నాము.

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట):— మద్రాసు యాక్టు, బొంబాయి, మైసూరు యాక్టులకు ఉన్న బేధము ఏమిటో తెలియజేస్తారా?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— ఆ యాక్టులలో ఏమి ఉన్నదో నాకు తెలియదుగాని—బొంబాయి, మైసూరు యాక్టులలో ఇంప్రిజన్ మెంటు కూడ కంపల్సరీగా ఉన్నట్లు ఉన్నది. అది మన యాక్టులో పెట్టాలని ఆలోచిస్తున్నాము.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE re: POLICE EXCESSES IN KALAHASTI TALUK

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి):— అధ్యక్షా, కాళహస్తి తాలూకాలో జరుగుతున్న పోలీసులయొక్క చట్టవిరుద్ధ చర్యలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలనే అభిప్రాయంతో యీ ప్రతిపాదన చేస్తున్నాను. 17-6-62 తారీఖు రాత్రి సుమారు 10 గంటలప్పుడు—కాళహస్తిలో రక్తకన్నీరు నాటకాన్ని కొందరు సినిమా నటులు ప్రదర్శిస్తుంటే చాలా మంది ప్రజలు అక్కడగుమికూడారని, వారిపై ముందుపలాంటి వార్నింగ్ ఇవ్వకుండానే, మొదలు లాఠీచార్జి చేయకుండానే, అక్కడ స్థానికంగా ఉన్న మేజస్ట్రేట్ తో మాట్లాడవారి ఉత్తరువు పొందకుండానే ఫైరింగ్ జరిపించారని స్థానిక రిపోర్టులవల్ల, పత్రికలలో వచ్చిన రిపోర్టులవల్ల తెలుస్తున్నది. మెజస్ట్రేట్ అందుబాటులో ఉన్నప్పటికి విచ్చలవిడిగా పోలీసులు ఫైరింగ్ అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఫైరింగ్ చేయుటము చట్టవిరుద్ధంగా ఉన్నదని నేను భావిస్తున్నాను. ఇదే తాలూకాలో పెన్నలపాడు అనే గ్రామంలో కొంతమంది రైతులను పోలీసులు అరెస్టుచేసి నాలుగు దినాలు లాకప్ లోపెట్టి వారు లాకప్ లో ఉన్నప్పుడు వారిని చిత్రహింసచేసి రక్తగాయాలు కలిగించి విడిచిపెట్టారని తెలుస్తున్నది. రక్తగాయాలు పొందినటువంటి వీరు, కాళహస్తి గవర్నమెంట్ హాస్పటల్ కు వెళ్లి చికిత్సపొంది, సర్టిఫికేట్ కూడ పొందారని తెలుస్తున్నది. మటం అనే గ్రామంలో మరికొందరు బీదరైతులను పట్టుకొని, పోలీసులు వారిని నాలుగుదినములు లాకప్ లోపెట్టి చట్టవిరుద్ధంగా ఆ లాకప్ లో ఉన్నవారిని బాధలు పెట్టి, కొట్టి, రక్తగాయాలు కలిగించి విడిచిపెట్టారని, వారు కాళహస్తి గవర్నమెంట్ హాస్పటల్ కుపోయి చికిత్సపొంది, సర్టిఫికేట్స్ పొందినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా కాళహస్తి

తాలుకాలో పోలీసులు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తూ, రైతులను అక్రమంగా నాలుగు రోజులు లాకప్‌లో పెట్టి వారిని కొట్టటం రక్తగాయాలు కలిగించటం జరిగింది. కాళహస్తిలో డ్రామా జరుగుతున్న సందర్భంలో firing చేశారు డ్రామా జరిగే సందర్భంలో firing చేయడం మనం ఎక్కడా వినలేదు. ప్రజలు గుమిగూడి ఉన్నటువంటి సందర్భంలో firing చేయడం ఇదివరకు ఆంధ్రరాష్ట్రంలోగాని, ఆంధ్ర ప్రదేశ్‌లోగాని ఎక్కడా జరగలేదు. ఇటువంటి ఘటనలు చాల చట్టవిరుద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి అటువంటి ఘటనలు జరిగినప్పుడు దానికి ఎవరు బాధ్యులో వారి ఎడల తగు చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని నేను ఈ motion ద్వారా కోరుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి) —అధ్యక్ష మహాశయా, ఇక్కడ motion కు తగిన importance దీనికి లేదని నాఉద్దేశ్యం. వారు చెప్పిన దానిని బట్టే తెలుస్తున్నది. ఏదో నాటకం జరుగుతున్నది. టిక్కెట్లు కొన్న వాళ్ళు లోపల కూర్చున్నారు. టిక్కెట్లు లేకుండా బైట ఉన్న మూకబలవంతంగా లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రక్కనే ఉన్న పాకకు నిప్పు పెట్టినారు. దాదాపు మూడు వేలమంది టిక్కెట్ లేకుండా రౌడి జనంతో లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మొదలు నాటకం చూస్తూ కూర్చున్నవారిపైన పోలీసులపైన రాళ్ళు విసురుతూ ఉన్నప్పుడు warning యివ్వడం జరిగింది. మొదలు గాలిలో ఒక round పేల్చినారు. మనుష్యులకు దెబ్బ తగులకుండా కాళ్ళకు పేల్చినారు దెబ్బలు తగిలినాయని అనుకొనే వాళ్లు కూడ ఒకరిద్దరే. వాళ్ళకు కూడ కొద్దిగా కాళ్ళకే తగిలింది. బ్రహ్మాండమైన గాయం కాదు. ఎంతో careful గా police వారు manage చేశారు. కొంచెమైనా sympathy వల్లెత్తు మంచి మాట లేకుండా ఇక్కడకు వచ్చి adjournment motion move చేస్తామంటే——ఎట్లా పని చేస్తారు ఉద్యోగస్థులు అనే విషయాన్ని తెలుసుకోవాలని వినయపూర్వకంగా సభ్యులకు మనవిచేస్తున్నాను. మూడు వేల మంది ఉన్నారు. మద్రాసునుంచి సినిమా స్టార్లు వచ్చారని వారే చెప్పారు. సినిమాస్టార్ల సంగతి నాకు తెలియదు. ఏదో నాటకం పేరు తెలుసు. సినిమా స్టార్స్ వచ్చినప్పుడు control చేయడం ఎంత కష్టమో వారికి తెలుసు. వారుకూడ చూచే ఉంటారు. ఇలాంటి పరిస్థితులలో—రాత్రి 11½ గంటలకు జరిగింది అంటే 9 గంటలనుంచి ఎంతో జాగ్రత్తగా deal చేస్తూ వచ్చారు. impossible అయింది. రాళ్ళు విసరడం, టికెట్ లేకుండా illegal గా, unauthorised గా లోపలికి పోవాలంటే — అక్కడికి ఒకతూరి గాలిలో పేల్చి, ఇంకొక తూరి కాలికి పేలిస్తే కొద్దిగా దెబ్బతగిలింది. ఇలాంటి చిన్నదానికి, అతి జాగ్రత్తగా కార్యకలాపాలు జరిపిన ప్రయత్నానికి కొంచెం కూడ వారిని అభినందించకుండా యిక్కడ adjournment motion తేవడంవల్ల demoralise అవుతాయి services అని చెపుతున్నాను. ఇంక ఎవరినో గ్రామస్థులను తెచ్చి జైలులో పెట్టారు. అతిగా హింసించారు అన్నారు ముందు కాళహస్తిలో రక్తకన్నీరు నాటకం జరిగింది యిక్కడ రక్తం అంతా ధారగా కారింది అని

చెప్పారు. ఇది exaggeration. ఒక గ్రామంలో దొంగతనం జరిగితే interrogation కు గాను, చేసిన వాళ్ళు ఎవరు అని ప్రయత్నం చేశారు. వదలిపెట్టారు అంతే. అదిinterrogation దొంగతనాలు ఊరికే బైట పడ తాయా? దొంగతనం చేసినవాడు పోలీసు స్టేషన్‌కు వచ్చి, నేను దొంగతనం చేశాను. తీసుకోండి అని వస్తువులు యిచ్చిపోయినవాడిని ఎక్కడైనా చూశారా? Is it humanly possible? దొంగతనం జరిగింది. దానిని విచారించాలి. పోలీసులు వెళ్ళి విచారించినారు. వారు ఏదో చెపుతున్నారుగాని నాకు వచ్చిన report నుబట్టి ఎవరిని arrest చేయలేదు, lock up లో పెట్టలేదు. విచారణ జరిగిన మాట వాస్తవమేగాని arrest చేయలేదు. lock up లో పెట్టలేదు అంటున్నారు. ఏమైనగాని మొదటిది మాత్రం నాకు చాల విచారాన్ని కలిగించింది. నాకు వచ్చిన report అంతా వచ్చి అబద్ధం అనుకున్నా వారు చెప్పిన ప్రకారం చూసినా ఎంత జాగ్రత్తగా deal చేశారో తమరే ఆలోచించండి. అంత పెద్ద crowd టిక్కెట్ - లేకుండా షెడ్డుకు నిప్పుపెట్టాలని—main shed కే—ఎంత ప్రమాదమో గమనించండి. Audience అందరు అక్కడ కూర్చున్నారు. దానికే నిప్పు పెట్టాలని—ప్రయత్నం చేస్తుంటే, అల్లరి చేస్తుంటే, రాళ్ళు విసురుతూ ఉంటే, అలాంటప్పుడు ఎవరికి పెద్ద దెబ్బ తగులకుండా, కాలికి కొద్దిగా దెబ్బతగిలేటట్లుగా manage చేసి, dispose చేసి peace maintain చేస్తే ఒక మంచిమాట అనకపోగా, యిలాంటి motion తీసుకొని వస్తే services ను చాల demoralise చేస్తాయి అని చెపుతున్నాను. విచారించాల్సింది ఏమీలేదు. బాగా చేశారు అని అంటే కొంచెం సంతోష పడతారు. మంచి పని చేసినా చెడ్డపని చేసినా శాసనసభలో విమర్శించడమే. అయితే మంచి పని చేయాలనుకున్న వాళ్ళ మనస్సుకు కొంత నొప్పి కలుగుతుందేమోనని చెపుతూ నేను విరమించుకుంటున్నాను.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎన్. శ్రీనివాసరెడ్డి (నర్సేకల్):—అధ్యక్షా, నేను వారం రోజుల క్రితం calling attention యిచ్చాను. 4వ తేదీవస్తుందని దానిలో date కూడ యిచ్చాను. కాని యింతవరకు రాలేదు. అదిచాలా తీవ్రమైన విషయం. మూసి ప్రాజెక్టులో 25 వేల ఎకరాల సమస్య. నీళ్ళకు యిబ్బందిగా ఉన్నది.

మిస్టర్ స్పీకర్:—నాకు జ్ఞాపకం లేదు, నానోటీసుకు వచ్చినదో లేదో చెప్పలేను.

శ్రీ ఎన్. శ్రీనివాసరెడ్డి:—మీరు admit చేశారు.

మిస్టర్ స్పీకర్ :—Admit చేసి ఉంటే-దానికి సంబంధించిన మంత్రిగారితో చెప్తాను. వారికి ఎప్పుడు అనుకూలంగా అంటే ఆ తేదీన పిలుస్తాను. day after day priority ప్రకారం పిలుస్తాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— మీకు 4, 5 వచ్చినా అన్నీ ఒకరోజు తీసుకోడానికి వీలులేదు. Priority ప్రకారం one after another వస్తుంది.

మిస్టర్ స్పీకర్:—ఏ రోజున House ముందుకు వస్తుందో ఆరోజులు మీకు intimate చేస్తాము. మామూలుగా సభ్యులందరికీ intimate చేస్తాము.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (సత్తెనపల్లి):— అధ్యక్షా, తమరు important announcement ఏదైనా ఉన్నా, policy statement ఉన్నా Assembly లో యివ్వమన్నారు. నిన్న revised pay scales కు సంబంధించిన important announcement బ్రహ్మానంద రెడ్డిగారు కౌన్సిలులో యిచ్చారు. అది మీదృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—మొదలు financial matters అన్నారు. డబ్బుకు సంబంధించినది అన్నారు. జీతాలు, ప్రొమోషన్లు యిలాంటివి కూడ councilలో చెప్పకూడదు. అంతే ఆ house; అంత పనికిరానిది కాదు. అది కూడ legislature అనేవిషయాన్ని జ్ఞాపకం ఉంచుకోమని చెప్తున్నాను.

Mr. Speaker:— No narrow interpretation should be given.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Administration Report of the Andnra Pradesh Khadi and Village Industries Board for the period from 28-11-1958 to 31-3-1960.

The Minister for Small-Scale Industries: *Sri M. N. Lakshminarasayya* :—

Mr. Speaker, Sir, I beg to lay on the Table a copy of the Administration Report of the Andhra Pradesh Khadi and Village Industries Board for the period from 28-11-1958 to 31-3-1960 as required by sub-section (2) of section 22 of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958 (Act IV of 1959).

Mr. Speaker :— Paper laid on the Table.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1962-63. VOTING OF DEMANDS FOR GRANTS DEMAND No. XX—AGRICULTURE Rs. 3,78,60,100.

Mr. Speaker :Now, we will take up Demand No. XX-Agriculture I call upon the hon, ble Minister for Agriculture. to give his reply.

వ్యవసాయశాఖామంత్రి (శ్రీ ఎ. బలరామిరెడ్డి):— అధ్యక్షా, నిన్న ఈ demand పైన జరిగిన చర్చలో 12 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. అనేక సూచనలు చేశారు. వంకా సత్యనారాయణగారు మాట్లాడుతూ manures విషయం చెప్పారు. నేను వారికి మనవి చేసినాను. Manures లో ఏమి చిక్కు లేదు. ఇప్పటికప్పుడే ఎరువు షుమారు 70 వేల టన్నుల stock ఉన్నది. ఒక phased programme క్రింద ఈ సంవత్సరంలో 4 లక్షల టన్నులు కేంద్ర ప్రభుత్వంనుంచి తీసుకువచ్చి పంచాలని ప్రయత్నం చేసినది. కేంద్ర ప్రభుత్వం 2 లక్షల 65 వేల టన్నులు allot చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో మూడు నెలలకాలం గడిచింది. ఈ 3 నెలలలోనే 2 లక్షల 55 వేల టన్నులు కేంద్ర

ప్రభుత్వంవారు యిచ్చినారు. మిగతా 145 వేల టన్నులు 2, 3 నెలలలో allotment జరుగుతుంది. అందువల్ల ఏ కొరత ఉండదని మనవిచేస్తున్నాను. ఎరువులు సకాలంలో యివ్వలేదు, పసుపుకు, అరటికి కావలసిన ఎరువు ను time లో యివ్వలేదు అని చెప్పినారు. అది ఎందుకు జరిగిందో నాకు తెలియడం లేదు. అక్కడ stock ఉన్నది. జిల్లా పరిషత్, పంచాయితీ సమితులకు సంపూర్ణ అధికారం యివ్వబడింది. ఏ ప్రాంతంలో యివ్వలేదో ఆ వివరాలు వారు యిస్తే దానిని పరిశీలించి అటువంటి లోపాలు ఏవీ జరగకుండా చూస్తానని హామి యిస్తున్నాను. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గారు 5 % కోటా పెట్టుకొని ఉన్నారు అని వారు ఒక point చెప్పినారు. దానికి వెంగళరావుగారు మాట్లాడుతూ సమాధానం యిచ్చినారు. నేనుకూడ 2½ సంవత్సరాలకాలం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నాను. ఒక permit కూడ ఎక్కడా యివ్వలేదు. అదే విషయం మన వెంగళరావుగారుకూడ చెప్పినారు. అది ఏ జిల్లాలోను జరగలేదు. కాని West Godavari జిల్లాలో జిల్లా పరిషత్ Standing Committee No. II వారు ఒక తీర్మానం చేసినారు. అవసరమైనప్పుడు పంచిపెట్టడానికిగాను 5 % అమ్మోనియం సల్ఫేటు reserve లో పెట్టి hard cases ఉంటే వాటికి యివ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. ప్రభుత్వం దానిని పరిశీలించి యిది న్యాయమైనది కాదు. ఇప్పుడు ఉండే instructions G. Os ప్రకారం జిల్లా పరిషత్ వారు వచ్చిన ఎరువులను బ్లాక్‌లకు allot చేయాల్సినదేగాని వీరే distribute చేసేదానికి ఆస్కారంలేదు. ఆ ప్రకారంగా పంచడం న్యాయంకాదు. అటువంటి ప్రత్యేక ప్రాంతాలలో యివ్వాలన్నా దానినికూడ పంచాయితీ సమితులద్వారానే పంచాల్సి ఉంటుందిగాని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈ పని చేసేదానికి వీలులేదని ఉత్తరవు యివ్వడం జరిగింది. అప్పటినుంచి 5 % కోటా పద్ధతి వాళ్ళు ఆచరణలో పెట్టలేదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ప్రభుత్వం orders యిచ్చిన తరువాత ఆచరణలో పెట్టలేదు. Orders రాకపూర్వమే ఆ జిల్లాలో చాల కోటా 5 % మేరకు distribute చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ఆ మాదిరిగా distribute చేసినారు. అది న్యాయమైనదికాదు అని గుర్తించి ప్రభుత్వం ఉత్తరువు యిచ్చినదని చెప్పినాను. అట్లా ఇంక ఏ జిల్లాలోకూడ జరగనీయకుండా చేస్తాను అని నేను వారికి హామి యిస్తున్నాను. దానిని గురించి ఏమీ ఆందోళన పడనక్కరలేదు అని మనవి చేస్తున్నాను. ఇరగవరం, పెనుగొండ తాలూకాలో Co-operative Society అమ్మోనియం సల్ఫేటు black market చేసినది అని నిన్న వారి ఉపన్యాసంలో చెప్పినారు. వారు అక్కడ వేరే అమ్మోనియం సల్ఫేటు అమ్ముతున్న మాట వాస్తవమే. అక్కడ ఉన్నటువంటి District Agricultural Officer Agricultural Assistant పోయి దానిని పరిశీలనచేసినారు, వారు అమ్ముతున్నది వేరే రంగు కలిగిన సల్ఫేట్. మనం జిల్లా పరిషత్‌ద్వారా పంచాయితీ సమితులద్వారా పంపకానికి ఇచ్చినది తెల్లరంగు గల sulphate. ఇటువంటి sulphate ఆ ప్రాంతానికి యివ్వలేదు. వాళ్ళు ఏదో

వేరే చోటునుంచి తెచ్చి అమ్ముకుంటున్నమాట వాస్తవము. ఆ సంగతి గౌరవ సభ్యులకు అప్పుడే జిల్లా పరిషత్ వారు, Agricultural Officer చెప్పినట్లు మాకు సమాచారం తెలిసినది. ఇంతకష్టపడి కేంద్ర ప్రభుత్వంనుంచి తెచ్చిన ఎరువును సక్రమంగా రైతులకు పంచాలనే ఆశ మాకుఉన్నది. దానికిగాను అన్నివిధాల ప్రయత్నం చేస్తున్నాము. నేను నిన్న చెప్పినట్లు అప్పుడప్పుడు చర్చలు జరిపి ఎక్కడా ఏలోటు జరగకుండా చూసేదానికి అన్ని విధాలైన చర్యలు తీసుకోబడు తున్నాయి. Cards యివ్వడంలో ఆలస్యం అవుతున్నదని కొంతమంది నా దృష్టికి తీసుకొనివస్తే, cards సకాలంలో ఇచ్చేదానికి కేవలం కరణాలపైన ఆధారపడకుండా V. L. Ws. అక్కడఉండే పంచాయితీ ప్రెసిడెంటుతో సంప్రదించి cards యిచ్చే ఏర్పాటు చేసినాము. దానివల్ల ఏ యిబ్బంది ఉండదు. ఎక్కడైనా కార్డులు యివ్వకుంటే చెప్పండి, కార్డులు యిప్పించి సకాలంలో వారికి ఎరువులు వచ్చే ఏర్పాటు చేయడానికి ఏమాత్రం ఆలస్యం ఉండదని వారికి మనవి చేస్తున్నాను. Agriculturist కు పంటకాలంలో ధాన్యం ధరలు చాల తగ్గిపోతున్నాయి. ధరలు మంచి స్థాయిలో ఉంచి, స్థిరీకరణ ఉండేటట్లుచేయాలని సూచించినారు. పంట కాలంలో డబ్బు కావలసినప్పుడు అనేకమంది అమ్ముకోవడం జరుగుతూ ఉన్నది. ధరలు కొంచెం తక్కువ అవడం, అన్ని ప్రాంతాలలో జరిగేటటువంటి విషయమే.

(Srimati Roda Mistry in the Chair)

దీనిని అరికట్టే నిమిత్తం కేంద్రప్రభుత్వం సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అనీ, స్టేట్ వేర్ హౌసింగ్ అని ఏర్పాటు చేసినది. ఇవి ప్రతిరాష్ట్రములోను ఏర్పాటు చేయబడ్డాయి. దీనిలో వాటా ధనం సగం కేంద్రం యిచ్చింది. రాష్ట్రం సగం భరించింది. ఈ విధంగా మన ధాన్యాన్ని నిలువ చేసుకొనడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ఈ పథకం యీ మధ్యనే ప్రారంభింపబడినప్పటికి యిప్పటి కప్పుడే మన రాష్ట్రములో 24 ప్రాంతాలలో యీ గిడ్డంగులు ఏర్పాటుచేయబడ్డాయి. ముఖ్యంగా, రైతులకు దీనిలో ప్రోత్సాహము యివ్వబడుతుంది. ధరలు తక్కువగా వున్న కాలములో రైతులు తమ ధాన్యము నుతీసుకువచ్చి యీ గిడ్డంగులలో నిలువచేసుకొనవచ్చును. దానితోబాటు వారికి రశీదు యివ్వబడుతుంది. ఆ రశీదును తీసుకుపోయి వారు ఏ బ్యాంకిలో యిచ్చినప్పటికి, మొత్తము దానిలో 75 వంతులవరకు డబ్బు అడ్వాన్సు యిస్తారు. రైతులెంతో ఉత్సాహంతో దీనిని ఉపయోగించుకుంటున్నారు. ప్రతి సంవత్సరము కూడ దీని డిమాండు ఎక్కువ అవుతున్నది. ఈ డిమాండును ఆదుకొనడానికిగాను అనేకచోట్ల యీ గిడ్డంగులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం యీ సంవత్సరం కూడ ప్రయత్నించినది. ఈ సందర్భములో, నేను మరొక విషయమును కూడ సభవారికి తెలియపరచవలయుననుకుంటున్నాను. సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వారు హైదరాబాదులో ఒకకోల్డ్ స్టోరేజ్ నిఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దానివలన సుమారు వెయ్యి టన్నుల కాయగూరలు, పండ్లు వగైరాలు నిలువచేడానికి వీలు వుంటుంది. కాని,

వారికి యింతవరకు అనువైన స్థలము దొరకకపోవడంచేత యీ ఆలస్యము అయినది. మంచి స్థలము దొరకగానే దాని ఏర్పాటు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఫెయిర్ ప్రైస్ షాప్స్ చాలినన్ని లేవని చెప్పారు. అది నిజమైనవిషయం కాదని నేను వారికి మనవిచేస్తున్నాను. దీనికి సంబంధించి మన క్యాబినెట్ ఒక రిజల్యూషన్ పాస్ చేసింది. దాని ప్రకారం ఎక్కడెక్కడయితే ధరలు ఎక్కువయి ఆహార పదార్థాలకొరత ఏర్పడుతుందో ఆ ప్రదేశాలలో వీటిని ఏర్పాటుచేయడానికిగాను రెండువేలవరకు రెవిన్యూ బోర్డువారికి అధికారం యివ్వడమైనది. ఎక్కడ ధరలు జాస్తి అయినా, ఆహారధాన్యం కొరత ఏర్పడినా ప్రభుత్వం యొక్క ఉత్తర్వుకొరకు నిరీక్షించకుండా యీ షాప్స్ ఏర్పాటు చేయడానికి వారు కలెక్టర్సుకు ఉత్తర్వులు యిచ్చారు. పోయిన్న మార్చి నెలాఖరువరకు మన రాష్ట్రములో 822 షాప్స్ పని చేస్తున్నవి. క్షామ ప్రాంతమైన అనంతపురం జిల్లాలో యిప్పుడు 350 షాపుల వరకు పనిచేస్తున్నవి. మొన్న రెవిన్యూ మంత్రిగారు ఆ ప్రాంతాలకు పరిశీలన నిమిత్తం వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు కోరితే తక్షణమే మరొక 150 షాపులవరకు ఓపెన్ చేయవలసిందిగా చెప్పారు. వాటితో మొత్తం మన రాష్ట్రములో 982 షాపులవరకుఅవుతాయి. ఇంకా ఏ ప్రాంతంలోనైనా వీటిని ఏర్పాటు చేయవలసిన అవసరం కలిగితే ఏర్పాటు చేసుకొనడానికి మనకు ప్రొవిజన్ వుంది. అందుకు కావలసిన ధాన్యం కూడా మన గిడ్డంగులలో వుంది. ఈ పోక డిపోలలో పంపకం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం వారు 25 వేల టన్నులవరకు బియ్యం వగైరాలను ఏర్పాటు చేశారు. ఆ సరుకులు కూడా మనకు వున్నాయి. అటువంటి కంప్లైయింట్స్ కూడా ప్రభుత్వానికి యింతవరకు రాలేదు. ఎక్కడయినా వస్తే ప్రభుత్వంవరకు రాకుండానే కలెక్టర్సు ఆషాపులను ఏర్పాటు చేయడానికి సంపూర్ణమైన అధికారం కలిగి వున్నారని నేను వారికి మనవి చేస్తున్నాను. సింకింగ్ ఆఫ్ వెల్స్ గూర్చి చెప్పారు. దానికి సంబంధించి నేను నిన్న మనవి చేసాను. ఏ సంవత్సరం ప్రభుత్వం బావుల త్రవ్వకం కొరకు ఎంత యిచ్చిందనే వివరాలు అందజేశాను 166 లక్షల రూపాయిలవరకు మనం వెనుకబడిన ప్రాంతాలలో బావులకొరకు ఏర్పాటు చేసుకుంటున్నామని మనవిచేశాను. ఈ సంవత్సరం కూడ అందుకు కావలసిన మొత్తం ఏర్పాటు చేసుకోవడమైనది. ఈ బావులు కేవలం ధనవంతులకే యిస్తున్నారుగాని, పేదవారికి ఇవ్వడంలేదని చెప్పారు. ఇది న్యాయమైన విషయంకాదు. అక్కడి పంచాయితీ సమితులు, ప్రెసిడెంట్సుతో సంప్రదించి యీ పని జరుగుతూ వుంటుంది. ఒకరుగనుక యీ బావులను త్రవ్వుకొనడానికి [illegible] ముగ్గురు, నలుగురు కలిసి కూడా దరఖాస్తు పెడితే వారికి యివ్వడానికి కూడా ఏర్పాట్లు చేసుకున్నాము. ఇందువలన యీ కార్య [illegible] వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— ఎవరికోరకైతే యీ బావుల సబ్సిడీలు యివ్వవలయుననుకుంటున్నామో, వారికి యివి అందుతున్నాయనే నమ్మకం మంత్రిగారికి వుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఆ విషయం వారికీ తెలుసు; నాకూ తెలుసు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— వారికే హెచ్చుగా తెలుసుననుకుంటున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అక్కడక్కడ కొన్ని లోట్లు వున్నమాట నిజమే. ప్రభుత్వోద్యోగులే యీ పని చేయవలయునంటే— దీనికి సంబంధించి ఎన్నో సర్టిఫికేట్లు కావలసిఉంటుంది. న్యాయంగా యీ పనిని జరిపించ వలయుననే ప్రభుత్వం అనుకుంటున్నది. లోటేమీ లేకుండా యీ కార్యక్రమాన్ని జరపడానికి చర్యలు తీసుకుంటామని నేను వారికి మనవి చేస్తున్నాను.

వెంగళరావుగారు మాట్లాడుతూ రెండవప్రణాళికలో మనం కేటాయించిన డబ్బు పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు. దానికి అనేక కారణాలున్నాయి. బుల్‌డోజర్లు కొనడానికిగాను మనకు ఫారిన్ ఎక్‌ఛేంజ్ అలాట్ చేస్తారు. అది సకాలంలో వచ్చివుండదు. అంతేగాక, కొన్ని కొత్త స్కీములు శాంక్షన్ కావడం ఆలస్యం అయివుంటుంది. దానికి financial sanction కూడా lateగా వచ్చివుంటుంది. అట్టి పరిస్థితులలో కొంత lapse అయినమాట వాస్తవమే. కాని 3వ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన మొత్తం పూర్తిగా ఖర్చు చేయాలని అగ్రికల్చర్ డిపార్టుమెంటు ప్రయత్నంచేస్తుంది. ఇకముందు అటువంటిది జరుగకుండా చూస్తామని హామీ యిస్తున్నాను. Seed farms గురించి చెప్పారు. ప్రభుత్వానికి యీ చిన్న ఫారములవల్ల నష్టంవస్తోంది. Technical personnel లేరు. కౌలు భూములలో యీ ప్రయత్నం చేయడం hire labour ను ఉపయోగించడం జరుగుతోంది. అందువల్ల యీ కార్యక్రమం అంత బాగా లేదని కొత్తగా పెద్ద ఫారములు పెట్టడానికి ఏర్పాటుచేసి, చిన్నఫారములన్నిటినీ కూడ close down చేయాలని ఉత్తరువులు జారీచేసిందని నిన్ననే చెప్పాను. ఈ విషయంలో రైతులనే ఎందుకు ప్రోత్సహించకూడదు అన్నారు. కాని ప్లానింగు కమిషను, కేంద్ర ప్రభుత్వంవారి అభిప్రాయం ప్రకారం ప్రభుత్వం ఫారములలోనే ఈ ప్రయత్నం జరుగుతోంది. Nucleus seed గాని foundation seed గాని develop చేయడంలో రైతుల పొలాలు ఉపయోగిస్తే ఏ కార్యక్రమం జరగడంలో కొద్దిలో పంపర్చినా విత్తనం దెబ్బతింటుందని కేంద్రంవారి అభిప్రాయం. దానిని గమనించి ప్రభుత్వ ఫారములలోనే ఉత్పత్తిచేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమం చేసేటప్పుడు అన్నివిధములైన inspections జరిపి, జాగ్రత్తలు తీసుకోవాలి. సకాలంలో spray చేయాలి. ఇటువంటి కార్యక్రమం రైతులకు నచ్చజెప్పితే వచ్చేవి మేలురకం విత్తనాలుగా వుండవని ప్రభుత్వ ఫారములలోనే చేయడం జరుగుతోంది. అయితే, second stage మాత్రం రైతుల పొలాలలోనే జరుగుతోంది. వారికి కావలసిన సహాయం ప్రభుత్వం చేస్తోందని మనవిచేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

మీరు కోటాగురించి ప్రస్తావించారు. పంపకం అధికారం B. D. O. లకు యిచ్చేయాలన్నారు. కోటా ఎక్కువ వచ్చినప్పుడు విధంగా పంపడానికి ప్రభుత్వానికి ఏలాంటి ఆక్షేపణా వుండదు. మనం ప్రతిసంవత్సరం 14 వేల టన్నుల జింకుషీట్సు కావాలంటే 542 టన్నుల కంటె తక్కువ మాత్రమే వస్తు తున్నాయి. అందువల్ల జింకుషీట్సు యిచ్చే అధికారం అగ్రికల్చర్ డైరెక్టరుకూ, D. A. O. లకూ యివ్వడం జరిగింది. బండిచక్రాలు, యినుములు ఇప్పుడు B. D O. లే distribute చేస్తున్నారు. ఈ సరుకు ఎక్కువగా వచ్చినప్పుడు B. D. O. లద్వారా పంపకం చేయించడానికి నాకు ఆక్షేపణ లేదు.

బుల్‌డోజర్లు యిచ్చేపద్ధతి సరిగా లేదని కొంతమంది చెప్పారు. ఎవరైనా రైతు బుల్‌డోజరు కావాలంటే అతనిపొలానికి రాను, పోను అయ్యే ఖర్చుకూడ అతనినుంచి వసూలుచేస్తున్నారు. ఇది చాల ఎక్కువగా వుంటున్నదని రైతుల నుంచి complaints వస్తున్నాయి. ఈ కష్టంలేకుండా చేయడానికి ఒక క్షేత్రంలో బుల్‌డోజర్సు కావలసినప్పుడు వాటితోపాటు oil తీసుకుపోవడం, ఒక మెకానిక్ వాటితో వెళ్లడం జరిగితే economic గా వుంటుందనే ఉద్దేశంవున్నది. ఎక్కువ భూమి ఏ తాలూకాలోనైనా రాకపోతే ఒకరిద్దరు individual agriculturists కు అవసరమైతే ఆవిషయం ప్రభుత్వ దృష్టికితేవచ్చు. లేకపోతే జిల్లా పరిషత్తు ద్వారా తీర్మానంచేసి యిక్కడకు పంపించినట్లయితే వారికికూడ యివ్వడానికి ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో ఏమీ చిక్కువుండదని నా అభిప్రాయం. జిల్లా పరిషత్తు ద్వారా యీపని చేయాలని సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఏమీ అడ్డుపడదు. ప్రస్తుతం యీ బుల్‌డోజర్లు సక్రమంగా పనిచేయని మాట వాస్తవం. Foreign Exchange లేదు, sp.re parts లేవు. అందువల్ల అవి ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోయి రైతులకు యిబ్బంది జరిగింది, కాని తరువాత Foreign exchange దొరకింది, ఎక్కువగా repairs చేయడం జరిగింది ఇప్పుడు మన స్టేటుకు 116 బుల్‌డోజర్లున్నాయి. 98 పనిచేస్తున్నాయి, అంటే సుమారు 89 % బుల్‌డోజర్లు పనిచేస్తున్నాయన్నమాట. ఇది చాల సంతోషించవలసిన విషయమని నేననుకొంటున్నాను. 1960-61 లో 690 గంటలు పనిచేసినట్లు లెక్కలవల్ల తేలింది. అంతకుముందు సంవత్సరం 400 గంటలు మాత్రమే పనిచేశాయి. ఒక యూనిట్ ఒకచోటకు పోయి పనిచేయడం, repairs చేయించడం జరిగింది. ఈ పద్ధతిలో మార్పు కావాలంటే చేసుకోవచ్చుని మనవి చేస్తున్నాను.

కాకినాడలో వుండే District Agriculture Officer ను తెచ్చి వరంగల్లులో వేశారు అన్నారు. వారు ఏజెన్సీ ఏరియాలో అగ్రికల్చర్ డెవలప్‌మెంటు కొరకు నియమింపబడ్డారు. ఆ post superfluous, retrench చేసేయాలిఅన్నారు. కాకినాడలో వున్న ఆఫీసరు ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ఏజెన్సీ ఏరియాను develop చేయడానికి కొంతకాలం వున్నాడు. అక్కడ ఆ కార్యక్రమం పూర్తి కాగానే తెలంగాణా ప్రాంతంలో ఏజెన్సీ ఏరియాను develop చేయడానికి గాను

వరంగల్లులో వేయడం జరిగింది. ఈ కార్యక్రమం పూర్తి కాగానే వారిని మార్చేస్తామనీ, ఆ post ను కూడా retrench చేస్తామని మనవిచేస్తున్నాను.

Stem borer అనే disease గురించిచెప్పారు. ఎక్కువగా నీళ్ళుపారే ప్రాంతంలో ఆవ్యాధివస్తోంది. 10 నుంచి 40 % వరకూ పంటలకు నష్టంకలుగుతోందని లెక్కలవల్ల తేలింది. మందులు చల్లటంద్వారా యీ వ్యాధిని కొంత వరకు అరికట్టవచ్చు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు వెనుదీయకుండా కృషి చేయడం జరుగుతోంది. సిబ్బందిని జాస్తి చేయడం, mobile vans యివ్వడంజరిగింది. దీనితోనే సంతృప్తి పడకుండా యీ disease కు లోబడకుండా వుండడానికి డిపార్టు మెంటువారు తీవ్రమైన కృషిచేయడం జరుగుతోంది. ఈ కృషి శీఘ్రగతిన సత్ఫలితాలనిస్తుందని ఆశిస్తున్నాను. 3వ పంచవర్ష ప్రణాళికలో తెనాలిలో ఒక రిసర్చి స్టేషను ఏర్పాటుచేయడానికి తలపెట్టబడింది. ఇది ఏర్పాటైన తరువాత యీ వ్యాధులను అరికట్టగలుగుతామని ఆశిస్తున్నాను.

వీరరాఘవరావుగారు minor igrrigation విషయం చెప్పారు. Manures బ్లాక్ మార్కెటులోకి పోతున్నాయన్నారు. నేను యిదివరకే దీనికి సంపూర్ణంగా సమాధానంచెప్పాను. ఒక phased programme క్రింద 5 సంవత్సరాలలో జిల్లాలలో వుండే minor irrigation sources ను రెట్టింపు చేయాలనే పథకం వేసుకొన్నాము. జిల్లా పరిషత్తుద్వారా పంచాయతి సమితుల ద్వారా ఆ కార్యక్రమం జరుగుతోంది. Power drills కు బుల్డోజర్లకు ఒక అడుగుకు 10 రూపాయలు charge చేస్తున్నారని వారన్నారు. భూమి మీదకి bore వేసినప్పుడు 7 రు॥లు మాత్రమే వసూలుచేస్తున్నారు. బావిక్రింది భాగంనుంచి వేసినప్పుడు మాత్రమే 10 రూపాయలు వసూలుచేయడం జగుతోంది. 300 అడుగులోతు మించినట్లయితే రెండింతలు వసూలుచేసే ఏర్పాటుకూడవున్నది ప్రభుత్వాని కయ్యే ఖర్చు రైతులనుంచి వసూలుచేసేమొత్తం యీ రెంటికీవుండే difference చూస్తే రైతులకు 30 % సబ్సిడీగా యివ్వడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ప్రస్తుతం మన ఆర్థిక పరిస్థితిని బట్టి యింతకంటె ఎక్కువ యివ్వలేము. ఎక్కువ డబ్బు నిప్పుడు ఎక్కువయిచ్చే ఆలోచన చేయవచ్చుగాని యిప్పుడు మాత్రం వీలుండదని మనవి చేస్తున్నాను.

ఫ్యాక్టరీలకు చెరకుతోలిన రైతులకు సంవత్సరం వరకు డబ్బు యివ్వడం లేదన్నారు. సంవత్సరంవరకూ యివ్వకపోతే అది అన్యాయమే. కాని, అలా జరగలేదనుకుంటాను. 1960-61వ సంవత్సరంలో cane సప్లయిచేసిన వారిలో 84 % వ్యవసాయ దార్లకు అప్పటికప్పుడే డబ్బు యివ్వడంజరిగింది. కాని, అట్లా యివ్వకపోతే నిర్బంధంగా వసూలుచేయడానికి యీ awards వున్నాయి. తగుచర్య తీసుకోవచ్చు. వారి కష్టాలుకూడా అనేకంఉన్నాయి. Sugar factories ఎదుర్కొంటున్న సమస్యలనుకూడా ప్రభుత్వంముందు వారు పెడుతున్నారు. చక్కెర ఉత్పత్తి అయినప్పుడే sales ఉండేవి, ఇప్పుడు ఒక సంవత్సరంవరకు చక్కెర నిలువలు ఉండిపోతున్నాయని సకాలంలో అమ్మకంకావడంలేదని అందువల్ల ఇబ్బందిగా ఉంటున్నదని వారు represent చేస్తున్నారు, అంత మాత్రంచేత cane డబ్బు

నెలలు, సంవత్సరాలపాటు నిలువ ఉండాలని ప్రభుత్వ ఉద్దేశంకాదు. ఇప్పటికే 84 % ఇవ్వడం జరిగింది. మిగిలిన 16 % తొందరగా వారికి చేరేటట్లు చూస్తానని హామీ ఇస్తున్నాను. కందుల ఓబులరెడ్డిగారు మాట్లాడుతూ తమ ఉపన్యాసంలో మన yields తగ్గిపోతున్నాయని చెప్పారు. 1951-52 నుంచి 1960-61 వరకు చూస్తే, 1951-52 సంవత్సరం 941 టనుల ధాన్యం ఉత్పత్తి అవుతూంటే, క్రమేణా సంవత్సరం సంవత్సరం అభివృద్ధి అవుతూ, 1960-61 సంవత్సరంలో 1143 టనులు ఉత్పత్తి అవుతోందని లెక్కలవల్ల తేలినది. Sugarcane 1951-52 లో 5940 టనులు ఉత్పత్తి అయితే 1960-61 నాటికి 7662 టనులవరకు పెరిగినట్లు లెక్కల వల్ల తేలినది. అందువల్ల మన ఉత్పత్తి తగ్గిపోతోందని చెప్పాడానికి వీలులేదు. ఏదో wet lands లో రైతులు పండిస్తున్నారు, దానికి ప్రభుత్వంచేసిన కృషి ఏమీలేదు, రైతులు చేసినకృషే అని వారు చెప్పారు. అది న్యాయమైన విషయం కాదని మనవిచేస్తున్నాను. వారికే తెలుసు- ఏ రైతు పండించినా, ధాన్యమైనా చెరుకు అయినా, విత్తనాలను వ్యవసాయ శాఖవారు చేసిన క్రొత్త strains వల్లనే ఉత్పత్తి ఎక్కువకావడం జరుగుతోంది. రైతులకు సకాలంలో సప్లైచేసే మందులు మొదలైన వాటివల్ల ఉత్పత్తి పెరిగిందని వేరే చెప్పనక్కరలేదు; నిజామాబాదులో చెరుకు ఉత్పత్తి ఎక్కువకావడానికి వ్యవసాయశాఖవారు క్రొత్తగా ఏర్పాటు చేసిన చెరుకు 775, C. G. 975 & 997— ఈ మూడు varieties responsible అని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రభుత్వ వ్యవసాయశాఖవారు చేసేకృషి దానికి ఎక్కువ దోహదం ఇసోందని మనవి చేస్తున్నాను. Research stations గురించి వారుచెప్పినారు. New strains evolve చేయాలని చేసినతరువాత information సకాలంలో రైతులకు అందడంలేదని వారు చెప్పారు. కొంతవరకు ఏకీభవిస్తున్నాను, బ్లాకులలోని అగ్రికల్చర్ అసిస్టెంట్సు క్రొత్తగా కాలేజీలనుంచి వచ్చారు. వారికి latest strains, techniques, scientific developments research results కొంతవరకు తెలియకపోవడం నిజమే. ఇందుకే బ్లాకులలోని అగ్రికల్చర్ ఆఫీసర్లకు refresher course వంటిదిపెట్టి- ఇప్పటికీ బాపట్లలో జరుగుతోంది. ప్రతిసంవత్సరం 70-72 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది, అదిచాలదని నా అభిప్రాయం. దీనితో ఏకీభవిస్తున్నాను. క్రొత్త Research Station లో ఆ ప్రాంతానికి చెందిన సమస్యలు ఎక్కడ పరిశీలనలో ఉన్నాయో అక్కడకు పంపి 15-20 రోజులు ట్రయినింగ్ ఇప్పిస్తే latest scientific knowledge లో అనుభవం కలుగుతుంది. ఆ అనుభవాన్ని రైతులకు సకాలంలో అందచేయడానికి వీలవుతుందని నా అభిప్రాయం. ఇటువంటి ట్రయినింగ్ అగ్రికల్చర్ అసిస్టెంట్సుకు ఇప్పించి రైతులకు ఇన్‌ఫర్మేషన్ అందచేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇస్తున్నాను. Soil analysis లేదని వారు చెప్పినారు. Soil analysis ప్రతి చోట లేవి మాట వాస్తవమే కాని మూడు నాలుగు చోట్ల ఈ కార్యక్రమం జరుగుతోంది బాపట్ల రాజేంద్ర నగర్, తాడే పల్లి గూడెం— పాకేజి ప్రోగ్రాంకు సంబంధించిన ప్రాంతంలో soil analysis station కావాలని ప్రయత్నం చేస్తున్నాము. Tobacco soil research కి రాజమండ్రి లో ఒక కేంద్రం పనిచేస్తోంది. ఈ కార్యక్రమం వల్ల ఇప్పటికే సుమారు 16808 soil samples

1961-62 కి రాజేంద్రనగర్, బాపట్ల లేబరేటరీస్‌లో పరిశోధన చేయడం జరిగింది. అందులో 10364 samples analyse చేయడం జరిగింది. సరియైన ఎరువులు వేయాలో, పంటలు పెట్టాలో information 7897 samples [illegible] రైతులకు సలహాలు ఇవ్వబడినవి. ఇంకా కార్యక్రమం విస్తృతం [illegible] ప్రభుత్వ ఆలోచన, అందుకు కూడా కృషి చేస్తామని వారికి మనవి [illegible]. Agricultural implements గురించి చెప్పారు, [illegible] చక్రవర్తుల కాలం నాటివి implements ఉన్నాయని వాటిలో మార్పు [illegible] చెప్పారు. అది అంత న్యాయమైనది కాదని నేను భావిస్తున్నాను. [illegible] agricultural implements, చిన్నవి పెద్దవి, రైతులు [illegible] కల్చరు డిపార్టుమెంటు వారు, కంపెనీలవారు manufacture [illegible] అనేకమంది రైతులు ఉపయోగించే కార్యక్రమం జరుగుతోంది. [illegible] ఇక్కడనే ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వారు [illegible] బాదులో ఫ్యాక్టరీ పెట్టడానికి East Asiatic Company, Bombay [illegible] లైసెన్సు ఇవ్వడం కూడా జరిగింది. వారు ఇక్కడ స్థలం [illegible] అందులో ఫ్యాక్టరీ నెలకొల్పాలని ప్రయత్నం చేస్తున్నారు. [illegible] కంపెనీ, హైదరాబాదులో ఒక చిన్న ట్రాక్టరును తయారు చేశారు. [illegible] భూములలో దున్నడానికి ఉపయోగపడుతుంది. నేను కూడా [illegible] చూచాను. వారు కూడా లైసెన్సును సంపాదించి చిన్న ట్రాక్టరును [illegible] చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. చిన్న వ్యవసాయ దారులకు ఈ చిన్న ట్రాక్టరు సౌకర్యంగా ఉంటుందనుకుంటాను. కావలసిన సహాయం, [illegible] ఇవ్వడానికి అగ్రికల్చరు డిపార్టుమెంటువారు సర్వసిద్ధంగా ఉన్నారు. [illegible] కార్యక్రమం జరగడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. Regional workshops కర్నూలు, ఏలూరు, హైదరాబాదులలో వున్నాయి. [illegible] agricultural implements తయారు చేయాలని ఏర్పాటు చేస్తున్నాము. ఈ విషయంలో రాజేంద్రనగర్‌లో కార్యక్రమం ప్రారంభించడం [illegible] జరిగింది. దీనివల్ల కొరత తీరుతుందని మనవి చేస్తున్నాను. [illegible] గౌరవసభ్యులు వచ్చి ఆకు ఎరువులగురించి ప్రస్తావించారు. [illegible] కోసం గవర్నమెంటుకు సంబంధించిన అడవులలోవచ్చిఆకును రైతులు తీసుకొని పోవడానికి ఆక్షేపణలేదు. నామమాత్రం బండికి 25 నయాపైసలు తీసువతో రైతులు ఆకును తీసుకొనిపోవడానికి ఏర్పాట్లుచేయడం జరిగింది. [illegible] అక్కడరైతులకు ఆ యిబ్బందికూడా కొంతమట్టుకు తొలగిపోతుందనిఆశిస్తున్నాను. అగ్రికల్చరల్ యూనివర్సిటీ కావలెననిఅన్నారు. జాస్తిగా కాలేజీలు పెట్టాలని కొంతమంది గౌరవసభ్యులుచెప్పారు. వ్యవసాయ కాలేజీలను ఎక్కువ చేస్తు కుంటే నిరుద్యోగం రాబోతుందనే విషయం దృష్టిలోపెట్టుకొని యీ కార్యక్రమంలోముందుకు పోవలసిన అవసరం ఎంతయినాఉంది. తిరుపతిలో కాలేజీ పెట్టుకున్నాం. Pre-professional Course క్రిందటిసంవత్సరం ప్రారంభించబడి నది. దానివల్లకొరతఉండదు. దానివల్ల graduates మనకులభ్యం అవుతారు. ఇంకా ఎక్కువచేస్తే నిరుద్యోగం సమస్యగా ఏర్పడుతుందని వారికి తెలియవచేస్తున్నాను.

అగ్రికల్చరల్ యూనివర్సిటీ సంగతికూడా వారు చెప్పినారు. దానిని గురించి పరిశీలనజరిపి తొందరగాబిల్లును సభలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నంచేస్తోంది. అదిశీఘ్రంగావస్తుందని, యీ సమావేశంలోకాకపోయినా పై సమావేశంలోరావచ్చునని నేను ఆశిస్తున్నాను, అదితొందరగా రావడానికి కృషిచేస్తానని హామీయిస్తున్నాను, తరువాత శ్రీ రుక్మారెడ్డిగారు మాటాడుతూ రైతులకు సకాలంలో అప్పులుదొరకడంలేదనీ దొరికిన అప్పులకు ఎక్కువఖర్చయిందనీ ఆ పరిస్థితిని తొలగించాలనీ, ఎరువులవిషయం, మైనరుఇరిగేషను చెరువుల గురించిచెప్పారు. దానికి ఇంతకుముందు సమాధానంచెప్పాను, మరల ప్రత్యేకంగాచెప్పవలసిన అవసరంలేదని భావిస్తున్నాను. శ్రీ గుర్రం చినవెంకన్నగారు మాటలాడుతూ రాయలసీమ సమాచారంచెప్పినారు అది వెనుకబడిన ప్రాంతమనీ ఎక్కువగా బావులకోసం రైతులకు సహాయంచేయాలనీ చెప్పినారు. గతసంవత్సరం వ్యవసాయశాఖ నాకుయిచ్చిన బావులలెక్కచూస్తే వారు సంతోషిస్తారని అభిప్రాయపడుతున్నాను. పోయిన సంవత్సరం 1843 బావులకు ఒక్క అనంతపురంజిల్లాలోనే సబ్సిడీస్ యివ్వడంజరిగింది. 5 సంవత్సరాల కార్యక్రమం లెక్క వేసుకొంటే 4469 బావులకు సబ్సిడీస్ ఆ జిల్లాలోమాత్రమేయివ్వడం జరిగింది. అయితే వెనుకబడిన ప్రాంతం, క్షామప్రాంతంలో ఏ కార్యక్రమమూజరగలేదని అన్నారు. దానిగురించి కేంద్రప్రభుత్వం ఆలోచనచేస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన 12 చాలా వెనుకబడిన ప్రాంతాలు ప్రతిసంవత్సరంక్షామానికి గురి అయినతాలూకాలో యీ కార్యక్రమం ప్రారంభించాలని ఒకపథకాన్ని వేసినారు. దానిని మనప్రభుత్వం కూడా పరిశీలించి 12 తాలూకాలను సెలెక్టుచేసి 8 కోట్ల 16 లక్షల రూపాయల స్కీమును కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. ఆ స్కీము శాంక్షనయివస్తె దానివల్ల వెనుకబడిన ప్రాంతాలకు క్షామానికి గురిఅయిన ప్రాంతాలలోఉన్న రైతులకు అన్ని విధాల సౌకర్యములు కలుగుతాయని ఆశిస్తున్నాను. పెద్దబావులను ఏర్పాటు చేయాలని చెప్పినారు. పెద్దబావులంటే వారి ఉద్దేశ్యం ఏమిటో అర్థంకాలేదు. పెద్ద బావులు ఆ భూమిలో ఎక్కువ పడవు ఎంత బ్రహ్మాండముగా బావి త్రవ్వినప్పటికే మూడు నాలుగు ఎకరాలకంటే నీటి సౌకర్యములు లభించవు, అందుచేత economical కాదు. వందలకొలది ఎకరాలకు నీరుపారే కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలలో tube wells ను దించుతాము అంటే రైతులు ఎక్కువ ఖర్చు అవుతుందని ముందుకు వచ్చి ఉపయోగించుకోవడము లేదు. ఒక ఎకరానికి 75 రూపాయలు నీటి పారుదలకు యిచ్చుకోవలసిన పరిస్థితి ఉన్నది. అటువంటి బావులకు ప్రతి మూడు ఎకరాలకు ఇంజను పెట్టి ప్రభుత్వ పెత్తనం క్రింద చేయాలంటే చాల ఖరీదవుతుంది. రైతులకు సౌకర్యం ఉండదు. ప్రభుత్వానికి అనేక చిక్కులుంటాయని వారికి నేను మనవి చేస్తున్నాను. Power drills తో tube wells ను sink చేస్తె బాగుంటుందేమోనని పరిశీలించడం జరిగింది. దానికిగాను ఏప్రిలు మాసంలో సెంట్రలు గవర్నమెంటు వంటి geologist వచ్చి పరిశీలించినారు. అక్కడ బ్రహ్మాండమైన granite rock ఉండినందున లోతుగా తీసుకొని పోవడానికి వీలుండదు లోతుకు పోయినా నీళ్ళు

లభించడం సందేహంగా ఉంటుందని వారు చెప్పినారు. అందువల్ల ఆ ప్రాంతంలో నీళ్లురావని వారి అభిప్రాయము. కాని యితర ప్రాంతాలలో చిత్తూరు జిల్లా, నెల్లూరు జిల్లాలో పెన్నార్ బేసిన్ లో, స్వర్ణముఖి బేసిన్ లో, విశాఖ పట్టణంలో కొన్ని ప్రాంతాలలో సాధ్యమవుతుందని చెప్పినారు. దానికిగాను ప్రత్యేకంగా మనకు 29 power drills మాత్రమే ఉన్నాయి. ఎక్కువ లోతుకుపోయే power drills లేవు. కేంద్ర వ్యవసాయ మంత్రిగారు యిక్కడకు వచ్చినప్పుడు power drills యొక్క అవసరం చెప్పి కేటాయించ వలసినదని కోరడం జరిగింది. ఒక ఉత్తరం వ్రాసినాము. తక్షణమే పరిశీలించి శీఘ్రంగా allot చేస్తామని చెప్పినారు. అవి వచ్చినప్పుడు explorative tube wells గురించి రైతులు ముందుకు వచ్చినప్పుడు బావులు త్రవ్వే కార్యక్రమం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వేరుశనగకు ఎర్ర కంబళి పురుగు వ్యాధి ఉందనీ ఆ జిల్లాలోనే కాకుండా ప్రక్క జిల్లాలో తీవ్రమైన నష్టం కలుగుతుందనీ కొన్ని సంవత్సరాలుపోతే వేరుశనగ అక్కడ వేయడానికి వీలుండదని పరిస్థితులు అక్కడున్నాయనీ ప్రభుత్వానికి తెలుసును. State Plant Protection Officer అక్కడకు పోవడం జరిగింది. ఆ ప్రాంతాన్ని సర్వేచేసి సమగ్రమైన రిపోర్టు ప్రభుత్వానికి యిచ్చారు. ఎకరానికి మందులు చల్లడానికి గాను యితర కార్యక్రమాలకు సుమారు పది పన్నెండు రూపాయలు ఖర్చవుతుందనీ దానిలో సగమైనా రైతులు భరించడానికి ముందుకు వచ్చినప్పుడు ఆచరణలో పెట్టవచ్చునని వారు అభిప్రాయం యిచ్చినారు. అటువంటి సహకారం రైతులు యిస్తే ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనుదీయదు, అది ప్రభుత్వ దృష్టిలో యిప్పటికీ ఉందని చెబుతున్నాను. అయితే wet areas కు సంబంధించి యీ పురుగువల్ల నష్టంఉంది కాబట్టి central oil seeds committee వారు 8 లక్షల రూపాయల ఖర్చుచేసే ఒక పథకం అప్పుడే పంపడం జరిగింది. Outside the plan అప్రూవుచేసినారు, కాని నీటిపారుదల ఉన్నచోటనే ఈ స్కీమును అమలు జరుపవలెనని నిబంధనను పెట్టారు. తుంగభద్ర ప్రాంతంలో వేరుశనగ ఉపయోగార్థం ఆ స్కీము కూడా తొందరగా ప్రవేశ పెట్టడానికి కృషి చేస్తున్నామని చెప్పినాము. Crop Insurance గురించి చెప్పారు. అది ఆరంభ దశలో ఉన్నది. దానిని పరిశీలించి దానిలోని సాధక బాధకాలను గురించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేశాము. అది ఆచరణలోకి వచ్చినప్పుడు వెనుకబడిన ప్రాంతాలకు వర్తించేటట్లు చూడగలము. ఇప్పుడు దీనిగూర్చి ఏమిచెప్పలేమని మనవి చేస్తున్నాను. తుంగభద్ర హైలెవెలు కెనాల్ క్రింద ఉండే ఇంజనీర్లు సక్రమంగా పనిచేయడం లేదనీ కూలీలకు యిబ్బంది కలుగుతుందనీ చెప్పారు, నాయొక్క information ను బట్టి అది సరియైనది కాదని చెబుతున్నాను, నేను ఆ జిల్లాకు పోయాను, అక్కడ కలెక్టరుతో విషయాలను చర్చించాను, వారుచెప్పిన దానిని బట్టి చూస్తే కూలీలకు న్యాయమైన కూలీ దొరుకుతోంది. కూలీలకు చౌకడిపోలను ఏర్పాటుచేసి బియ్యమును జొన్నలను లభింపజేసే ఏర్పాటు చేశాము. మేము అక్కడ ఉన్నప్పుడుగాని తరువాతగాని కూలీలదగ్గర నుండి complaints రాలేదు. దానివల్ల ఆ కార్యక్రమం సక్రమంగా జరుగుతోందని ఆశిస్తున్నాను. ఆప్రాంతానికి ఏమి చేయలేదని

చెప్పినారు. నేను యిదివరకు చెప్పినట్లు మనంయిచ్చిన సబ్సిడీద్వారాను హైలెవెల్ చానల్ పూర్తయిన తరువాత ఆ ప్రాంతం లాభపడుతుందని అభిప్రాయ పడుతున్నాను. శ్రీ బాలకృష్ణయ్య గారు మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు. వారు జనాభా జాస్తి అయిపోతోందని, జనాభా జాస్తి అయ్యేటటువంటి నిష్పత్తిలో food production జాస్తి కావడం లేదనే భయాన్ని వెల్లడించారు. వారు భయపడవలసిన అవసరంలేదు. జనాభా ఉత్పత్తి సంవత్సరానికి 2% పెరుగుతూ ఉంటే ఆహారోత్పత్తి సంవత్సరానికి 7% వరకు పెరుగుతోంది. నిన్న యిచ్చిన లెక్కలను బట్టి చూస్తే మరొక 15 సంవత్సరాల తరువాత production double కంటె జాస్తి అయ్యే అవకాశం ఉంది కాబట్టి భయపడవలసిన పనిలేదని వారికి మనవిచేస్తున్నాను. కాని జనాభాను కంట్రోలు చేయవలసిన అవసర ముందని చెప్పినారు. ఆ అంశంలో వారికీ నాకూ భేదాభిప్రాయం లేదు. ఆ విషయములో నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. జపానులో agricultural reforms వచ్చినవి. జమీందారీలను abolish చేశారు. భూస్వాములను abolish చేశారు అని చెప్పారు. ఇక్కడ ఏమీ జరగనట్లుగా చెప్పారు. అదే కార్యక్రమాన్ని మన రాష్ట్రములో జరుపుకొంటున్నాము. జమీందారీలు పోయాయి. భూస్వాములను రద్దు చేయడము జరిగింది. అటువంటి లోటు ఏమి లేదని మనవి చేస్తున్నాను. Agriculture labour కు న్యాయమైన వేతనాలు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ హైదరాబాదు ప్రభుత్వము అక్కడ ఆంధ్రప్రభుత్వము 1954 లోనే తలపెట్టినవి. కొన్ని ప్రాంతాలకు వర్తించేట్లు చేశారు. 1962 వ సంవత్సరములో రాష్ట్రము నకు అంతకు వర్తింప చేయాలని ఉత్తర్వులు జారీచేయ బడినవి. ఆచరణలో పెట్టే దానికి కొంత సిబ్బంది కావాలి దానికి ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది.దీనికి ఒక Advisory Committee వున్నది. వారు ఈ చిక్కులన్నింటిని పరిశీలన చేస్తున్నారు. పరిశీలన చేసిన తరువాత శీఘ్రముగా అమలు జరపాలనే ఉద్దేశము ప్రభుత్వానికి వున్నది. బ్రిటన్‌లో 8 Agricultural universities వున్నవని చెప్పారు. అది నిజము కాదని అనుకొంటున్నాను. అక్కడ కాలేజీలు వున్నవేమో. మనము ఇప్పుడు కొత్తగా కాలేజీని పెట్టుకొన్నాము. కాబట్టి ఆ కొరత ఏమీ వుండదని మనవి చేస్తున్నాను, తెగిపోయిన మైనరు ఇరిగేషన్ చెరువులను restore చేయాలని చెప్పారు. దానిలో ఏ మాత్రము ఆలస్యము వుండదని అనుకొంటాను. జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు కేటాయించిన మొత్తాలలో breached tanks ను తక్షణమే repair చేయాలని వాటికి priority ఇవ్వాలని instructions వున్నట్లు నాకు జ్ఞాపకము. ఎక్కడయినా breached sources repair చేయని పరిస్థితులు వుంటే నాదృష్టికి తీసుకొనిరండి తొందరగా repair చేసేదానికి వీలు ఉండేటట్లుచేస్తానని, శక్తివంచనలేకుండా కృషిచేస్తానని హామీఇస్తున్నాను. తరువాత విఠలరావుగారు మాట్లాడినారు. ప్రత్తి విషయములోను, జొన్న విషయములోను ఏమాత్రము research జరగడములేదని, అక్కడి రైతులకు కావలసిన సహాయము దొరకడములేదని చెప్పారు. వారు చెప్పినది అంత న్యాయమైన విషయము కాదనుకొంటాను. Cotton కు సంబంధించి కొన్ని improved strains ను

distribute చేసే కార్యక్రమము అప్పుడే జరుగుతోంది. "గౌరానీ 6" అని, 'పర్భానీ A-1' అనే seeds ఆ ప్రాంతములో వున్న రైతులకు Agriculture Department వారు పంపకంచేసే ఏర్పాట్లు జరుగుతున్నవి. అదేకాకుండా మధోలు గ్రామములో research station వున్నది. ఆ ప్రాంతానికి సరిపోయె improved cotton strains ను తయారు చేయాలని ప్రభుత్వము తీవ్రముగా కృషి చేస్తున్నది. ఆ కృషి ఫలిస్తుందని అనుకొంటాను. కొత్త రకమైన పత్తిని ప్రవేశ పెట్టవచ్చునని ఆశవున్నది. జొన్న విషయములో ఏమీ జరగడములేదని అన్నారు. మనకు 3 Research Stations వున్నవి. ధర్మవరంలో వుంది, చంద్రగిరిలో వుంది, అదిలాబాద్‌లో వున్నది. పర్భానీ జొన్న విత్తనాలు రైతులకు distribute చేస్తున్నారు. ఎక్కువ పంటను ఇచ్చే జొన్న విత్తనాలు evolve చేయడానికి అక్కడున్న Research Station వారు కృషి చేస్తున్నారు. ఆ కృషికూడ తొందరగా ఫలించ వచ్చునని ఆశిస్తున్నాను. Maize విషయములో ఏమీ జరగడములేదని చెప్పారు. అది అంత న్యాయం కాదని అభిప్రాయ పడుతున్నాను. డక్కన్ హై-గ్రేడు మక్కె అనే కొత్త విత్తనాన్ని Agricultural Department వారు ఉత్పత్తి చేయడము జరిగింది. అది రైతుల్లో Popular గా వున్నదనే విషయము వారి దృష్టికి తెస్తున్నాను. దీనివల్ల irrigated areas లో ఒక ఎకరములో సుమారు 4,200 పౌనుల ఉత్పత్తి అయినట్లు తేలింది. కొత్త strain రాకముందు ఆ ప్రాంతములో 2,000 పౌనులు మాత్రమే ఉత్పత్తి అయ్యేది. అది dry lands లో 2 వేల పౌనుల వరకు ఉత్పత్తి ఇస్తోంది. పాతరకమైన విత్తనాలవల్ల 700 పౌనులు మాత్రమే పండేవి. ఈ కొత్త రకమైన విత్తనాలవల్ల ఎక్కువ లాభకరముగా వుంది. దీనిలో కొన్ని చిక్కులున్నవి Research లో ఒక సంవత్సరము ఉత్పత్తి చేసిన విత్తనము అట్లా పెట్టి కొన్ని సంవత్సరాలకు ఉపయోగించేదానికి వీలుండదని తేలినది. Cross polarisation వల్ల విత్తనము చెడిపోతోంది. రెండవ సంవత్సరము దానిని ఉపయోగించి ఉత్పత్తి చేస్తేదాని యొక్క vigour తగ్గి పోయి ఎక్కువ ఫలితాన్ని ఇవ్వదనే విషయము తేలింది. కాబట్టి ప్రతి సంవత్సరము కొత్త విత్తనాన్ని ఉత్పత్తి చేసే కార్యక్రమం వున్నది. అది చేస్తున్నారు. విత్తనాలను రైతులకు supply చేయడం జరుగుతోంది. రైతులు బాగు పడున్నారు. ఎక్కువ produce చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను. రామస్వామి రెడ్డిగారు గుంటూరు జిల్లాకు సంబంధించిన విషయాలు చెప్పారు. వారి జిల్లాకు సంబంధించి ground nut production చీడపురుగులు వల్ల తగ్గిపోయినదని చెప్పారు. నేను ఇది వరకు కర్నూలు జిల్లాకు సంబంధించి ప్రభుత్వము యొక్క ఉద్దేశము చెప్పాను. ఆ విధముగా spray చేస్తే ఎర్రగొంగళి పురుగును నిర్మూలించవచ్చును. కేవలము ప్రభుత్వమే ఈ కార్యక్రమము జరపాలంటే కష్టము. రైతులుకూడ ముందుకు వచ్చి దానికయ్యే ఖర్చులో అర్ధ భాగము భరిస్తాము అంటే ఈ ప్రాంతానికి ఆ కార్యక్రమమును ప్రవేశపెట్ట వచ్చునని అభిప్రాయ పడుతున్నాను. సిమెంటు జింక్ షీట్సు, బొగ్గులకు సంబంధించి scarcity గా వున్నవని చెప్పారు. దానికి వున్న చిక్కులు చెప్పాను. కేంద్రప్రభుత్వము నుంచి కోటాలు సరిగా రావడము

లేదని చెప్పాను. ఏమైనా ఈ సంవత్సరము ఎక్కువగా సంపాదించాలని ప్రయత్నము చేస్తున్నాము. ఈ కోటాలు సరిగా దొరికేదానికిగాను కేంద్ర ప్రభుత్వమువారు liaison officer ను ఏర్పాటు చేశారు. మనము కేంద్ర ప్రభుత్వము యొక్క దృష్టికి తీసుకొనిరావడము జరిగింది. దానివల్ల జింక్ షీట్సు వగైరా కేంద్రమునుంచి సంపాదించడానికి కృషిచేస్తాము అని మనవిచేస్తున్నాను. ఈ research results రైతులకు దొరకడము లేదని చెప్పారు. నా అభిప్రాయాన్ని చెప్పాను. దానికి refresher course ఏర్పాటు చేయాలని నా అభిప్రాయము. అది ఎప్పుడు సాధ్యమవుతుందో చెప్పలేను. కాబట్టి ఈ విషయము మనవి చేయవలసిన అవసరంలేదనుకొంటాను. Agriculture university యొక్క provision తగ్గిపోయినదని ఇది మంచిది కాదని చెప్పారు. దానిని కూడ దృష్టిలో పెట్టుకొని ఎంత మాత్రము వీలయితే అంత మాత్రము డబ్బు కేటాయించేదానికి ప్రయత్నము ప్రభుత్వము చేస్తుందని మనవిచేస్తున్నాను. Package programme ను dry areas కు కూడ extend చేయమని చెప్పారు. దానిని ప్రవేశపెట్టేదానికి కొన్ని pre-requisites వున్నవి. మంచి భూమివుండాలి. Assured water-supply వుండాలి. గ్రామ గ్రామానికి అనేక Co-operative Socities వుండాలి. అందువల్ల నీరుపారే ప్రాంతాలకు వర్తిస్తుంది. కానీ మిగతా చోట్ల ఈ package programme పెట్టేదానికి వీలుండదని అభిప్రాయపడుతున్నాను. Bull-dozers, tractors విషయము చెప్పారు. వాటి సాధక బాధకాలు, ఇబ్బందులు ఇదివరకే చెప్పాను. "Recoveries in well subsidies should not be rigid" అని చెప్పారు నిర్ణీతకాలము అయిన 3, 4 నెలలకు బావి పూర్తి అయితే రైతులను నిర్బంధపెట్టి ఇచ్చిన subsidies ను వసూలు చేస్తున్నారనే విషయము చెప్పారు. ఇది అక్కడ జరుగుతోంది నాకుతెలుసు కాని దీనికి ఒక చిక్కు వున్నది. ఇది కేవలము ఈ ప్రభుత్వానికి సంబంధించినదే కాదు. అసలు 2, 3 సంవత్సరాల గడువు ఇవ్వడము జరిగింది. ఆ నిర్ణీతమైన గడువులోపల ఈ కార్యక్రమము పూర్తికావాలని రైతులకు పదేపదే చెప్పడము జరిగినది. ఆ ప్రకారము కేంద్ర ప్రభుత్వానికి తెల్పడం జరిగింది. కాని ఇటువంటి కేసెస్‌ను రిఓపెన్ చేయాలంటే రూల్స్‌ను సవరించాలి. కాని అలా సవరించటానికి కేంద్ర ప్రభుత్వం యొక్క ఆమోదం కావాలి. వారి ఆమోదం లేనప్పుడు ఆ సబ్సిడీ అంతా మనం భరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి చిక్కులు వున్నాయి. అయినా దానిని పరిశీలన చేస్తానని మాత్రమే వారికి హామీ ఇస్తున్నాను.

శ్రీ జగన్నాథంగారు మాట్లాడుతూ ఎరువుల పొజిషన్ తృప్తికరంగా లేదని చెప్పారు. టాక్స్ బర్డెన్ హెచ్చుగా వుందన్నారు. వాటిగురించి ఇది వరకే చెప్పాము. ట్రాక్టర్స్‌కు లోన్స్ దొరకటం కష్టంగా వుందని చెప్పారు. వాటికి అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు 20 వేల రూపాయలు ఇవ్వవలసివచ్చి నప్పుడు 36 వేల రూపాయల ఆస్తి గలిగిన భూములు వున్నవారికే ఇవ్వటం వున్నది. అది లేనివారికి ఇచ్చి పబ్లిక్ ఫండ్‌ను రిస్క్‌లో పెట్టటం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. వాల్యుయేషన్ తక్కువగా ఇస్తున్నారన్నారు.

ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది. అక్కడ వుండే మార్కెటు రేట్స్ ప్రకారం 16 వంతులలో 9 వంతులు అప్పు ఇవ్వవచ్చునని ప్రభుత్వం వారు చెప్పారు. దానిలో ఇబ్బంది వుండదని, ఆ ప్రకారం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ లక్ష్మీకాంతరావుగారు క్రెడిట్ ఫెసిలిటీస్ సక్రమంగా లేవని, వాల్యుయేషన్ విషయంలో పది సంవత్సరాలకు ముందు వున్న కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. దాని విషయంలో ప్రభుత్వం ఇటీవల ఉత్తరువులు ఇచ్చింది. దాని ప్రకారం అక్కడ కార్యక్రమం జరుగుతుందని ఆశిస్తున్నాను. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్ విషయంలో ప్రొసీజర్ చాలా కష్టంగా వుందని, రైతులకు అప్పులు దొరకటం చాలా కష్టంగా వుందని చెప్పారు. ఆ విషయాలను కోపరేషన్‌కు సంబంధించిన మంత్రిగారికి చెబుతాను అని హామీ ఇస్తున్నాను. చివరి ఉపన్యాసం ఇచ్చిన రామచంద్రారెడ్డిగారు మెన్యూర్స్, సీడ్స్, ఇలిసిట్ లిక్కర్ విషయాలను గురించి మాట్లాడారు. ఆ విషయాలకు ఇదివరకే సమాధానం చెప్పాను. Expenditure is not spread over in all five years. It was spent in one year అని వారు చెప్పారు. వారు బహుశా ట్రాక్టర్స్, బుల్‌డోజర్స్ విషయం గురించి చెప్పారనుకొంటాను. దానిలో ఒక ప్రొవిజన్ వుంది. ఆ ప్రొవిజన్‌కు గాను ఇతరదేశాల నుంచి ట్రాక్టర్స్‌ను దిగుమతి చేసుకోవాలంటే ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కావాలి. దానికోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ దొరికినప్పుడు ఆ మొత్తాన్ని ఖర్చు చేయటానికి వీలువుంటుంది. దొరకనప్పుడు ప్రతి సంవత్సరము దానిలో ఖర్చు వుండదు. అందుకుగానూ డిలే అయివుంటుందని నేను అనుకొంటున్నాను. అంతేకాని నాలుగు సంవత్సరాలు ఖర్చు పెట్టకుండా ఒక సంవత్సరమే ఖర్చుపెట్టటం అనేది వుండదని అనుకొంటున్నాను. ఇలాగే సాయిల్ కన్సర్వేషన్‌లో కూడా షూర్ ఎక్స్‌పెండిచర్ అన్నారు. ఈ స్కీము మొట్టమొదట ప్రవేశపెట్టినప్పుడు ఇబ్బందులు కలిగి వుండవచ్చు. రైతులు ముందుకు రావాలి. ప్రభుత్వంవారు తమంతటతామే పోయి పొలాలలో ప్రవేశించి గట్టువేయరు. రైతులు ఒప్పుకొని ముందుకు వచ్చినప్పుడే కార్యక్రమం జరుగుతుంది. ఫండ్సకూడా ఆ సంవత్సరంలో లేట్‌గాఎలాట్ అయినట్లు తెలిసింది. అందువల్ల కూడా ఇబ్బంది కలిగివుండవచ్చు. ఇప్పుడు వున్న ఫండ్స్‌ను సకాలంలో ఖర్చు పెట్టాలనే ప్రయత్నం జరుగుతున్నది. దానిలో లోపం ఏమీ వుండదని మనవిచేస్తున్నాను. స్టెమ్ బోరర్ డిసీజ్ గురించి వారు చెప్పారు. దానిగురించి ప్రభుత్వం ఇదివరకు నుండి కృషిచేస్తున్నది. ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు తీవ్రంగా కృషి చేస్తున్నది. తెనాలిలో ఒక రిసెర్చి స్టేషన్ ప్రారంభించి ఈ వ్యాధిని నిర్మూలించటానికి, ఈవ్యాధి రాని విత్తనాలను ఉత్పత్తి చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఆ విషయాలు ఇదివరకే మనవి చేశాను కనుక ఇప్పుడేమీ చెప్పేది లేదు. మెన్యూర్స్ బ్లాక్ మార్కెట్‌లో దొరుకుతున్నాయని చెప్పారు. స్పెసిఫిక్‌గా ఏదైనా కేసు మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్య తీసుకొంటాము. ఆ విషయంలో వెనుదీయమని మనవి చేస్తున్నాను. కేంద్రంనుండి ఎక్కువగా కోటా తీసుకురావాలని చెప్పారు.

మనకు 4 లక్షల 52 వేల టన్నులు ఎలాట్ చేశారు. ఈ సంవత్సరం ఎలాట్‌మెంట్స్‌లో ఏమీ లోపం వుండవని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. వారు ప్రాపగాండా, డిమాన్‌స్ట్రేషన్, రిసెర్చి, మొదలగునవి వేస్ట్ అని అన్నారు. దానికి ఏమి సమాధానం చెప్పాలో నాకు తెలియటం లేదు. ప్రాపగాండా, డిమాన్‌స్ట్రేషన్, రిసెర్చి లేకపోతే మనకు కొత్త విత్తనాలు వాడుకలోనికి వచ్చి వుండవు. మన ఉత్పత్తి పెరిగి వుండదు. అటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని తగు సూచనలిస్తే మంచిదని వారికి మనవి చేస్తున్నాను. Soil analysis facilities should be increased అన్నారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. అందుకు తాడేపల్లిగూడెంలో కొత్తగా ఒక కేంద్రం పెడుతున్నాము. వీలైతే యింకా ఎక్కువ చేయాలనే ఆశకూడ వుంది. సీడ్ ఫారమ్స్‌లో డబ్బు దుర్వినియోగం అవుతున్నదని చెప్పారు. పెద్ద ఫారమ్స్ విషయంలో అలా చెప్పటం న్యాయంకాదు. ఎకరానికి 50 రూపాయల నుండి 240 రూపాయలవరకు లాభం రావటం జరిగింది పెద్ద ఫారమ్స్‌వల్ల అని నిన్ననే మనవిచేశాను. చిన్న చిన్న ఫారమ్స్‌లో కొంత నష్టంవస్తే వచ్చివుండవచ్చు. ఆ వచ్చిన నష్టం దృష్ట్యా వాటిని పెద్ద ఫారమ్స్‌గా మార్చాలని ఆలోచిస్తున్నాము. అందుకు మనవద్ద భూములు లేకపోయినా భూములు కొని అయినా, ఫారెస్టుకు సంబంధించిన భూములను రిజర్వ్‌చేసి అయినా అవి ఏర్పాటుచేసి మంచిరకం విత్తనాలను వాడుకలోనికి తీసుకురావాలనుకొంటున్నాము. గౌరవసభ్యులు చెప్పిన విషయాలకు వీలైనంతవరకూ సమాధానం చెప్పాను. ఏవిధంగానైనా మన ప్రొడక్షన్‌ను ఎక్కువ చేయటానికి ఎగ్రికల్చర్ డిపార్టుమెంటువారు, రిసెర్చి స్టేషన్స్‌లో వుండేవారు చాలా బాగా పనిచేస్తున్నారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. పంచవర్ష ప్రణాళికలో మనం రూపొందించుకొన్న ప్రకారం ప్రొడక్షన్ టార్గెట్‌ను సాధించవచ్చునని ఆశిస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ జి. బాపనయ్య :—పెనుకొండ మొదలైన ప్రాంతాలలో అమ్మోనియం సల్ఫేటు బైట అమ్మినమాట నిజమే కాని అది రంగు మారి వుందన్నారు. సింద్రి ఎరువుల ఫ్యాక్టరినుండి మనకు ఎక్కువగా అమ్మోనియం సల్ఫేటు సప్లయి అవుతున్నది. ఇవిగాక ఇంకా ఏ రకంగా సప్లయి అవుతున్నాయి ? అమ్మోనియం సల్ఫేటులో ఏఏ రంగులు ఆంధ్రదేశంలో చెలామణి అవుతున్నాయి. దీనికి ఇంకో రంగు వేసి అమ్మవచ్చునా అమ్మకూడదా ?

శ్రీ ఎ. బలరామరెడ్డి :—అటువంటి రంగు వేయటానికి వీలువుండదని నా అభిప్రాయం. అది ఎక్కడ నుండి వచ్చిందో చెప్పటం కష్టం. ఇతర రాష్ట్రాల నుండి మనకు వస్తుంది. ఎలాట్ చేసిన కోటాలో లోపం వుండవచ్చు. దానికి నేను సమాధానం చెప్పలేను. వెస్ట్-గోదావరి నుండి కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఈ ఎరువులు వచ్చాయనే కంప్లయింట్ మాకు వచ్చింది. అది ఎంతవరకు నిజమో వారే చెప్పాలి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అమ్మోనియం సల్ఫేటుకు ఇలిసిట్ లిక్కర్ కు వాడుతున్నారనే ఇన్ఫర్మేషన్ ప్రభుత్వమునకు వచ్చిందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—మాకు రాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎగ్రికల్చర్ లేబర్ యొక్క ఎకనమిక్ కండిషన్ ను ఆలోచించటానికి ఒక కమిటిని వేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—వారికి మినిమమ్ వేజెస్ ఫిక్స్ చేయబడ్డాయి. దానిని అమలుపరచటానికి కొన్ని ఇబ్బందులు వచ్చాయి. అవి పరిశీలనలో వున్నాయి. దానికి సంబంధించి మినిమమ్ వేజెస్ ఎడ్వైజరి కమిటి ఒకటి వున్నట్లు తెలుస్తున్నది. అది నాకు సంబంధించిన విషయం కాదు. లేబర్ డిపార్టుమెంటుకు సంబంధించినది. దీనికి ప్రత్యేకంగా కమిటి అవసరం లేదని నేను భావిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు చెప్పింది యదార్థమే. ఇంప్లిమెంటేషన్ వరకే లేబర్ డిపార్టుమెంటు. వారి కండిషన్స్ ఎలా వున్నవో ఎంక్వయిరి చేయటం ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులోనికి వస్తుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—వారి కండిషన్స్ ఎంక్వయిరి చేసిన తరువాతనే వాటిని దృష్టిలో పెట్టుకొని మినిమమ్ వేజెస్ ఏర్పాటు చేయటం జరిగిందని నా అభిప్రాయం.

Mr. Speaker:— I shall now put the cut-motions to vote.

The question is:

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

To disouss (*i*) problems of soil deterioration in Andhra Pradesh (*ii*) The Coffee Scheme.

The cut motion was negatived.

Mr. Speaker:— The question is:

The reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

For the thorough failure of the Govt., to fix minimum wages to the Agricultural labourers in the State in accordance with the cost of living prevailing in the State.

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

To disouss the failure of the Government to get a Fertilisers Factory in the State.

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

To discuss the failue of the Govt., to get adequate quotas of fertilisers to this State and distribute the same in proper season to the ryots.

The cut motions were regatived.

Mr. Speaker:— The question is:

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 101

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖలో నున్న ఫారం మేనేజర్లను సంవత్సరముల తరబడి సర్వీసులు వున్నప్పటికి వారిని పర్మినెంటు చేయక నెమ్మదినెమ్మదిగా అందర్ని ఆ పోస్టుల నుండి తగ్గించుచున్నందులకు.

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

పంట కాల్వలు వచ్చి దాదాపు నెల రోజులు అయినప్పటికి యింతవర్కు తోట పంపుల-అరటి-పసుపుకు మెన్యూర్సు సప్లయి చేయనందున వేలకొలది ఎకరములు తణుకు, నర్సాపురం, కొవ్వూరు, భీమవరం తాలూకాలలో పంట నష్టమునకు గురైన ప్రమాదం ఏర్పడినందున.

The cut motions were negatived.

Mr. Speaker:— The question is:

To reduce the allotment of Rs. 3,73,6),100 for Agriculture by Rs. 100

అగ్రికల్చర్ డిపార్టుమెంటు ద్వారా గిరిజనులకు వుచితముగా యిచ్చుటకు ప్రభుత్వముచే పంపబడుచున్న ఎరువులు గిరిజనులకు సక్రమముగా యివ్వక అమ్మకంచేసుకొని దొంగ ఏలుముద్రలు వేయిస్తున్న ప్రభుత్వోద్యోగులను సరిగా తనిఖీ చేయనందున.

The cut motion was negatived

Mr. Speaker:— The question is:

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

రైతాంగానికి తెగుళ్లు తగిలి పైర్లకు సకాలములో మందులను అందించడములో అపజయము పొందుతున్నందులకు.

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

సకాలములో రైతాంగమునకు సేద్యముకొరకు ఆధునిక ఎరువులు అందించలేకపోతున్నందుకు.

The cut motions were negatived

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 3,78,60,100 for Agriculture by Rs. 100

To criticise the Government for not starting the Rural University (not Agricultural University of the type of American Grant College pattern).

The cut motion was negatived

Mr. Speaker :—The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 3,78,60,100 under Demand No. XX—Agriculture."

The motion was adopted and the grant made.

Demand No. XXI—Fisheries—Rs. 40,75,800.

Demand No. XXII—Animal Husbandry—Rs. 2,27,25,200.

Demand No. XXXVII—Forest Department—Rs. 1,43,02,000.

Demand No. L—Capital Outlay on Forests—Rs. 9,25,000.

Mr. Speaker:—We shall now take up the demands of the Minister for Fisheries, Forests and Animal Husbandry.

Sri N. Sanjiva Reddy (Chief Minister deputised for Sri M. Pallam Raju, Minister for Fisheries, Forests and Animal Husbandry).—Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 40,75,800 under Demand No. XXI Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs. 2,27,25,200 under Demand No. XXII Animal Husbandry."

"That the Government be granted a sum not exceeding Rs. 1,43,02,000 under Demand No. XXXVII Forest Department."

"That the Government be granted a sum not exceeding Rs. 9,25,000 under Demand No. L-Capital Outlay on Forests."

Mr. Speaker :—Motion moved.

Sri N. Sanjiva Reddy :—The *notes have already been circulated. if anything by way of additional information is required, after the speeches by hon. Members on the demands, the reply would be given by the Minister.

* Appendices.

Mr. Speaker: Now there are nearly about 40 cut-motions. Hon. Members will now move the cut-motions for reduction of the demands for grants moved by the Minister.

Demand XXI Fisheries—40,75,800

Sri G. Bapanaiah:—I beg to move:

To reduce the allotment of Rs. 40,75,8C0 for Fisheries by Rs. 100

రాష్ట్రములోని బెస్తవారి సహకార సంఘములకు, కేంద్ర బ్యాంకుల నుండి ఆర్థిక సహాయము ఇప్పించకపోవుచున్నందులకు ప్రభుత్వ విధానమును నిరసించుటకు—

Mr. Speaker:—Cut motion moved.

Sri G. Bapanaiah:—I beg to move:

To reduce the allotment of Rs. 40,75,800 for Fisheries by Rs. 100

రాష్ట్రములోని చెరువులలోని చాపల వేలమువల్ల వచ్చు వరుంబడిలో పంచాయతీలకు రావలసిన వాటాలను గత పది సంవత్సరములుగా ఇవ్వకుండా జాప్యము చేస్తూయున్న ప్రభుత్వ విధానమును నిరసించుటకు.

Mr. Speaker :—Cut motion moved.

Sri G. Bapanaiah :—I beg to move:

To reduce the allotment of Rs 0,75,800 for Fisheries by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, ఇడపలూరు గ్రామము బెస్తవారి సహకార సంఘమువారికి న్యాయముగా రావలసిన రూ. 1842 లు రిఫండ్ ఇవ్వక నిరాకరించుతూ, సదరు పరపతి సంఘము సభ్యులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ, పరపతి సంఘములకు ప్రభుత్వ సహాయము విరివిగా లభించుచున్నదని చెప్పుకున్న ప్రభుత్వ విధానమును నిరశించుటకు.

Mr. Speaker:—Cut motion moved.

Sri B. Dharma Bhiksham:—I beg to move:

To reduce the allotment of Rs. 40,75,800 for Fisheries by Rs. 100

రాష్ట్ర వ్యాపితంగా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల నెలకొల్పి వేలం వేయు పద్ధతికి స్వస్తిచెప్పుటలో ప్రభుత్వం విఫలత చెందినందులకు చర్చించుటకుగాను.

Mr. Speaker:—Cut motion moved.

Demand No. XXII Annimal Husbandry Rs. 2,27,25,200

Sri K Mara Reddy :—I beg to move :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

To criticise the Government for not taking adequate steps to safeguard the wild animals and birds in Andhra State.

Mr. Speaker:—Cut motion moved.

Sri Jinna Malla Reddy:—I beg to move :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

To improve the conditions and breeding methods of Animals in the State on cheaper methods.

Mr. Speaker Cut motion moved.

Sri Kotapati Guruswamy:-I beg to move.

To reduce the allotment of Rs. 2,27,25,200 for animal Husbandry by Rs. 100

రెండవ పంచవర్ష ప్రణాళికలో పశు వైద్యులను అధిక సంఖ్యలో తయారు చేయుటకై పార్టు టరమ్ కోర్సు ప్రారంభించి (Intermediate Emergency Veteriary Course) ప్రాస్పెక్టస్‌లో సూచించిన హామీలకు దీనిని అమలు జరప నందుకుగాను.

Mr. Speaker:-Cut motion moved.

Sri N. Srinivas Reddy:-I beg to move:

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

నల్లగొండ జిల్లా మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో గత రెండు సంవత్సరాలు పశు వైద్యశాలలు ఏర్పాటుచేసి ఈ సంవత్సరం ఏ కారణం లేకుండా ఎత్తివేసిన పరిస్థితులను చర్చించుటకుగాను.

Mr. Speaker:-Cut motion moved.

Sri Ramchandra Reddy:—I beg to move:

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

రాజేంద్రనగర్ డైరీఫారమునుండి ఎమ్. ఎల్. ఎ, క్వార్టర్సుకు హైదాబాదులోని వివిధబస్తీలందుగల పాల కేంద్రాలకు పాలకుబదులు మిల్క్‌పౌడర్ చే తయారుచేయబడిన పాలను సప్లైచేస్తున్నందుకు

2. డైరీఫారాలపై ప్రభుత్వం పెట్టుచున్న అక్రమ ఖర్చులగురించి చర్చించుటకుగాను.

3. రాష్ట్రములోని వివిధ ప్రాంతాలందు ప్రభుత్వం ఇస్తున్న ఆబోతుకోడెల, విత్తనపు పోతుల పథకం విఫలమగుట గురించి చర్చించుటకుగాను.

Mr. Speaker :—Cut motion moved.

DEMAND—XXXVII—FOREST DEPARTMET—1 43,02,000.

Sri Vavilala Gopalakrishnaiah :- I beg to move:

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 00

(To impress upon to Government to allot the Forest land to the poor Harijan and Vimuk Jati people at Pedavamalipuram and to the Bodanam labour Co-operative Societies Bodanam, Sattenapalli Taluk, Guntur District.)

Mr. Speaker:-Cut motion moved:

Sri Parsa Satyanarayana:-I beg to move.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

ఖమ్మంజిల్లా బూర్గుపాడు తాలూకా కొండపల్లి గ్రామానికి ఆనుకొనియున్న ఫారెస్టు లైసను దూరంగా జరుపవలెనని ఆ గ్రామస్థులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా లైసను జరుపుటకు చర్యలు తీసుకొనని ప్రభుత్వ చర్యను చర్చించుటకు.

Mr. Speaker:-Motion moved.

Sri M. Pitchaiah:-I beg to move.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

(For the failure of the Government to implement Communal G. O. pertaining to the appointments and promotion of the scheduled castes, scheduled tribes and other Backward classes in the State in all cadres in the Forest Department.)

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

(అనేక గ్రామములలో సాగుకు లాయకైన ఫారెస్టు బంజరులను పేదలు సాగుచేసుకొనుచుంటే సదరు భూములను ఫారెస్టునుండి విడగొట్టి పేదలకు సాగు చేసుకొనుటకు పట్టాలకు యివ్వక, పేదలను భూములనుండి తొలగించుటకు పూనుకొనుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.)

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

(కొండ పోదులలో (అడవులు) ఎండిపోయిన కట్టె పుల్లలను పేద ప్రజలు వంట చెఱుకుకై తెచ్చుకొనుచుంటే పేదలపై బనాయించుచున్న తప్పుడు కేసులను ప్రభుత్వము అరికట్టజాలనందుకు.)

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట తాలూకా కొత్తపల్లి గ్రామ హరిజనులు ప్రస్తుతము సాగుచేసుకొనుచున్న ఫారెస్టు బంజరును, ఫారెస్టునుండి తొలగించి సదరు భూమిని సదరు హరిజనులకు పట్టాకు ఇవ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట తాలూకా, పువ్వులతోట గ్రామములో సుమారు 100 ఎకరముల సాగుకు లాయకి అయిన ఫారెస్టు బంజరులను ఫారెస్టు నుండి తొలగించి సదరు భూమిని అచ్చటి హరిజనులకు పట్టాకు మంజూరుచేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, రేబాలమజరా నాగాయగుంట టెనెంట్స్ కోఆపరేటివ్ సొసైటీకి అచ్చట సాగుకు లాయకైన వవ్వేరు, యిస్కపాలెం, రేబాల గ్రామాలకు చెందిన ఫారెస్టు బంజరు సుమారు 100 ఎకరములు ఫారెస్టునుంచి విడగొట్టి సదరు భూమిని సొసైటీకి యిప్పించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా, కోటంబేడు గ్రామములో సాగుకు లాయకినుండి విడగొట్టి అచ్చటవున్న 80 కుటుంబముల హరిజనులకు సాగుకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా పెరిమిడి, తెల్లగుంట అను ప్రదేశ ములోవున్న సుమారు 100 ఎకరముల సాగుకు లాయకి అయిన ఫారెస్టు భూమిని ఫారెస్టు నుండి తొలగించి అచ్చటవున్న సుమారు 80 కుటుంబముల వెనుకబడిన జాతులకు సాగుకు మంజూరు చేయమని కోరుటకు.

Mr. Speaker:-Cut motions moved:

Sri Mande Pitchaiah:—I beg to move.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు, వెంకటగిరి తాలూకా వడ్డిపల్లి గ్రామములోని (ఓటిచెరువు) (ఎస్. నెం. 29) లో సుమారు 300 ఎకరములను ఫారెస్టు నుంచి తొలగించి భూమిలేని పేదలకు పట్టాలకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, తలమంచి మజరరేగడిచెలిక సమీప ములో వున్న సాగుకు లాయకు అయిన ఫారెస్టు బంజరు సుమారు 50 ఎకర ములు, తలమంచి హరిజనులకు ఇప్పించమని కోరుటకు.

To reduce the allotment of Rs 1,43,02 000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా అన్నువారిపాలెం గ్రామములోని 24 హరిజన కుటుంబములకు పోగువారిపల్లె గ్రామ సర్వే నెం. 119 రు. లో సుమారు 20 ఎకరముల భూమిని ఫారెస్టు నుండి విడగొట్టి సదరు భూమి సాగుకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43.02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా గుంట్ర గామ సర్వే నెం. 40 రు.లో సుమారు 80 ఎకరముల భూమిని అడవి నుండి విడగొట్టి సదరు భూమిని అచ్చట వున్న భూమిలేని పేదలకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా, చింతలపాలెం గ్రామంలో హరిజనుల మీద పెట్టబడిన ఫారెస్టు కేసులను త్రోసివేస్తూ సదరు ఫారెస్టు బంజరును, ఫారెస్టు నుంచి విడగొట్టి వారికి సాగుకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా, దగదర్తిగ్రామ ఫారెస్టులో సాగుకు లాయక్కైన సుమారు 300 యకరముల భూమిని ఫారెస్టునుండి విడగొట్టి సదరు భూమిని అచ్చటఉన్న పేద హరిజనులకు తదితర యితర పేదలకు సాగుచేసు కొనుటకు మంజూరు చేయమని కోరుట.

Mr. Speaker:— Cut motions moved.

Sri Md. Tahaseel:— I beg to move:

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

ఖమ్మం జిల్లా అప్పర్ గోదావరి డివిజనులో గిరిజన స్త్రీలు అడవి నుండి సెత్తి మోపులు ద్వారా ఎండుకట్టెలు తెచ్చి గ్రామాలలో అమ్ముకొని, వాటి ద్వారా వచ్చిన నాలుగణాలు నుండి ఆరణాలు వరకు డబ్బులతో ఆ రోజుకు సరిపోవు జీవితావసర వస్తువులు మంచినూనె, కిరసనాయిలు, వుప్పు, మిర్చి కొనుక్కొని జీవించే వారిపై ఫారెస్టు డిపార్టుమెంటు వారు కేసులు పెట్టుచూ, వారి జీవితాలను నాశనము చేస్తున్నందుకు.

Mr. Speaker:— Cut motion moved.

Sri Bh. Nagabhushana Rao:—I big to move:

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

To reduce the cost of Forest administration.

Demand-L—Capital Outlay on Forests Rs.9,25,000.

Mr. Speaker:—Cot motion moved.

Sri M. Pitchaiah:—I beg to move.

To reduce the allotment of Rs. 9,25,000 for Capital outlay on Forests by Rs. 100.

To express dissatisfaction for the necessary expenditure incurring on new plantation in the State without achieving tangible results.

Mr. Speaker:—Cout motion moved.

శ్రీ యస్. ఆర్. దాట్ల:—అధ్యక్షా, ఒకేసారి మూడు డిమాండ్ల మీద మాట్లాడ వలసి వచ్చింది. Anmial husbandary తీసుకున్నచో 1961 లో ఇచ్చిన లెక్కల ప్రకారం పశువుల సంఖ్య రెండుకోట్ల 95 వేలు; కోళ్ళ సంఖ్య కోటి 49 లక్షలు, మేకలు, గొర్రెలు కలిసి 78 లక్షలు ఉన్నట్లు తెలియుచున్నది. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూచిన పశువులు 9.6 కోళ్ళు ఆరునంతులు, మేకలు, గొర్రెలు కలిసి ఐదువంతులున్నవి. మన బడ్జెట్ లో ఇవి స్పష్టంగా అర్థం కావటం లేదు.

(Srimati Roda Mistry in the Chair)

మంత్రిగారు సెలవిచ్చినట్లు మన దేశం వ్యవసాయ దేశం కాబట్టి పశు సంపదను నిలబెట్టుకోవలసిన, పోషించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాని బడ్జెట్ ను చూచిన ఆశాజనిం చుటలేదు. కోళ్ళ పెంపకానికి 1962-63 లో 1,.8,000 రూ॥ లు; బాతులకు ఐదు లక్షలు కేటాయించారు. ఈ విధంగా average 18 లక్షల ప్రకారం మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో దాదాపు 90 లక్షలు వ్యయపరుస్తున్నారు. ఇది అంతా expanded nutrition programme ప్రకారం కోడిగుడ్లు, బాతుగుడ్లు, అధికోత్పత్తి కొరకు వినియోగం చేస్తారట. అమెరికా ప్రభుత్వ సహాయంతో భారతదేశంలోని ప్రజలు తీసుకొనే ఆహారంలో nutrition ఎంత తక్కువగా ఉన్నది. ప్రజలు ఎన్ని గుడ్లు, పాలు, క్రొవ్వు, కాయగూరలు వాడుతున్నారనే విషయంలో ఒక ప్రత్యేక స్కీము ప్రభుత్వం ప్రకటించిఠది. కాని డాక్టర్లు చెప్పిన ప్రకారం మన దేశంలో ఎంతమందికి గుడ్లు, పాలు తీసుకొనే స్తోమతు ఉన్నది? ఈ స్కీముకొరకు అమెరికానుంచి ముగ్గురు experts వస్తారట. ఒకరు కోడిగుడ్లు ఎలా ఎక్కువ పెట్టించాలో సూచిస్తారట. స్కూళ్ళలో, దొడ్లలో, ఇండ్లలో క్షేత్రాలను పెట్టి ఎలా పెంచాలో నేర్పుతారు. మన ఆంధ్ర రాష్ట్రంలో ఎంతమంది ఇండ్లకు, దొడ్లు ఉన్నాయో ఆలోచించవలసి ఉన్నది. నూటికి 50 మంది ప్రజలకు మూడు సెంట్లు భూమికూడలేదు. ఈ న్యూట్రిషన్ కార్యక్రమానికి 5 సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయలు

ఖర్చు పెట్టబడుతుందని అన్నారు. ఇది ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలియడంలేదు. ఈ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని అమలుజరుపుటకు అమెరికా నుంచి నిపుణులను ఎందుకు తీసుకొనిరావాలి; మన ప్రభుత్వోద్యోగులు మాత్రం సలహా యివ్వలేరా? కలకత్తాలో పాలు పంపిణీ, ఢిల్లీ నుంచి, ఇద్దరి నిపుణులను ఆహ్వానిస్తే, చివరకు వారు రాష్ట్రప్రభుత్వోద్యోగస్తులు చేసిన ప్రతిపాదనల మీద సంతకం పెట్టి వెళ్లిపోయిరి. ఈ విధంగా, అనవసర వ్యయం జరుగుతున్నదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఏ సలహా కొరకు అమెరికా వారిని ఆహ్వానించినా, వారు ఏ మాత్రం మన దేశానికి ఉపయోగం పడుటలేదు. వారి దగ్గర నుంచి సక్రమమైన సలహాలు లభించడంలేదు. అమెరికా వారు మనకు 10 రూపాయలు ముట్టజెప్పి, 100 రూపాయలు మనచేత ఖర్చు పెట్టిస్తున్నారు. కోళ్లను ఎట్లా పెంచాలి అనే దానిని గురించి అమెరికా వారి సలహా కావాలా? మన పెద్దల, మన ఉద్యోగస్తుల సలహా యిందు లో తీసుకొన వచ్చు. పోనీ ఈ కోళ్ల పెంపకం స్కీమును అమలుపరచుటకు అమెరికా వారు యిచ్చిన డబ్బు ఎంత? రెండు సంవత్సరాల క్రిందట బెంగుళూరు నుంచి one day chicken లకు ఆంధ్ర రాష్ట్రానికి తేవడానికి ప్రయత్నిస్తే, అవి బొంబాయి వరకు వచ్చింది. ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే సరికి అవి చనిపోయినవి. అందుచే ఈ కోళ్ల స్కీము శుద్ధ అనవసరమని, నా ఉద్దేశ్యం దీనికి వెచ్చించే డబ్బు యితర గ్రామ స్కీములకు వెచ్చించుటకు శ్రేయస్కరమని నా ఉద్దేశ్యం. కేంద్ర ప్రభుత్వంలో కూడ న్యూట్రిషన్ నిపుణులు ఉన్నారు. వారి సలహాలతో ఈ కోళ్ళ పెంప కాన్ని అభివృద్ధి చేసుకొనవచ్చునని నా అభిప్రాయం.

1928 లో రాయల్ కమిటీ మనదేశానికివచ్చి పశుసంపదను ఎట్లా అభివృద్ధి చేయాలో, కొన్ని సూచనలు చేసినది. 7 కోట్ల వరకు పశుసంపదను పెంచాలని వారన్నారు. కాని ప్రస్తుత దేశంలో ఉన్న వాతావరణం, ఈ పశుసంపద పెంపుదలకు అనుగుణంగాలేదు. ఆ రాయల్ కమిటీవారు ప్రతి 25 వేల పశువు లకు ఒక ఆసుపత్రి ఉండాలని సూచించారు. అలా లేకపోతే పశుసంపద అభివృద్ధికాదని వారన్నారు. 1961-62 సంవత్సరం బడ్జెటుపై మాట్లాడుతూ, మన ప్రధానమంత్రిగారు ప్రతి 10 వేల పశువులకు ఒక ఆసుపత్రి ఉండాలని సెలవిచ్చారు. ఇప్పుడు ఎన్ని ఆసుపత్రులు ఉన్నవో ప్రభుత్వంవారు ఇచ్చిన స్టేటుమెంటు 108 పేజీలో ఉన్నది. శ్రీకాకుళం జిల్లాలో 6; విశాఖపట్టణం జిల్లాలో 22; తూర్పుగోదావరిజిల్లాలో 25; పశ్చిమగోదావరి జిల్లాలో 6; కృష్ణాలో 13; గుంటూరు జిల్లాలో 10, నెల్లూరు జిల్లాలో 21; కర్నూలు జిల్లాలో 6; విజన్స్ప్రాంతానికి అంతకు 3; మెదకుజిల్లాలో 44; నిజామా బాదుజిల్లాలో 40, మహబూబ్‌నగర్ జిల్లాలో 30 ఆసుపత్రులు ఉన్నవి. మహ బూబ్‌నగరం, మెదకు, నిజామాబాదులలో ఎక్కువగానే ఉన్నవి. అందుకు [illegible] కాని ఇంతకన్న పశుసంపద ఎక్కువ ఉన్నచోట్ల పశ్చిమగోదావరి [illegible] ప్రాంతాలలో తక్కువ ఆసుపత్రులు ఉండడంవల్ల పశుసంపద ఎలా వృద్ధి అవుతుందని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇప్పుడు ఉన్న డిస్పెన్సరీలు

మైనరు డిస్పెన్సరీలు, ట్రావెలింగు స్క్వాడ్లు, ఫస్టు ఎయిడ్ సెంటర్లు తగినంతగా లేవు. వీటిని అభివృద్ధిచేసుకోవాలి. వెటర్నరీ కాలేజీలను ఇంకా ఎక్కువగా పెట్టుకోవాలి. కనీసం తాలూకాకు ఒక ఆసుపత్రి; ఫిర్కాకు ఒక డిస్పెన్సరీ ఉండాలని నా మనవి. సంజీవయ్యగారి ప్రభుత్వం, తలపెట్టిన పేరకైన ఈ అభివృద్ధిని సాధించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వెటరినరీ కాలేజీలు రాష్ట్రం మొత్తంమీద రెండే రెండు ఉన్నవి. ఒకటి హైద్రాబాదులో రెండవది తిరుపతిలోను ఉన్నవి. అందులో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యను పెంచవలసిన అవసరం ఎంతయిన ఉన్నది. అలాగే వెటర్నరీ కాలేజీలు హైదరాబాదులో ఒకటి, విశాఖపట్టణంలో ఒకటిమాత్రమే ఉన్నవి అందులోకూడ విద్యార్థులసంఖ్యను పెంచడానికి ప్రయత్నంచేయాలి. ముఖ్యంగా అంటు వ్యాధులు పశువులకు రాకుండా చూడాలంటే తాలూకాకు ఒక వెటర్నరీ ఆసుపత్రి అయిన ఉండకపోతే, మనం న్యాయంచేసిన వారంకాము. ఒక్కొక్క సీజనులో ఒక్కొక్క వ్యాధి వస్తూంటుంది. సంవత్సరం క్రిందట గుర్రపు వ్యాధి వస్తే దానిని ఎదుర్కొనడానికి మన ప్రభుత్వం 300 మందికి కాంపౌండింగు శిక్షణ యిచ్చి, ఆవ్యాధిని ఎదుర్కొన్నది. కాని ఆపని అయిపోయిన వెంటనే వారందరికి ఉద్వాసన చెప్పడం జరిగింది. అలాగాక emergency ని ఎదుర్కొనుటకు, ప్రత్యేక సిబ్బందిని ఉంచుట మంచిదని నా ఉద్దేశ్యం. ఒక ఖచ్చితమైన కార్యక్రమాన్ని వేసుకొని, దానిప్రకారం V. B.Sc., కాలేజీలను అభివృద్ధి పరచాలని, అందులో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మరొకసారి ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ కాలేజీలో విద్యార్థులను చేర్చుకొనేటప్పుడు, ఇంటర్ విద్యార్థులకు ఒక సంవత్సరం, కన్సెషన్ యిస్తామన్నారు. ఉద్యోగము గ్యారంటి అన్నారు. డిప్లొమా యిస్తామన్నారు. స్కూలు ఫైనలు చదువుకొన్నవారు పోయినా ఇంటర్మిడియెట్ చదువుకున్న వారితోపాటు జతపరచి వేసిశారు. ఇంటర్ చదువుకొని యీ course చదివినవారికి డిప్లొమా యివ్వలేదు. ఉద్యోగం యివ్వలేదు. అంటే కొద్దో గొప్పో ట్రైనింగు పొందినవారికి మన పశుపోషణ నిమిత్తం ఉపయోగించుకోవాలనే కాంక్ష, దృష్టి మన ప్రభుత్వమునకు ఉన్నట్లు లేదు. పోతే ఈ రిపోర్టులో (బడ్జెటులో) స్కూళ్ల సంఖ్య పెంచామని చెప్పారు. కాని మన విద్యార్థులకు కావలసిన లేబరేటరీలు సైంటిఫిక్ అపరేటస్, మరియు పుస్తకాలు లేవు. సరియైన, మంచి విజ్ఞానంగల ఉపాధ్యాయులు కూడా లేరు. ఏదో ఆకాలేజీలో చదివిన వారిని, శిక్షణ కాని వారిని, యీ స్కూళ్ళలో ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. ఈ స్కూళ్ల సంఖ్య పెంచినందుకు చాలా సంతోషమేగాని scientific lines లో విద్యార్థులకు పాఠ్య అంశాలు బోధించాలి. అలాగే colleges లో విద్యయొక్క quality కూడా పెరగాలి. ముఖ్యంగా యీ colleges కు యిచ్చే గ్రాంటులు చాలవు. వాటిని పెంచాలని కోరుతున్నాను. ఆవిధంగా పెంచి మన కళాశాలలను అభివృద్ధిపరచి scientific lines లో develop చేస్తే ఏ అమెరికానుంచో యీ Nutritions experts తదితరములను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి రాదని జాతీయ దృష్టితో మనవిచేస్తున్నాను.

Fisheries department వుంది. ఈ డిపార్టుమెంటును గురించి నేను అను కొన్న కొన్ని విషయాలు దాపరికం లేకుండా చెప్పుతున్నాను. నేను ఈ Assembly కు రావడం యిదే మొదటిసారి. మాకు యివ్వబడిన యీ Jugglary of figures ను చూస్తే, అందులోని ఏ ఒక్క item కూడా నిజంగా Fisheries ను develop చేయడానికి ఉపయోగపడుతున్నదని నేను భావించలేదు. Researeh కోసము, practicals కోసం కేటాయించబడిన మొత్తాలు చూస్తే అసలు మొత్తం డిమాండులో 2 వంతులు ఆపద్దు క్రిందే అయిపోతున్నది. నేను తమకు మనవిచేసింది అర్థం కావాలంటే అసలు ఒక ప్లాను అంటూవుందా? వుంటే ఎన్ని experiments చేశారు? ఎన్ని Research, institutes start చేశారు. అసలు యీ పద్దులోని 150 కోట్ల రూపాయలు experiments పైనే ఖర్చు పెట్టుతున్నామనే అర్థం చేసుకోవచ్చును. మొన్ననే శ్రీ నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి వర్యులు అనంతపురం జిల్లాలో కూడా 6 Fisheries ను start చేసినట్లు చెప్పారు. మహాశయా—ఆ జిల్లాలో సంవత్సరానికి 4 మాసాలు కంటె నీరు ఉండదు. Spring wells Boring wells లో నుంచినీరు యీ Fisheries ను పెట్టితేగాని వాటిలోని చేపలు బ్రతుకవు మొత్తం బడ్జటు 188 కోట్ల రూపాయల 87 లక్షలలో యీ Fisheries కు కేటాయించిన మొత్తం 26 లక్షల 44 వేలు మాత్రమే. ఈ మొత్తం plan total క్రింద చూపబడినది. non plan total క్రింద 11 లక్షల 48 వేల 477 చూపబడినది. వెరశి మొత్తము 37 లక్షల 93 వేలపై చిల్లరగాని ఈ మొత్తంపై వచ్చే రాబడిఎంత అంటే 6 లక్షల 53 వేలు మాత్రమే. నష్టం కొంచెము మించుమించుగా 31 లక్షలు అని మనకు అర్థం అవుతుంది 37 లక్షల investment చేస్తే, 31 లక్షల నష్టం వస్తోంది అంటె ఇది దూర దృష్టితో వేసిన plan కాదని తెలుస్తుంది. చేపల మీద ఆధారపడి బ్రతికే వారి సంఖ్య 10 లక్షలు. దానిని పాక్షిక వృత్తిగా చేసుకొని జీవించే వారి సంఖ్య దీనికి రెండు రెట్లు వుంటుంది. వీరంతా బీదవారే. వీరంతా fishermen co-operative socetıes లో register చేసుకున్నారు. రాను, రాను వారికి ఒక్క దమ్మిడి కూడా చేరినపాపానపోలేదు. ఈ విషయం శ్రద్ధతో ఆలోచించి వారికి తగురీతిని సహాయం చేయవలసిన అవసరం ఎంతైన వున్నది. ఇక Deep water fishing విషయం చూద్దాము. దీనిని క్రొత్తగా ప్రవేశపెట్టి వారు. చాలా సంతోషం. ఇది లాభదాయకంగా కూడావుంది. పెద్ద పెద్ద చేపలు చౌకగా దొరుకుతున్నాయి. ఇంక మనవరకు యీ supply రాలేదు. Vans లేక అనుకుంటాను ఈ Deep water fishing కావలసిన మరబోట్లు మన రాష్ట్రానికి ఉన్నాయా అంటే లేదనేచెప్పాలి. దేశం మొత్తంమీద మొదటి పంచవర్ష ప్రణాళికలో 650 మరబోట్లకు sanction వుంది. 2వ పంచవర్ష ప్రణాళికలో 850 కు sanction వుంది. గాని మన ఆంధ్ర రాష్ట్రానికి ఇప్పుడు రెండవ ప్రణాళికలో యిచ్చిన బోట్ల సంఖ్య 30 మాత్రం మనకు ఎంతో తీర ప్రాంతంవుంది. చాలాలోతుకు వెళ్ళి చేపలు పట్టడానికి చాలా అవకాశా లున్నాయి. గాని మరబోట్లుతేవు. మూడవ పంచవర్ష ప్రణాళికలో దేశం మొత్తంమ్మీద 4 వేల మరబోట్లకు sanction వుంది. కాని వాటిలో మన

రాష్ట్రానికి వచ్చేది 200 మాత్రమే మన అవసరాలను మన ప్రభుత్వం తీర్చగలుగుతున్నదా ఆలోచించవలసిందిగా మంత్రిగారిని నేను కోరుతున్నాను. గనుక నాసూచన ఏమంటే దేశంమొత్తం మీద 4 వేల మరబోట్లకు sanction వుంది. కాబట్టి మన రాష్ట్రానికి కనీసం 400 బోట్లు అయినా తెప్పించుకొనడం చాలా మంచిది. అవయినా వచ్చే సంవత్సరానికి వాయిదావేయకుండా మూడవ ప్రణాళిక ఆరంభంలోనే అనగా యీ డిసెంబరు నెలాఖరు సరికి తెప్పించుకుంటే, లోతునీటి వే (Deep water fishing) యించుమించుగా యీ నవంబరులోనే ఆరంభం అవుతుంది. కాబట్టి మనకు చాలా ఉపయోగకరంగా వుంటుంది. రెండవ విషయం silk వలలు నైలాన్ వలలు అని అనేక రకాల వలలువున్నాయి. Silk thread వలలు చాలా ఉపయోగకరముగా వుంటాయని అందరికి తెలుసును. దానికి మంత్రివర్యులు "మేము 17 వేల చిల్లర పౌన్లు thread సేకరించడానికి plan వేశామని చెప్పారు. అందుచేత వారిని నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. షుమారుగా 10 లక్షల మంది యీ వృత్తిపై ఆధారపడి మరొక 20 లక్షల మంది దీనిపై side వృత్తిగా చేసుకొని జీవిస్తున్నారు. మన ఆంధ్ర ప్రదేశానికి మొదటి రెండు పంచవర్ష ప్రణాళి లోను మూడవ ప్రణాళికలోను కలిపి 10 వేల పౌన్లు యిస్తే అది ఏ మాత్రంసరిపోదని మనవిచేస్తున్నాను. మామూలు వలలుకన్న Silk thread తో చేసినవలలుగాని Twine తో చేసిన వలలుగాని మనకుచాలా ఉపయోగకరముగావుంటవి మనము కోళ్లకు కొక్కెళ్లకు ఖర్చుపెట్టేకంటే యీ డబ్బుతో యీవలలను హెచ్చుగా కొంటే చాలా ప్రయోజనం వుంటుంది. ఈ విషయాన్ని కూడా ఆలోచించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. Fisherman కు యిళ్ల వసతి గురించి చెప్పాలిఅని అనుకుంటున్నాను. ఈ Fisherman ఏ స్థలాల్లో ఇండ్లు వేసుకున్న అప్పటినుండి వారిని ఖాళీ చేయించుతున్నారు. ఈ విషయంకూడా ఆలోచించమని కోరుతున్నాను. ఏది ఎలాగున్నా Boat లు కొనడానికి, వలలు కొనడానికి యీ Fishermen Co-operative Societies కు హెచ్చుగా పెట్టుబడులు యివ్వాలి. అసలు వలలకు రేట్లు పెంచేశారు. నూలు వలలు, పట్టు వలలు 1-12-0 మొ॥కొని 10-8-0 వరకు ఖరీదువుంది. ఈ Fisherman కడు బీదవారుఅని ప్రభుత్వంవారు గుర్తించారు కాబట్టి, వారిపై వేసేపన్నులు కూడా నామమాత్రంగా వుండాలని మాత్రం కోరుతున్నాను. ఇకపోతే తమ దృష్టికి కొన్ని స్థానిక విషయాలు తీసుకరావలసిన అవసరం వుంది. చెరువులను పంచాయతీవారు తీసుకొని ప్రతి సంవత్సరం పాట వేస్తున్నారు. వర్షాకాలములో పిల్లలను తెచ్చి పెంచాలంటే September, August నాటికి గాని మనకు దొరకవు. తీరా June 15 తేదీ వరకు చెరువు మళ్లీ కట్టేయబడుతుంది. అందుకని మొత్తం పట్టేస్తున్నారు. అందుచేత చేపల అభివృద్ధికి ఆటంకము ఏర్పడింది. అట్లుగాక కనీసం అయిదు సంవత్సరముల కొకసారి పాటవుంటే, ఆ అయిదు సంవత్సరములు పిల్లలను పెంచుతూవుంటే, బాగా పెరిగిన వాటిని పట్టుకుంటుటూరు, అమ్ముకుంటారు. అప్పుడు పరిశ్రమ బాగా అభివృద్ధి అవుతుంది. అయిదు సంవత్సరాలు సాధ్యం కాకపోతే కనీసం మూడు సంవత్సరాలకంటే తక్కువ వుండినట్లు ఒక జి. ఓ. ప్రభుత్వము పంపి

అమలు అగునట్లు చూడవలెనని కోరుతున్నాను. మా జిల్లాలో చేపలు పట్టుకోడానికి Licensed area, non Licensed area అని వుంది. Licensed area లో చేపలు పట్టుకోడానికి Fisheries Department వారు License ఇస్తారు ఏ కాలువలో అయితే చేపలు పట్టుకోడానికి license ఇవ్వబడింటో, ఆ కాలువ చేపల కొరకు కొనబడిందని, అందుకని అక్కడ చేపలు పట్టుకోడానికి వీలులేదని పంచాయతీవారు అంటున్నారు. గ్రామానికి వారే పెద్ద కాబట్టి పట్టుకోనివ్వడం లేదు. నీరవాసరం Fisheries Department license ఇచ్చి area లో వుంది. గత ఆరు మాసాల నుండి దానిపై License పొందిన వారికి మరి పంచాయతీ బోర్డు అధికారులకు తగాదా జరుగుతూ వుండడం గురించి Department వారు కలుగచేసుకున్నారు. కాని మధ్యవర్తిత్వంగా మాత్రమే తీర్పు అయింది కాని Rules ప్రకారం ఏమీ జరగలేదు. అందుచేత ఏ area కైతే చేపలు పట్టుకోడానికి License ఇవ్వబడుతుందో ఆ ప్రాంతములో పంచాయతీలకు అధికారం లేకుండా చేయకపోతే, చేపలు పట్టుకోవడమే వృత్తిగా గలవారు చాలా బాధ పడుతారు కాబట్టి మంత్రి వర్యులు కలుగజేసుకొని ఇటువంటి ill practice ను తొలగించాలని కోరుతున్నాను. కొల్లేరునుండి ఏలూరు వరకు పోవడానికి ఇవ్వబడిన Van ఒక్కటే. దానిలో మంచు గడ్డ, ఊరు ఏర్పాట్లు అన్ని చేయబడ్డాయి. కాని అది వెళ్లేరోడ్డుచూస్తే మాత్రం మోకాలులోతు దిగబడుతుంది ఇంకొక Van supply చేయాలని కోరుతున్నాను. లేదా ఆ రోడ్డు అయినా బాగు చేయించాలి. ఆ రెంటిలో ఏది చేయకపోతే fish supply కై ఇప్పుడున్న Van ఉపయోగం లేకుండా పోతుంది. అదే విధంగా పాల కొల్లుకు సంబంధించికూడా Vans ను పెంచవలసిన అవసరముంది. ఇక పోతే Forest Department లోకి వద్దాము. దేశములో వర్షాలు కావాలన్నా, భూమి సారవంతంగా వుండాలన్నా, నదులలోకి నీరు సక్రమంగా రావాలన్నా, అడవులు ఉండడం ఎంతైనా అవసరం—దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు Central Government చెప్పిన ప్రకారం దేశానికి ఎంత వంతు అయినా forest area ఉండాలన్న విషయం నిజమే. మనకు వున్న forest లో నుండి, గత సంవత్సర లెక్కలనుబట్టిచూస్తే 1958 సంవత్సరంనుండి ప్రతి సంవత్సరం తగ్గుతూ నిరుడికే 33 లక్షల ఎకరాల forest తగ్గింది. లెక్కలు లేవు కాబట్టి ఈ సంవత్సరం తగ్గిందో లేదో నేను చెప్పలేను—కాని అవసరానికి అనుగుణముగా పెరగడం లేదనేది సత్యం. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకాలో ఉప్పుటేరు Reserve forest వుంది దానిలో Block No 4 లో సరిగా 5080 ఎకరాలు వున్నవి. కాని ఇప్పుడు అడవి తక్కువ అయింది. జరిగింది ఏమిటి? [illegible] మంది రాజకీయ బాధితులకు మనిషి ఒక్కంటికి అయిదు ఎకరాలచొప్పున [illegible] వున్న భూమిని అంతా ఇచ్చివేశారు. ఇంకా 900 ఎకరాలు కాలువల కొరకని వుంచారు. ఇక పోతే రమారమి 1000 ఎకరాలు వుంది. అందులో [illegible] చేమ, తేమ, అంతా షర్ర. ఘోరపాటువ చెట్టు మొలిచినా మోకాలుకంటే [illegible] పెరగదు. ఈ రాజకీయ బాధితులకు భూములు యివ్వడంవల్ల, ఎప్పు [illegible] తీసివేయ కల్పించిన పరిస్థితి ఏర్పడిందో, అక్కడ రొయ్యల

పుట్టు లేకుండాపోయింది. చేపలు పట్టుకునేవారి వృత్తి దెబ్బతిన్నది. మిగతా వున్న భూమి మాకిమ్మని వారడిగితే, Revenue Department వారు మాత్రం ఒప్పుకుని, అలాచేస్తే బాగుంటుందని Forest Department వారిని కోరారు— దానిలో చెత్త చెదారం చాలా వుంది. ఎకరాకు 50 రూపాయలు Revenue Department వారు ఇస్తేనేగాని ఇవ్వమని Forest Department వారు అంటున్నారు — దానిలో సరుకేలేదు — ఉన్నప్పటికి అది పట్టుకెళ్లాలంటే Transport సౌకర్యాలు లేవు — మరి ఈ Revenue Department వారికి, ప్రభుత్వానికి ఇవ్వాలని చెప్పు ఉన్నప్పటికి Forest Department వారు—వారి కోరిక ఏముందో ఏమో నాకు తెలియదుగాని-మాత్రం ఇవ్వడంలేదు. పేదవారికి కష్టపెట్టడం దేనికి, మనిషి ఒక్కంటికి 2½ ఎకరాల చొప్పున ఇచ్చి, మీరు చెప్పిన value ప్రకారం ఐతే ఎకరాకు 50 రూపాయల చొప్పున, ఆ ఖరీదును అయిదు సంవత్సరాలలో ఆ పేదవారి నుండి వసూలు చేసుకోండి అని చెప్పినగాని, ఈ ప్రభుత్వం వారు వినడం లేదు. ఎక్కడైతే forest కు అనువుగా వుండదో, అటువంటి భూమిని ఇవ్వమన్నా ఇవ్వడం లేదు. ఇటువంటి భూమి బాపట్ల, చీరాల చుట్టు ప్రక్కల అయిదు వేల ఎకరాలు వుంది. అందులోనుండి 500 ఎకరాలు రాజకీయ బాధితులకు యిచ్చారు. ఇంకా 500 ఎకరాలు ఇతరులకు యిచ్చారు. ఇక్కడ చెట్టు చేమ ఏమి లేదు. ఈ మధ్య మాత్రం కొంత ప్రాంతంలో సర్వే చెట్లు పెట్టారు. పై భూమి పోను, మిగతా భూమిని అవసరమైతే ఎకరాకు 50, 60 రూపాయల చొప్పున ఖరీదు కట్టుకొని అయిదారు సంవత్సరాలలో తీర్చే పద్ధతిన, కైస్తులు ఇమ్మంటున్నారు. వారు Societies పెట్టుకొని, వాటి ద్వారా ఇమ్మంటున్నారు. కాని Department వారు ఇవ్వడం లేదు. ఇంకో విషయం కృష్ణా జిల్లాలోని నూజివీడు తాలూకాలో మొట్ట మొదట de-forest చేశారు. పేదలు కొన్ని సంవత్సరముల నుండి అక్కడ దున్నుకుంటున్నారు. మరి ఇప్పుడేమో Reserve forest గా మార్చాము లెమ్మంటున్నారు. అలాగే కలవలపూడి, భీమవరం తాలూకా అక్కడ 1200 ఎకరాలు వుంది. దానివల్ల ప్రభుత్వానికి వచ్చే ఫలసహాయం దమ్మిడి కూడా లేదు. ఒక చిన్న విషయం మరచిపోయాను. భీమవరం తాలూకాలో 2200 ఎకరాలకు, బాపట్లలో వున్న 4 వేల ఎకరాలకు ఇప్పుడు పంటకాలువలు వచ్చాయి; మురుగు కాలువలు వచ్చాయి—నాగలికట్టి దున్నితే ఎకరాకు 12 బస్తాలనుండి 18 బస్తాల వరకు పండుతుంది అనడంలో సందేహంలేదు. కాని ఆ భూములు forest కు పనికిరావు. ప్రభుత్వానికి ఏమిరాదు. ఎక్కడైతే forest కు రాబడి తక్కువ వున్నదో, మరి వ్యవసాయానికి అనుకూలంగా వున్నదో, అక్కడ de-forest చేసి వ్యవసాయానికి ఇవ్వడంద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, దేశంలో పంట ఎక్కువ అవుతుంది, కాబట్టి ఆ విధంగా చేయవలయునని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఇంకొక విచిత్రమైన విషయం ఉన్నది. పశ్చిమగోదావరి జిల్లాలో, ఏలూరి తాలూకాలో పెదవేగి అనే గ్రామం ఉన్నది. అక్కడ కనీసం 3000 ఎకరాలు forest ఉన్నది. రైతులేమో అది forest గా ఉండాలంటున్నారు. కాని ప్రభుత్వము బాగా వందల ఎకరాలు ఉన్నవారికి పట్టాలు ఇచ్చేశారు.

ఇప్పుడు తీరా ఏమిచేశారంటే, అక్కడ ఆవుల పెంపకం అని feeding farm ఒకటి పెట్టారు. అది 20 ఎకరాలు పెట్టుకొన్నారు. అక్కడ 13 buildings కట్టారు. అక్కడ 8 ఎద్దులు, 189 ఆవులు, 136 ఇంకా ఇతర పశువులు ఉన్నాయని లెక్కలు చూపిస్తున్నారు. దానికి 1700 ఎకరాలు grazing కు అవసరమని వీరి plan లో ఉన్నది. కాని ఆ 1700 ఎకరాలు భాగ్యవంతులకు పట్టాలు ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వము plan కొరకు తీసుకోవాలంటే చేతులు ముడుచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అందుచేత రాజకీయాలకోసం, లేకపోతే భాగ్యవంతులను మన్నించడంకోసం ఈ de-forest చేసేపద్ధతి మానివేసి, ఎక్కడైతే పేదలకు కావలసియుంటుందో అక్కడ వారికొరకు ఇవ్వడమున్నూ, లేక సమిష్టి క్షేత్రాలకు ఇచ్చేవిధంగాను చేయమని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు, అధ్యక్షుల వారికి ధన్యవాదాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ గోపిడి గంగారెడ్డి:— అధ్యక్షా, ఈ మత్స్యశాఖ, మరియు ఈ పశువుల శాఖకు, ఈ అటవీ శాఖకు సంబంధించిన డిమాండును బలపరుస్తూ, వీటి విషయంలో నాకు కలిగినటువంటి విచారాలను తెలియపరుస్తున్నాను. దేశం మొత్తం మీద అడవి ఎంతభాగ ఉంటే అంత అది మానవులకు మేలుగాను, లాభకరంగాను ఉంటుందనే విషయం అందరు స్వీకరించినటువంటి విషయమే. అడవి మొత్తం భూమియొక్క విస్తీర్ణంలో 33 వంతులు ఉండాలనే విషయం అందరు ఒప్పుకొన్నటువంటిదే. కాని నిజానికి లెక్కచూచినట్లయితే, మనదేశంలో ఇది 21 వంతులు మాత్రమే ఉన్నది. ఇంకా 12 వంతులు తక్కువగా ఉన్నదన్నమాట. అయితే, దీనిని ఏవిధంగా ఎక్కడ ఎక్కువచేయాలి అనే సమస్య ఉన్నది. ఇది ఒకచోటనే పెంచవలెనా లేక అంతటా పెంచవలెనా అనేది ఆలోచించవలసియుంటుంది. ఇప్పుడు ఆదిలాబాదు జిల్లాలో నూటికి 50 వంతులు అడవి ఉన్నది. అంటె average కంటె 17 వంతులు అక్కడ ఎక్కువగా ఉన్నదన్నమాట. అటువంటి చోట, ఇప్పుడే ఎక్కువగా ఉంటె, మరీ అక్కడ ఇంకా పెంచడం అనేటటువంటిది సరియైనది కాదు. దానివల్ల లాభము ఉండదు. ఒకే చోట ఎక్కువగా ఉంటె, రాకపోకల సౌకర్యాలు ఉండవు. అందువల్ల, అక్కడికి పోలేని పరిస్థితి ఏర్పడడంచేత, అక్కడ ఉన్నటువంటి కట్టెయొక్క విలువ ఎక్కువ ఉండదు. సేద్యం అయ్యేటటువంటి భూమిని అడవిగా పెట్టకుండా, మరి ఎక్కడనో కొట్టుకుపోయేటటువంటి భూములలో భూమిసారాన్ని కాపాడేటటువంటి భూమిలో ఉండాలనే టటువంటి పద్ధతిలో ఈనాడు ప్రతి జిల్లాలో 33 వంతులు ఉన్నదా లేదా అని లెక్క చూచి ఆ ప్రకారం పెట్టితే చాలా లాభసాటిగా ఉంటుంది. ఆ విధంగా లేకుండా, ఆదిలాబాదులో ఇదివరకే 50 వంతులు అడవి ఉన్నప్పుడు, అక్కడనే plantations వెయ్యాలి అన్నట్లయితే, అక్కడే అభివృద్ధి చేయాలి అన్నట్లయితే, పోనీ అక్కడ రోడ్ల సౌకర్యాలు ఉన్నాయా అనే విషయమైనా చూడవలసియుంటుంది. రోడ్ల సౌకర్యాలు లేనట్లయితే, అక్కడ కట్టె ఉన్నప్పటికి, దాని ధర హెచ్చుగా ఉండకపోతుంది. అక్కడ రోడ్లుసౌకర్యం బాగా ఉంటె, కట్టె విలువకూడా హెచ్చుగా ఉంటుంది.

ఎందువల్లనంటె, కట్టెనుతీసుకువచ్చే సౌకర్యము లేనప్పుడు ఆ కంట్రాక్టర్లు ఆ కట్టెకు ఎక్కువ ధర పెట్టేరు. రాకపోకల సౌకర్యాన్నిబట్టి కట్టెయొక్కధర ఉంటుంది. రోడ్ల సౌకర్యం ఉంటె, దొంగతనాన్నికూడా అరికట్టడానికి వీలవుతుంది. కాని కొందరు అనుకోవచ్చు; రోడ్లసౌకర్యం ఉండడంవల్ల దొంగతనాలుకూడా బాగా జరగడానికి అవకాశ ముంటుంది, ఎందువల్లనంటె, గబగబ కట్టెను లారీలలో వేసుకొని వెళ్ళిపోవచ్చునని. కాని మనకు trunk calls సౌకర్యము ఉన్నటువంటి ఈ కాలములో, అటువంటిది జరగడానికి వీలులేదు. కాని మొత్తము భారత దేశములో గత రెండు పంచవర్ష ప్రణాళికలలో 8 వేలమైళ్లు రోడ్లు వేయడానికి ఏర్పాటు చేసుకొన్నారు. దానినిబట్టి చూస్తే మన ఆంధ్రప్రదేశ్‌లో 450 మైళ్లు వేయడానికి వీలు చేసుకొన్నారు. దాన్నిబట్టిచూస్తే, మనం రోడ్లకొరకు చాలా తక్కువ ఖర్చుపెడుతున్నాము. మరి అడవిలో కట్టెచూస్తె ఎక్కువ ఉన్నది. మరి మూడవ పంచవర్ష ప్రణాళికలో భారతదేశం మొత్తంమీద 16 లక్షల మైళ్లకు వేసుకొన్నప్పుడు, మన ఆంధ్రప్రదేశ్‌లో 192 మైళ్లు రోడ్లు వేయడానికి నిర్ణయం తీసుకోబడింది. ఈ అడవిశాఖనుంచి మనకు ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నప్పటికి, మనంమాత్రం ఆ రోడ్లకొరకు తక్కువగా ఖర్చుపెడుతున్నాము. అందువల్ల రోడ్లకొరకు ఎక్కువ ఖర్చుపెట్టాలని నా అభిప్రాయము. అయితే మొత్తం 10 లక్షల ఎకరాల plantation అన్నిరకాలచోట్ల వేయబడుతాయని దీనిలో ఉన్నది. 31,260 ఎకరాలు ఈ విధంగా plantation చేయాలనేటటువంటిది ఆంధ్రప్రదేశ్‌లో పెట్టినప్పటికిని, నూటికి మూడువంతులుకూడా ఖర్చుపెట్టడం లేదు. ఇప్పుడు వేసినటువంటిదాన్నిబట్టి, ఖర్చు చాలా తక్కువగా పెట్టబడుతున్నది. ఎక్కువగా వాటికొరకు ఖర్చుపెట్టినప్పుడే, ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుందని నేను మనవి చేస్తున్నాను. అయితే ఇప్పుడు ఆంధ్రలో అక్కడక్కడ ఒక watcher అనేటటువంటివాడు ఉన్నాడు. మరి తెలంగాణాలో ఒక చౌకీదారు ఉంటాడు. ఆ చౌకీదారుక్రింద ఎన్నోవందల ఎకరాలు ఉంటాయి. ఆయన ఆ area అంతా చూడలేనటువంటి పరిస్థితి ఉంటుంది — కనుక సరియైన checking లేకుండా, అడవి ఎట్లా నష్టం అయిపోతున్నదో చూడాలి. తెలంగాణాలో ఒక చౌకీదారు ఉంటె, వాడు ఇద్దరు ముగ్గురిని పిల్ల చౌకీదార్లను పెట్టుకొంటాడు. వారు అరక కట్టి ఏదో ధాన్యం వసూలు చేసుకొని ఆ విధంగా నష్టపరచడానికి వాళ్ళకు అవకాశం దొరుకుతున్నది. అడవులలో ఎంతో నష్టం జరుగుతోంది. కంచె పోయి చేను మేసిన విధంగా చౌకీదార్లు, సౌదేదార్లు అంతా చేస్తున్నారు. అడవులలో మేకలు మేప కూడదని చట్టం వున్నది. కాని అడవులలో మేకలు మేపుతున్నారు, అక్కడ రక్షణ ఏవిధముగా ఉన్నదో మనకు తెలియనిదికాదు. ఇప్పుడు ఉన్న ఆర్డరు బాగా అమలు జరిగేట్లు చేయాలి. రైతులకు పనిముట్లకొరకు అడవులనుంచి కట్టె కావలసియున్నది. దుంప, గుంటుక, కొర్రె—అటువంటివి చేసుకొనుటకు కావాలి. గుత్తేదార్లకు ఆజ్ఞ యిచ్చారు. కాని అవి కాగితాలమీదనే ఉన్నవి. ఆ ప్రకారం రైతుకు దొరుకుటలేదు. చౌకీదారు అరకపట్టి తీసుకుంటాడు. ఆ డబ్బు ఖజానా

లోకి రావటంలేదు. స్వంత ఖర్చుకు ఉపయోగించుకొంటాడు. అరకలకు ఇంతకర్ర కావాలి—గ్రామాలవారు వచ్చి ఆ కర్ర తీసుకుపోవచ్చునని ప్రబంధము చేయించి అది అమలులోకి తేవాలి. కోప్ గార్డ్స్ పద్ధతి తెలంగాణాలోకూడ తెచ్చి వారిచేత చేయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మత్స్యశాఖ గురించి ఆదిలాబాదు జిల్లాలో రు. 47,900 స్టాఫ్ కొరకు ఖర్చు చేస్తున్నారు. అది లాభసాటిగా లేదు. చిన్నచేపలు పెంచటానికి చెరువులలో వేస్తున్నారు. గుత్తేదార్లను నియమించి ఇన్ని వేల చేపలు వేశారని కాగితాలమీద వ్రాసి డబ్బు తీసుకొంటున్నారు. చేపలు ఉత్తరకార్తెలో దిగుతాయి; ఆరుద్ర కార్తెలో ఎక్కుతాయి. చేపలన్నీ స్వయముగా ప్రకృతి రూపములో ఆరుద్ర కార్తెలో వర్షాలుపడినప్పుడు చెరువులలో నీరు పోయేప్పటికి ఎక్కి, ఉత్తరకార్తెలో దిగిపోయి నదులలోకి సముద్రంలోకి పోతాయి. ఇది అరికట్టారా? మత్స్యశాఖకు సంబంధించినవారు నిర్మల్ కు వచ్చారు. ఆచెర్వులో ఇన్ని వేల చేపలు వేశామన్నారు. అయితే చెరువులో ఎన్ని పెద్ద చేపలు ఉన్నవో ఏమీ లెక్కలేదు. చిన్న చేపను పెద్ద చేప మింగుతుంటి. పెద్దపెద్ద చెరువులలో పెద్ద చేపలు మింగగా, నూటికి ఎంత శాతం మిగిలినవి అనేదానికి లెక్క ఏమీలేదు. ఇది లెక్కలేని తనం అని అర్థం అవుతోంది. దీనికి ఇంత స్టాఫ్ ను పెంచి ఈ విధంగా పోషించ టం ఎంత లాభదాయకమో తెలియుటలేదు. పూర్వం చెరువులు వేలం వేసి చేపలనుపట్టి పెట్టేవారు. ఇప్పుడు జిల్లావారీగా లెక్క తీస్తే లాభంరావటంలేదు.

సహకార సంఘాలు, గంగాపుత్ర సంఘాలని పెట్టుకొన్నారు. కాని వారు చేపలు పట్టుకొనుటకు మూడు సంవత్సరముల వాల్యుయేషన్ పద్ధతిలో యిచ్చుట అనేది కనపడుటలేదు. ఆంధ్రలో మూడు సంవత్సరముల వాల్యుయేషన్ పద్ధతిపైన వారికి యిస్తున్నారు. తెలంగాణాలో కూడ అదే పద్ధతిపైన యివ్వాలి.

టెంపరరీ చైర్మన్:—టైమ్ అయిపోయినది. ఎక్కువ తీసుకొన్నారు.

శ్రీ గంగారెడ్డి గంగారెడ్డి:—ధన్యవాదాలు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):— అధ్యక్షా, నేను ప్రత్యేకంగా ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. రెండు మూడేండ్ల క్రిందట, మూడవ ప్లాను ఆరంభం కాకపూర్వం, ఒక Coffee Scheme evolve చేశాము. అస్సాం, ఒరిస్సా ప్రాంతాలతోబాటు, ఆంధ్ర దేశంలోని ఏజన్సీ ప్రాంతాలలో విరివిరిగా కాఫీ పెంచటానికి, report చేయటానికి అవకాశం ఉన్నది. సెంట్రల్ గవర్నమెంటు కాఫీ ఎగుమతి చేయాలని గట్టిగా చెబుతూండే వారు. ఇండియాలో తయారయ్యే కాఫీకి plantion A Coffe washed Coffee అంటారు. చాల రుచికరమైనది. లండన్ మార్కెటుకు, న్యూయార్క్ మార్కెటుకు washed Coffee వెళ్ళితే హెచ్చయిన ఖరీదు వస్తుంది. మనం హెచ్చుగా పంపకపోవటంవల్ల ఇండియానుంచి washed Coffee వెళ్ళినా

ఇండియా పేరు లేకుండ తీసుకుపోయి మిగిలిన రకం కాఫీలు సువాసన యివ్వటానికి, రుచికి, కలిపి అమ్ముతున్నారు. ఇండియాదేశంనుంచి కాఫీ ఎగుమతి ఎక్కువగా కావాలని విదేశాలనుంచి వచ్చిన కాఫీ వర్తకులు చెప్పారు. మనం కాఫీ బాగా పెంచాలి. ఇప్పుడున్న కాఫీ పెంపకం చాలదు. ఆ కారణంవల్ల సువాసనలేని కాఫీ చింత పిక్కల, ఈత పిక్క గింజల కాఫీ దొరుకుతున్నది. Inferior variety robusta దొరుకుతోంది, ఇది సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తెచ్చాము. భారత దేశంలో కాఫీ పంటకు తగిన భూమి ఉన్నది. వర్షము వున్నది. Climate ఉన్నది. ఒరిస్సాలో అస్సాములో ఉన్నది. విదేశాలకు తగినంత సరుకు ఎగుమతి చేసినట్లయితే foreign exchange ఆరేడు కోట్ల రూపాయలు మనం సంపాదించే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో మూడవ ప్లాను ఆరంభం కాకపూర్వమే Coffee Scheme, Planning Commission working group లో కూర్చొని plan evolve చేశాము. ఇప్పుడున్న మంత్రిగారే ఆరోజుల్లో కూడ మంత్రిగా ఉన్నారు. కొంతవరకు ముందుకు తీసుకువెళ్లటానికి యత్నం చేశారు. అయితే మన బడ్జెట్‌లో ఇందుకు ఏమీ ప్రొవిజన్‌లేదు. బడ్జెట్‌ను ఇండక్స్‌తో అచ్చువేయటం అన్న మామూలు, యీ గవర్నమెంట్ తప్పించేయటంవల్ల ఎక్కడ ఏమి ఉంటున్నదో తెలుసుకోవటం కష్టంగా ఉన్నది. ఈ బడ్జెట్‌లో ఎక్కడయినా యీ కాఫీస్కీము ఉన్నదేమోనని నేను నాలుగైదు రోజులనుండి వెతుకుతుంటే నాకు ఎక్కడా కనుపించలేదు. మంత్రిగారిని అడిగితే—ఆ కాఫీస్కీము వదిలి పెట్టిన మోస్తరుగా కనుపిస్తున్నదని వారన్నారు, అది చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. మన గవర్నమెంట్ తిరిగి యీ కాఫీస్కీము కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి. మనకు బాగా మంచి కాఫీ పెంచటానికి వీలైనటువంటి స్థలం ఏజన్సీ ప్రాంతంలో రెండులక్షల ఎకరాలు ఉంది. అయితే ఆ రెండులక్షల ఎకరాల్లో కాఫీతోటలు పెంచటానికి చాలా డబ్బు అవుతుంది. మనకు కేంద్రప్రభుత్వం 22 కోట్లు ఇస్తే—30 వేల ఎకరాలలో ఐదేళ్లు కాఫీ వేసినట్లయితే—ఆరవ సంవత్సరం, ఏడవ సంవత్సరంనుండి దాంట్లో దిగుబడివచ్చి 13 సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన 22 కోట్లు చెల్లించేదానికి వీలైనటువంటి స్కీము అది. తర్వాత—ప్రతి సంవత్సరం ఆంధ్రదేశానికి ఆరేడుకోట్లు రూపాయలు రాబడివచ్చే స్కీము అది. ఆ స్కీము లోగడ అప్పటి ప్లానులో వేయబడింది. గవర్నమెంట్ అప్పుడు వెంటనే తొందరపడినట్లయితే, ఆ స్కీము యీ మూడవ ప్లానులో తప్పకుండా చేర్చబడటానికి అవకాశం ఉండేది. ఇప్పుడు అస్సాం గవర్నమెంటో, ఒరిస్సా గవర్నమెంటో దీని లాభం పొందుతున్నారేమో నాకు తెలియదుగాని ఆంధ్రదేశములో యీ స్కీము రాకపోవటమనేది మనకు లాభదాయకమైనదికాదు. ఈ కాఫీ పండించే ప్రాంతాలు ఇతర పంటలు పండించటానికి వీలైన ప్రాంతాలు కావు. ముఖ్యంగా ఏజన్సీప్రాంతంలో గవర్నమెంట్ తాలుకు చాలా హెచ్చుఅయిన అటవీప్రదేశం ఉన్నది. అది కాఫీతోటలకు చాలా అనువైన ప్రదేశము. అక్కడ తగినటువంటి ఉన్నతము ఉన్నది; తగిన వర్షము ఉన్నది; తగినటువంటి ఫర్టిలిటీ ఉన్నది. అక్కడ సాయిల్‌యొక్క కెమికల్ కాంపోజిషన్ కాఫీ పెంచటానికి వీలైనటువంటిది. ఈ స్కీముయొక్క

వివరాలు మంత్రిగారికి ఇదివరలోనే బాగా అవగాహన అయి ఉన్నవి కాబట్టి దీని తగినటువంటి యత్నం చేయవలెనని మనవి చేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రిందట మనరాష్ట్రంలో 30 వేల ఎకరాలలో కాఫీతోటలు పెంచటానికిగాను కాఫీబోర్డు నుండి ఒక రీసర్చి ఆఫీసర్‌ను మనప్రభుత్వం కాలోనిసేషన్ కు ఇచ్చినట్లు నేను విన్నాను. బహుశా ఇప్పుడు ఆయన ఉన్నాడనే అనుకొంటున్నాను. ఉన్నట్లయితే, వారిద్వార యీ స్కీము బాగా అభివృద్ధి చేయించినట్లయితే మనకు చాలా మంచిది. ఏజన్సీ ప్రాంతంలో (నాలుగు ప్రాంతాలలో) అరకులోయ కొంత, చింతపల్లి ప్రాంతం దగ్గర కొంత, పాడేరు ప్రాంతందగ్గర కొంత, రంపచోడవరం ప్రాంతందగ్గర కొంత—ఈమోస్తరుగా 30 వేల ఎకరాలలో మనం కాఫీతోటలు పెంచుకొన్నట్లయితే ఆరేడుకోట్ల రూపాయల విలువగల కాఫీ పెంచటానికి, ఎగుమతి చేయటానికి, ముఖ్యంగా ఫారిన్ ఎక్స్చేంజ్ ఆరేడుకోట్లు రూపాయలవరకు సంపాదించటానికి అవకాశం ఉంటుంది. ఆరేడుకోట్లు రూపాయిలంటే దాని ప్రాముఖ్యం ఎంతో మనవిచేస్తాను. ఇప్పుడు ఇండియానుండి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్న కాఫీ అంతాకూడ పదెనిమిదికోట్ల రూపాయల విలువ అయినది. ఇప్పుడు మనం యీ స్కీము అమలుజరిపితే ఇప్పుడున్న ఫారిన్ ఎక్స్చేంజి రెండింతలు హెచ్చు చేసినవాళ్లం అవుతాము. మనకు నిరంతరమైన రాబడి వస్తుంది. కాబట్టి మంత్రి గారికి తిరిగి మనవిచేస్తున్నాను. మంత్రిగారు బాగా శ్రద్ధవహించి, ఢిల్లీ వెళ్లి పోట్లాడి అయినాసరే, యీ మూడవప్లాను పీరియడ్‌లో ముఖ్యముగా వర్కింగ్ గ్రూప్ ప్లానువారు ఇచ్చినటువంటి ఎస్టిమేట్స్ ప్రకారంగా మనకు కొంతవరకు డబ్బు రాబడి వచ్చే అవకాశముంది; కాబట్టి మనం కాఫీ ప్లాంటేషన్ అభివృద్ధి చేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఇండియాలో అందరికి కాఫీ అలవాటు అయిపోయింది. ఎవరూ కాఫీ వదలరు. టీ తీసుకొనే అలవాటు ఉన్నటువంటి హైదరాబాద్ ప్రాంతంలోకూడ కాఫీ ఇప్పుడు బాగా అలవాటయినది. కాఫీ బాగా చేసినట్లయితే కాఫీకి ఉన్నటువంటి రుచి టీకి ఎప్పుడూ కూడ లేదు. అందుచేత యీ కాఫీ మనం అభివృద్ధి చేయాలి. "ప్లాంటేషన్ ఎ—కాఫీ" అన్నది వాష్డ్ ప్రాసెస్ కాఫీ. ప్రపంచంలో కాఫీ త్రాగేవారందరూకూడ మంచి రుచికరమైన కాఫీ అని చెప్పేటటువంటి కాఫీ అది. మనది బ్రెజిల్ కాఫీకన్నా మంచిది; కాంగోలో చేస్తున్న కాఫీ కన్నా మంచిది. మన దేశంలో, ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న కాఫీలో నూటికి 3 వంతులు మాత్రమే కాఫీ పెంచుతున్నామనే మాట వాస్తవమే. మనం 20 వేల టన్నులు, 30 వేల టన్నుల యీ ప్లాంటేషన్ ఎ—కాఫీ అన్న దానిని పెంచుతున్నాము. దానిని "ఆరబికా" అంటారు. ఆ కాఫీ మంచి సువాసన కలిగి ఉంటుంది. కాఫీ మనందరికి అలవాటు అయినది. రైతులందరూ కాఫీ లేనిదే పని చేయటం లేదు. బస్సు డ్రయివర్స్ కాఫీ త్రాగనిదే పని చేయరు. షిఫ్ట్ సిస్టమ్స్‌పై పని చేసేవారు కాఫీ త్రాగకుండా పని చేయరు. చదువుకొనే పిల్లలుకూడ తప్పకుండా కాఫీ పుచ్చుకొంటున్నారు. పూర్వం ఉదయం స్నానం చేసి దేవాలయానికి వెళ్లేవారు ఇప్పుడు ఉదయం స్నానం చేసి కాఫీ పుచ్చుకొని-"బాహ్యాభ్యంతరః శుచిః" అన్న మోస్తరుగా లోపలి శరీరం శుచిచేసుకొని

దేవాలయానికి వెడుతున్నారు. ఇండియాలో కాఫీ పెంపుదల హెచ్చు అవటానికి, ఫారిన్ఎక్స్ఛేంజ్ సంపాయించటానికి, ఇంతకన్నా చౌకగా కాఫీ దొరకటానికి అవసరమైన స్కీము ఇది. అదృష్టవశాత్తు—ఆంధ్ర వ్యవహారాలన్నీ బాగా తెలిసిన ఆంధ్రుడే కాఫీబోర్డుకు చైర్మన్‌గా ఉన్నారు. మన మంత్రిగారు చైర్మన్ చాలా హెచ్చు అయిన స్నేహముగలవారు. మన ముఖ్యమంత్రిగారు కాఫీబోర్డు చైర్మన్‌గారు చాలా దగ్గర బంధువులు; స్నేహితులు. ఈ సమయంలో మనము యీ స్కీము తెచ్చుకోక పోయినట్లయితే మరొకప్పుడు తెచ్చుకోవటం చాలా కష్టము అవుతుందని మనవి చేస్తున్నాము. ప్రభుత్వం కొత్తగూడెం ఫ్యాక్టరీకి ఎంత శ్రద్ధ తీసుకోదలచుకొన్నారో అంతకన్నా హెచ్చు శ్రద్ధ యీ కాఫీ స్కీము కొరకు తీసుకొనవలెనని కోరుతున్నాను. మన ప్రభుత్వం, మంత్రులందరూ యీ విషయం ఆలోచించి, సెంట్రల్ గవర్నమెంటు మీద వత్తిడి తీసుకు వచ్చి యీ స్కీము అమలు జరిపే ప్రయత్నము చేయవలసినదని కోరుతున్నాను. అందుకు నేను చేయగలిగింది అంతా చేయటానికి సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సన్యాసినాయుడు (గజపతినగరం) :— అధ్యక్షా, మత్స్య, అటవీశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బడ్జెటు డిమాండ్స్‌ను నేను బలపరుస్తున్నాను. మన రాష్ట్రములో చాలా సముద్రతీరము—కోస్తాప్రాంతము ఉండటమువలన, అనేక మంది మత్స్య పారిశ్రామికులు ఉన్నారు. వారు సముద్రతీరమందలి పల్లెగ్రామాలలో మత్స్య పరిశ్రమ చేస్తున్నారు. ప్రభుత్వం యీ నాడు చేస్తున్న సహాయము, సౌకర్యాలు వారికి అందటం లేదు. పల్లెలలో ఒక పది కుటుంబాలు కలిసి ఒక పెద్దవల తయారు చేసుకొని చేపలు పడుతూ ఉంటారు. ఆ పెద్దవల 2,000 రు. విలువకలిగి ఉంటుంది. ఆ విధమైన వలతో చేపలు పట్టుకొని, జీవనోపాధి కల్పించుకొంటున్నారు. అటువంటివారికి ప్రభుత్వ సహాయం అందటం లేదని చెబుతున్నాను. ఆ పెద్ద వలకు కావలసిన నారతాళ్లుగాని, డబ్బు సహాయంగాని వారికి ఇప్పించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కోస్తా ప్రాంతాలలో లోతు సముద్రములో చేపలు పట్టే వృత్తి నేర్పటానికి ఉద్యమించింది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఒక కేంద్రం నెలకొల్పి, ప్రతి పల్లెనుండి ఒకరిద్దరిని రప్పించి, వారికి తర్ఫీదు ఇచ్చినట్లయితే, వారు తర్ఫీదు పొంది తమ పల్లెలకు వెళ్లి చేపలు పట్టే వృత్తిని ఆ గ్రామంలో ఇతరులకుకూడ నేర్పి, బెస్తవారి కుటుంబపోషణకు సరి అయిన మార్గం చూపించటానికి అవకాశం కలుగుతుందని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం విశాఖపట్నంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆధునిక పద్ధతులలో చేప నూనె తయారు చేయటానికి తగు పద్ధతులు నేర్పటానికి కొన్ని కేంద్రాలు పెట్టి అక్కడ బెస్తవారికి తర్ఫీదు ఇవ్వాలని కోరుతున్నాను. సముద్ర తీరప్రాంతాల్లో ఉండే బెస్తవారికి వైద్య సౌకర్యాలు లేవు. కాకినాడ, విశాఖపట్నం, మచిలీపట్నం ప్రాంతాలలోతప్ప, మిగతాచోట్ల వారు వైద్యసదుపాయాలకై 15, 16 మైళ్లు పోవలసిన అవసరం ఉంది కాబట్టి అటువంటి వారికి వైద్య సదుపాయాలు కల్పించటానికి ప్రభుత్వం సంకల్పించాలి.

నా నియోజకవర్గంలో రాంపల్లి అనే గ్రామంలో పంచాయితీ సమితి ఆధ్వర్యాన health centre ఏర్పాటు చేయడానికి బెస్తవారు వారి స్వంతఆర్జనలో చందాలు యిచ్చి 10 వేల రూపాయలు deposit చేసి, అక్కడ వున్న రైతాంగం సహాయంతో 5 ఎకరాలు భూమి యిచ్చి health centre యిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినారు. ప్రభుత్వంవారు మొట్టమొదట రాంపల్లిలో health centre యివ్వడానికి order issue చేశారు. కొంతకాలం తరువాత దురదృష్టవశాత్తు దానిని మరొక చోటకు మార్చడానికి ఉత్తరువులు జారీ చేసినట్లుగా తెలిసినది. వారు వైద్య సౌకర్యంలేక అనేక యిబ్బందులు పడుతున్నారు. వారుముందుకు వచ్చి కష్టించి సంపాదించిన డబ్బును deposit చేసి, ప్రభుత్వం అడిగినట్లుగా భూమి సేకరించి యిచ్చినప్పుడు వారు కోరిన ప్రకారం ప్రభుత్వంవారు సరైన ఏర్పాటు గావించవలెనని మనవి చేసుకుంటున్నాను. వారు పూర్తిగా అనాగరికత్వంలో ఉన్నారు. వారికి ప్రపంచజ్ఞానం లేదు సముద్రం తప్ప మరొక విషయం తెలియదు. సముద్రం మీదకువెళ్ళి చేపలు వేటాడుకోవడం ముఖ్యమైన వృత్తి. వారి పిల్లలకుకూడ అదే వృత్తి నేర్పి ఆ సముద్రం మీదనే ఆధార పడుతున్నారు. ప్రపంచం గురించి తెలుసుకోడానికి వారికి అవకాశం లేదు. మన ప్రభుత్వం ప్రతి పల్లెలో ముఖ్యంగా సముద్రతీరంలో ఉండే ప్రతి గ్రామంలో ఒక్కొక్క పాఠశాల ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తారని మనవి చేసుకుంటున్నాను. Election సందర్భంలో 10 మంది కలిసి పల్లెప్రాంతాలకు వెళ్ళినప్పుడు గ్రామానికి 2, 3 ఫర్లాంగుల దూరంలో ఉండగానే చూసి ఆ గ్రామంలో ఉన్న మగవాళ్ళంతా యిళ్ళల్లోకి పోయి తలుపులు వేసుకొని దాగొన్నారు. మేము ఓట్లగురించి ప్రతి యింటికివెళ్ళి భోగట్టా చేస్తే మగవారు ఎవరులేరు, సముద్రం మీదకు వెళ్ళిపోయారు అని చెప్పారు. ఇట్లా రెండుమార్లు జరిగింది. మేము తిరిగివచ్చేస్తూ ఒకమనిషిని అక్కడఉంచి భోగట్టా తెలుసుకొని రమ్మనమని చెప్పితిమి. వీరంతా సారాయి త్రాగిన వారిని పట్టుకోడానికి వస్తున్నారని భయంచేత యిళ్ళల్లో దాక్కొన్నారని తెలిసినది. మన ప్రభుత్వం మన్య ప్రాంతాలలో ఉండే గిరిజనులకు మద్యపాన నిషేధం అమలు చేయలేదు. వీళ్ళు సముద్రం మీదకు వెళ్ళేటప్పుడు మద్యపానం ముఖ్యపానంగా తీసుకొని సముద్రంమీద వేటాడుతూ జీవిస్తున్నారు. సముద్ర ప్రాంతంలో ఉండే బెస్తవారికి కూడ గిరిజనులు లాగ మద్యపాన నిషేధం రద్దుచేస్తే బాగాఉంటుందని మనవి చేస్తున్నాను.

అడవులు మన దేశానికి ముఖ్యావసరం. అడవులనుంచి వర్షాలుపడి, నదుల మూలకంగా ఆ ప్రాంతం భూములన్నీ సాగుకు లాయకీ అవుతాయని అందరికీ తెలిసినటువంటి విషయమే. మన ప్రభుత్వం అడవులు పెంచడానికి పూనుకొన్నది. మా ప్రాంతంలోకూడ reserve forest అనుకొన్న దానిలో కొన్నికొన్ని plots తీసి 5, 6 సంవత్సరాల పూర్వం మొక్కలు నాటారు. అది వరకు తుప్పలుకూడ లేనటువంటి ఆ ప్రాంతం నేడుచూస్తే జీడిమామిడి తోట అత్యంత ఏపుగా పెరిగిన చెట్లతో కళకళలాడుతూ ఉన్నది. అడవుల మూలంగా వర్షాలు సంభవించడం నిజమే. మనకు కరువురావడం అలవాటైపోయింది.

అప్పుడు పశుగ్రాసం దొరకక రైతులు యిక్కట్లు పడుతూఉంటారు. అడవులు పెంచిన మాదిరిగానే పశుగ్రాసానికి, అడవులలో కొన్నికొన్ని ప్రాంతాలలో పచ్చిక బయళ్ళు పెంచడానికి అవకాశం కల్పించవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మనకున్న రిజర్వుఫారెస్టునంతా యింకాదట్టంగా చెట్లతోనింపడానికి కొన్నివందల సంవత్సరాలుపడుతుంది. అందువలన ఒక్కొక్క రిజర్వు ఫారెస్టులో పదిహేను, ఇరవై ఎకరాలు తీసుకునిచేస్తున్నారు. మిగతాప్రాంతమంతా తుప్పలతో, దిబ్బలతోవుంటున్నది. అంతేగాక, యీ నాడు మనరిజర్వుఫారెస్టులో గొర్రెలు, మేకలుమొదలైన పశువులు మేపుకొనడానికి అవకాశంలేదు. ఆ అవకాశంలేక పోవడంవలన చాలాయిబ్బందిగావున్నది. గొర్రెలనుండివచ్చేఎరువు భూసారానికి చాలా ఉపయోగపడుతుందనే విషయం మంత్రిగారికితెలుసు. కనుక గొర్రెలు మొదలైనపశువులనుకూడా రిజర్వుఫారెస్టులో మేపుకొనడానికి అవకాశం కల్పించవలసిందిగాకోరుతున్నాను. పచ్చిఆకు ఎరువును, వ్యవసాయపనిముట్లు చేసుకొనడానికి పనికివచ్చేకొయ్యను అడవినుండి తెచ్చుకొనడానికి రైతుకు అవకాశం కల్పించవలసిందిగా నేను ప్రభుత్వాన్నికోరుతున్నాను. అరణ్యాలను పెంచుకొనడంద్వారా ఆయాప్రాంతాలకు మనంవర్షాధారము నేర్పాటుచేసుకొనవచ్చును. నే చేసినసూచనలను ప్రభుత్వం దృష్టిలోపెట్టుకుంటుందని ఆశిస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యం. రామగోపాల్ రెడ్డి (మైదారం):—అధ్యక్షా, మత్స్యశాఖ, అటవీశాఖా మాత్యులుప్రవేశపెట్టిన డిమాండ్లపై నేనుయిప్పుడు మాట్లాడబోతున్నాను. ప్రతి సంవత్సరం మనజనాభా విపరీతంగాపెరిగిపోతున్నదనే విషయం తమకుతెలుసు. గంటకు 570 మందిచొప్పున జనాభాపెరుగుతున్నది. ఈ పరిస్థితిలో ఆహారం అధికంగా ఉత్పత్తి చేసుకొనవలసిన అవసరం ఎంతయినాఉన్నది. వ్యవసాయశాఖా మాత్యులు 1965నాటికల్లా మనదేశం సస్యశ్యామలం అయిపోతుందంటున్నారు. 75 లక్షల టన్నుల నుండి 91 లక్షల టన్నులవరకు ఆహారపదార్థాలఉత్పత్తి పెరగాలన్నారు. బహుశాయిదిసాధ్యం అయితేకావచ్చు. అయితేదాని ప్రకారంఅన్ని ఆహారపదార్థాల ఉత్పత్తికూడ పెరగవలసివుంటుంది. పాలుయింకా ఎక్కువగా సరఫరాచేసుకోవాలి. మాంసాహారంకూడ యింకాఎక్కువగా సరఫరాఅయ్యేట్లుగాచూసుకోనాలి. ఆహారధాన్యాలతో పుష్టికరమైన ఆహారపదార్థాలనుకూడా విరివిగాపెంచుకొనవలసిన అవసరమున్నదని మరొకసారితమద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. లేకపోతే ప్రజలఆరోగ్యస్థితిచెడిపోతుంది. ఈ విషయానికి సంబంధించినేను మనవి జేయదలచుకున్నాను; పాలపరిశ్రమకు సంబంధించి వారొక స్టేట్మెంట్ యిచ్చారు. అయితే అందులోమంచి సూచనలేమీలేవు. డయిరీఫారమ్స్గురించి చెప్పారుతప్ప గ్రామసీమలలో పాడిఅభివృద్ధికావడానికి అనుగుణమైన సూచనలేమీచేయలేదు. ఒక్కొక్క గ్రామములో అనేకవేల పశువులున్నాయి. అవన్నీ క్రుంగికృశించేపరిస్థితిలోవున్నాయి. ఈనాడు అధి

క్షోత్పత్తికొరకు మనం వరికొరకు ప్యాడిమిక్చర్, చెరుకుకొరకు కేన్ మిక్చర్ చిల్లీస్ కొరకు చిల్లీస్ మిక్చర్ యివన్నీ మనం సరఫరా చేస్తున్నాం. పాడిఅభివృద్ధికొరకు మాత్రం ఏ విధమైనచర్యలు మనంతీసుకొనడంలేదు. ఇప్పుడున్న దానికంటే మూడింతలు అధికంగా పాలసరఫరాను మనంచేసుకోవాలి. ఇప్పుడు మన దేశంలో నాలుగుకోట్లరూపాయిల మాంసాహారం లభ్యమవుతోంది. మనం మూడుకోట్లమందిమివున్నాము. అంటే ఒక్కొక్కవ్యక్తికి రూపాయిపావలా మాంసాహారం సంవత్సరానికి దొరుకుతుందన్నమాట. ఇదిఎంతతక్కువగావున్నదో నేను మీకు ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ప్రతిసంవత్సరం నూటికి యాభై వంతుల గొర్రెలుచనిపోతున్నాయి. ఈ విషయాన్ని నేను గత బడ్జెటుసమావేశంలోను, గవర్నరుగారి ప్రసంగముపై మాట్లాడుతూచెప్పాను. ఇంతవరకు దానిపై ఇన్వెస్టిగేషన్ జరగలేదు. ఎనిమిదికోట్ల రూపాయిల ఖరీదుగల గొర్రెలు చనిపోయాయని నేనుచెప్పాను. ఇప్పటికైనా నేనుఋజువుచేయగలను. కాని, ఇంతవరకు ఎంక్వయిరీ జరగలేదు. ఎక్కడయినా ఏ ప్రమాదం జరిగినా మనం వెంటనేపరుగెడతాం, గొర్రెలు నోరులేనిజంతువులు గనుక ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఇదిమొత్తందేశానికే నష్టమని నేనుమనవిజేస్తున్నాను. ఇప్పుడున్న 86 లక్షల గొర్రెలలో 40 లక్షల గొర్రెలవరకు చనిపోయాయని నా అంచనా. దీనివలన అహారపదార్థాలలో ఎంత నష్టంకలిగిందో ఆలోచించండి. ఈవిధంగా యికముందుకూడా ఏవిధమైన చర్యలు తీసుకోకుండా వుంటే పరిస్థితులు మరింత దుర్భరమై మనకు మాంసాహారమే దొరకని పరిస్థితి ఏర్పడ వచ్చును. కనుక యిప్పటికైనా ఒక బాధ్యతగలిగిన సభ్యుడు చెప్పిన విషయమై యిన్వెస్టిగేషన్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని ఆశిస్తున్నాను. అంతే గాక, మన భూమికి గొర్రెల ఎరువు కూడ చాలా అవసరం. సంవత్సరానికి మూడుకోట్ల రూపాయల విలువగల గొర్రె ఎరువు మనకు దొరుకుతుంటి. గొర్రెలు చనిపోవడంవలన మనకు ఆహారపదార్థాల కొరతేగాక, మన భూములకు కూడ నష్టం కలుగుతుందనే విషయం గమనించవలసిందిగా ప్రభుత్వానికి మనవి జేస్తున్నాను. వెంటనే ఎంక్వయిరీ జరుపవలసిందిగా కూడ మరొకసారి వారిని తమ ద్వారా కోరుతున్నాను.

ఈ సందర్భములో నేను మత్స్యశాఖనుగురించి రెండు మాటలు చెబుతాను. రెండవ ప్రణాళికలో 70 లక్షలు మత్స్యశాఖ మీద ఖర్చుపెట్టారు. ఇప్పుడు ఒక కోటి పదిహేను లక్షలు ఖర్చు పెట్టదలచుకున్నారు. ఇది చాలా పెద్ద మొత్తం. దీని ద్వారా రెండుమూడు కోట్లరూపాయిలవరకు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని వారు చూపించారు. ప్రతి మనిషికి వారానికి రెండు మొదలు నాలుగు ఔన్సులవరకు చేపలు కావలసి వుంటాయి. ఇప్పుడున్నదానికంటె మరింతగా యీ ఆహారపదార్థాన్ని మనం పెంచుకోవలసి వుంది. కనుక దీని విషయములో కూడ తగు విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అన్ని పదార్థాల ఉత్పత్తి—పాలు, షుగర్, బట్ట మొదలగునవి అన్నీ కూడ పెరిగాయని చెబుతున్నారు కాని, యీ విషయం వింటే ప్రజలంతా

నవ్వుతారు, దానితోబాటు జనసంఖ్యకూడ పెరిగిందని మరచిపోకూడదు. 5 సంవత్సరముల పూర్వం నూరుశేర్లు ఒక కుటుంబానికి లభిస్తే యిప్పుడు 130 శేర్లు లభిస్తున్నాయన్నమాట. ఈవిధంగానే బట్ట, యితర జీవితావసర వస్తువుల యొక్క ఉత్పత్తి పెరిగింది అని మంత్రిగారు అన్నారు. ఒకవేళ దేనిలోనైనా ఉత్పత్తి కాస్త పెరిగినప్పటికి పంపకం మాత్రం సక్రమంగా జరగడం లేదని మనవిజేస్తున్నాను. మరొక ముఖ్యమైన విషయం—ప్రజల ఆదాయం ఎంత వరకు పెరిగిందనేది మరచిపోకూడదు. పాలను గూర్చి చెప్పారు. కృష్ణా డెల్టాలో కొద్దోగొప్పో పాలు వుండవచ్చును. కాని అదంతా నెయ్యి చేయవలసి వస్తున్నది. వంద శేర్ల పాలలో 7 శేర్ల నెయ్యి అవుతుందని సూచించారు. విజయవాడలో ఒక పాలఫ్యాక్టరీ పెడతామన్నారు. దానికికొంత కేటా యించామని కూడ చెప్పారు. అది అమలులోనికివస్తే మంచి విషయమే అవుతుందని మనవిజేస్తున్నాను. తద్వారా పది పన్నెండు కోట్ల రూపాయిలవరకు ఆ డెల్టా ప్రాంతము ప్రజలకు ఆదాయం రావడానికి వీలు వుంటుంది.

అటవీ శాఖగూర్చి చెబుతూ ఆదాయం పెరిగిందని తెలియజేశారు. ఆదాయం ఏవిధంగా పెరిగింది? కట్టె ఎక్కువ ఉత్పత్తి అయి, తద్వారా ఆదాయం రావడం కాదు, కట్టె ధర ఎక్కువ కావడం వలన అధికమైన ఆదాయంగా భావించడం జరుగుతోంది. ఇది చాలా విచారకరమైన విషయం. కట్టె ఉత్పత్తి ఎక్కువకావడంవలన ఆదాయం ఎక్కువగా వచ్చింది అంటే చాలా సంతోషించి వుండేవారము. అసలు యిది ఆదాయంగా ఎలా పరిగణిస్తారో నాకు అర్థం కావడం లేదు. అంతేగాక, యినాడు అడవులలో నుండి కఱ్ఱ కొట్టుకు వెళ్లిపోవడం చాలా ఎక్కువైపోయినది. దీనిని గూర్చి విచారణ జరపాలి. మొన్న రెవిన్యూ డిపార్టుమెంటు వారు మూడు కోట్ల రూపాయిలవసూళ్లకు సంబంధించి కొన్ని జీపులను యిచ్చి ప్రత్యేకంగా వసూళ్లు చేయించారు. ఇప్పుడు వాటి పని అయిపోయింది. వాటిని, అటవీశాఖకు యిచ్చి అరణ్యాలలోనికి వెళ్లి పరిస్థితులను గమనించడానికిగాను వినియోగిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. మంత్రులు అనేక ప్రాంతాలకు పర్యటనలనిమిత్తం వెడుతుంటారు. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో డాక్ బంగళాలలో దిగుతుంటారు కాని, అరణ్యాల లోనికి వెడితే బాగుంటుందని వారికి సూచిస్తున్నాను. చాలా ఆరోగ్యకరమైన వాతావరణముతోనిండిన సుందరమైన అరణ్యాలు మనకెన్నో వున్నాయి. కాని, మనమంత్రులు యిటువంటి విషయాలపై శ్రద్ధతీసుకోరు. వాటి అజమాయిషీ ఏవిధంగా జరుగుతుందో సభవారుగమనించాలి. షుగర్ ఉత్పత్తి పెరిగినదని అంటున్నారు. ఇది పెరగడం కాదు. దానితో తయారుచేసిన జిలేబి, పేడా మొదలైనవాటిని కొని, తినేపరిస్థితిలో ప్రజలు లేకపోవడం వలన మిగిలిపోతున్నాయి. అంతేగాని, షుగర్ ఉత్పత్తి పెరగలేదని మనవి జేస్తున్నాను.

అటవీశాఖగూర్చి విచారణ జరపాలి. మత్స్యపరిశ్రమకు సంబంధించి మనం చేస్తున్న ఖర్చుకు సరియైన ప్రతిఫలం వచ్చేవిధంగా చూడాలి. షుగర్

ఫ్యాక్టరీ స్థాపన విషయంలో కూడ ప్రభుత్వంతగు చర్యలు తీసుకోవాలి. గొర్రెల పెంపకానికి సంబంధించి కూడ ఎంక్వయిరీ జరిపి వెంటనే ఒక రిపోర్టు టేబుల్‌పై పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఈ సమయం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా ఇప్పుడు నేను మాట్లాడబోయే మూడు విషయాలను కలిపిచూస్తే ఆయోమయంగా వుంటుంది. చేపలు, పశువులు, అడవులు, చివరకు, అడవుల్లో పశువులుగా మనం మిగులుతాం. (నవ్వులు) చేపల సంగతి నాకు ఎక్కువగా తెలియదు. పాల సరఫరాకు సంబంధించి ఒక పైలట్ స్కీము ఏర్పాటుచేయబోతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నది. అది హైదరాబాదులో ఏర్పాటు చేస్తారో, మరెక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదు గాని, గుంటూరు, కృష్ణా జిల్లాలలో మాత్రం పాలు లేకుండాపోతున్నాయి. గేదెల ధర రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇదివరకు 80 రూపాయిలకు దొరికేవి, యిప్పుడు 250 రూపాయిలు యిచ్చినా దొరకడం లేదు. అందువలన, ముందు యీ పాల సరఫరా స్కీము హైదరాబాదు సిటీకే పరిమితం చేస్తారా, లేక రాష్ట్ర వ్యాపితంగా అమలుజరుపుతారా అనే విషయం వివరంగా చెప్పవలసిందిగా అడుగుతున్నాను. పశుశాఖను అభివృద్ధిచేస్తామంటున్నారు. అక్కడక్కడ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ సీమలలో కూడ వైద్య సదుపాయం లేకపోతే పశుసంతతి అభివృద్ధికాదని తెలుసుకుంటున్నారు. వారు కూడ వీటిని ఉపయోగించుకోనడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. కీ సెంటర్సు ఏర్పాటు చేస్తామంటున్నది ప్రభుత్వం. అక్కడ తాళం తప్ప మరొకటి కనబడడం లేదు. అవసరమైన మనుషులు ఎవరూ వుండడం లేదు. ఇదివరకు విశాఖపట్నంలో ట్రెయినింగ్ పొందుతున్నవారికి అత్యాశలు కల్పించారు. ఇంటర్‌మీడియేట్, బి. ఎ. చదివే యువకులు ఆశతో వచ్చారు, కాని, వారిని రెగ్యులరైజ్ చేయడం లేదు. చివరకు యీపూట మాత్రం ఒక మాటచెప్పారు. ఇక సర్వీసెస్‌లో వారిని అడిమిట్ చేయరు అన్నారు. అందుకు సంతోషం, ముందువచ్చేవారికి బాధలేకుండా చేసినందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. అందుచేత follow up వుండాలి. యువకులు అనేకమంది చేరారు. కొత్తవారిని తీసుకొంటున్నారు. Continuous గా వుంచడానికి ఎందుకు ప్రయత్నించరు? Employment create చేయడానికి చేస్తున్నట్లు అంకెలు మాత్రం చూపిస్తే లాభంలేదు. అట్లాఅయితే యిది statistical question అవుతుంది కాని human question కాదు. ఆస్పత్రులలో డాక్టరులను వేయడానికి ఆలోచిస్తున్నారా? డాక్టరులు లేకుండా హాస్పిటల్సు పెట్టి లాభం లేదు. Key centres లో డాక్టరులు వుండరు. ఉండకపోతే హాస్పిటల్సు ఎందుకు? ఇప్పుడున్న వెటర్నరీ కాలేజీలు చాలవు. బాపట్లలోవున్న కాలేజీని తీసేశారు. ఇప్పుడు బాధపడి లాభం లేదు. బాపట్లలో అవకాశాలున్నాయి కాబట్టి, ఒక వెటర్నరీ కాలేజీ ప్రారంభించాలని చెబుతున్నాను. కాలేజీలు పెట్టితే వెటర్నరీ డాక్టర్లను create చేయగలుగుతారు.

Food adulteration విషయం వున్నది. దీనికి డిపార్టుమెంటు కూడ దోహదం చేస్తోంది. ఇందులో ఏమీ అనుమానంలేదు. హైదరాబాదులో ఒక Pilot milk scheme పెట్టారు. శాసన సభ్యులకు ఆపాలు పోస్తామన్నారు. అమెరికా నుంచి వచ్చిన పాలపిండి డబ్బాలలో నీళ్ళు కలిపి పోస్తున్నారు. అమెరికా వారు milk powder సప్లయిచేస్తున్నారు. రహస్యంగా అమ్ముడు పోతున్నది, అది బహిరంగంగా మాకు వస్తోంది. దానిని అరికట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఒంగోలు బ్రీడ్ యితర రాష్ట్రాలలోను, దేశాలలోను వున్నదేమో కాని ఆజాతి ఒంగోలులో చచ్చిపోయేస్థితి వచ్చింది. ఆ జాతినక్కడ maintain చేయడానికి ప్రయత్నించాలి. ఒంగోలునుంచి ఒక ఎద్దును తీసుకుపోయి యింకొక చోట పెంచినందువల్ల అది రాదు. పరిసరాలు, నేల, వాతావరణం—యివన్నీ వుండాలి. పరిసరాలు మారితే growth లో నష్టం వస్తుంది. Ongole breeding is a standard breeding. చింతలపూడిలో ఒక సెంటరు వున్నది. వీటిని అభివృద్ధిచేస్తేనే గాని ప్రపంచంలో, న్యూజిలాండు, న్యూఫౌండ్ లాండ్ లలో ప్రచారం చేసుకోడానికి వీలులేదు.

Chickens అమెరికానుంచి విమానంలో తెచ్చారు. అందుకు పెట్టిన ఖర్చు, చచ్చిన chickens లెక్కవేసుకోవాలి తప్ప అంతకంటే ఏమీ లేదు. అవన్నీ యిక్కడకు వచ్చేసరికి చచ్చిపోయాయి. వాటిదేశం, వాతావరణం మారిపోయి, ఆత్మ అక్కడకు పోయింది, శవాలుమాత్రం ఇక్కడకు వచ్చాయి. అందువల్ల దీనిమీద ఖర్చు ఆపుచేయాలని కోరుతున్నాను.

30 % అడవులు వుండాలంటారు. ఇది ఎక్కడనుంచి వచ్చిందో తెలియదు. D.F.O. గారు వెడతారు. చెట్లు పెంచమంటారు. విత్తనాలు దండుగ, చేసినకృషి దండుగ. ఏమీ పెరగదని ఆయన రిపోర్టు వ్రాస్తారు. కాదు, పెంచాలి అంటారు. ఆయన పెరగాలితప్ప అక్కడ చెట్లు పెరగవు.

(*Mr. Speaker in the Chair*)

ఆ ప్రాంతాలను సామాన్యరైతులకు యివ్వమంటే ఫారెస్టు డిపార్టుమెంటు అడ్డుపెట్టుతుంది. ఆ డిపార్టుమెంటులోనివాళ్ళు నిజంగా అడవిమనుషులే. వారిలో ఫారెస్టు పెంచడానికి వున్న మనోతత్వమే, ఆ భూములను యితరులకివ్వడంలో కూడ వుంటున్నది. అందువల్ల statistical గా కాకుండా కాస్త rational గా కూడ ఆలోచించాలి. చిరుధాన్యం పెరిగేచోట్ల పెద్దచెట్లు పెంచుతామనే బదులు చెట్లు పడిపోతున్న ప్రాంతాలలో వాటిని protect చేయాలి. పుల్లలకోసం, బొగ్గులకోసం చాలమంది అడవులను పాడుచేస్తున్నారని రామగోపాలరెడ్డిగారు చెప్పారు. బొగ్గుకోసం అడవిని తగులపెట్టడం అరికట్టితే అవి బాగుపడతాయి. యూకలిప్టస్ మాత్రం విస్తరిస్తున్నది. జీడిమొక్కల పెంపకం విస్తరిస్తున్నది. జీడిమొక్కలు వేస్తే ఆ areas యిస్తాం అంటున్నారు.

కొ[్రమా సిస్టంకూడ పోయింది. జీడితోటలు పెంచేపద్ధతి యింకా తేలలేదు. పేదవారికి పొలం యివ్వకుండా వుండేపద్ధతి వున్నది. పెద్ద పెద్ద రైతాంగానికి వారు పెంచుతాం అంటేచాలు, భూములు యిస్తున్నారు. ఆ తరువాత వారు ఏమిచేసినాసరే. ఈ పాలసీ మార్చుకోకపోతే పేదలకు సహాయం జరగదు.

Wild Animal Week జరపాలన్నారు. నన్నుకూడ కమిటీలో వేశామన్నారు; కాబోలు అనుకున్నాను. కాని నన్ను పిలవలేదు. నేను Wild Animal Week కు వెడితే నన్ను పెద్దపులితినేదేమో; ఆ ప్రమాదం తప్పిందని సంతోషించాను. Wild animals ను ఎక్కడ పెంచాలి! గోవర్ధనం, గోసంక్షేమం ఆలోచిస్తున్నారు. గుంటూరుజిల్లాలో గోసంవర్ధనం పెట్టారు. కొన్ని ఎకరాల పొలం తీసుకున్నారు. ఆవులుంటాయి. ఆవులను పోషణకోసం వదిలితే పెద్దపులినోట్లోకి పోతున్నాయి. అందుచేత వాటి పోషణకు ఒక స్కీము ఆలోచించాలి. ఈ రెంటికీ inter-link వున్నది. అడవులలో పశువులు మేసేచోట wild animals వుంటాయి కనుక యీ రెంటినీ separate చేసే విషయం ఆలోచించాలి. Forest growth కావలసిన అవసరం వున్నది. నిజమే కాని, దానికి వున్న అధికారులే అడ్డంవస్తున్నారు. Scientific గా develop అయింది, క్రొత్త వారు వచ్చి special study చేస్తున్నారు. అంతవరకు అభినందనలు చెబుతున్నాను. కాని, lower strata లో అక్కడవున్న ప్రజలసంగతి చూడడంలేదు. సామాన్య బీదప్రజలు నెత్తిన మోసుకుపోవడానికి అధికారం యిస్తే బాగుండును. అట్లా చేస్తే matlpractice కు అవకాశం వుండదు. రైతాంగం తమకు కావలసిన వస్తువులకు కట్టెలు కొట్టుకుపోయే అవకాశం యిదివరకే వుండేది. ఇప్పుడు యింకొక ప్రమాదం వచ్చింది. నాకు పొలం లేదనుకోండి; పొలంవుండి నా పొలంలో నేను చెట్టు కొట్టుకొని తీసుకెడుతుంటే, ఫారెస్టు రేంజర్ కనబడగానే ఆయనకు ఒక 10 రూపాయలు యిస్తేనే ఆ బ్రలు షాయింటికి చేరతాయి. లేకపోతే D.F.O. సంతకంతో చీటీ తెలేసి కనుక పట్టుకుంటాము అంటారు. అట్లా రూల్సులో వుంది అంటారు. ఒక పుస్తకం కొనుక్కోవాలి, ఆ పుస్తకం, ఫారెస్టు ఆఫీసరు సంతకం. చేసిన కాగితం పెట్టుకొని చెట్లు కొట్టినప్పుడు అందులో వ్రాసుకోవాలి; ఆ తరువాత తెచ్చుకోవాలి. గ్రామ మున్సబు అధికారే కాబట్టి ఫలాన నంబరు పొలంలో నుంచి చెట్లు కొట్టి తెచ్చుకొంటున్నట్లు యిస్తే రహదారికి సరిపోతుంది అంటే అది పనికి రాదంటున్నారు. చెట్లు కొట్టుకోడానికి permission యివ్వమని నేననడంలేదు. మాకు 22 మైళ్ళ దూరంలో ఫారెస్టు వున్నది. 5 మైళ్ల దూరంనుంచి కొట్టుకు వచ్చినట్లు ఒకరిని మా వాకిట్లో ఫారెస్టు రేంజరు పట్టుకున్నాడు. Rules చూస్తే అవి మనకు వ్యతిరేకంగా వున్నాయి; అతనికి అనుకూలంగా వున్నాయి. అందువల్ల యింతకంటే ఉపయోగపడే విధంగా చేయాలని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దామోదరరెడ్డి:—అధ్యక్షా, నేను అటవీశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఇపుడే వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు పాలసరఫరా కేంద్రాలలో అమెరికన్ మిల్క్ పవుడరును పాలుగాచేసి ఇస్తున్నారని రిమార్కు చేసారు. పైలట్ మిల్కు స్కీముక్రింద పట్టణానికి 30 మైళ్ల radius నుంచి పాలను సేకరిస్తున్నారు. అక్కడనుంచి వాటిని రాజేంద్రనగర్ శీతల కేంద్రానికి తెచ్చి అక్కడ పెట్టి అక్కడనుంచి సరఫరా అవుతున్నాయి. ఇకముందు భువనగిరి, షాద్‌నగర్, కరపాల మొదలైనచోట్ల chilling centres ఏర్పాటుచేసి పాలను స్టోర్ చేసి ఇక్కడ సిటీకి తెచ్చి సప్లై చేయాలని ఉద్దేశం; ఈ స్కీము చాలా మంచిగానే ఉందికాని సిటీకి సరిపోయేపాలు రావడంలేదు. ఇకముందు అక్కడ chilling centres పెట్టి 10 వేల లీటర్లువరకు ప్రోగుచేసి 160°F వరకు ఉడుకుచేసి తరువాత temperature down చేసి తరువాత milk supply booths కు ఇచ్చేపద్ధతి ఉంది. నా ఉద్దేశం—అందులో కొద్దిమార్పు ఏమి కావాలంటే—ఇపుడు 30 మైళ్ల radius లో నుంచి సేకరించబడుతున్నాయి. ముందు 50 మైళ్ళకు పొడిగిస్తే సిటీకి అవసరమైన పాలు రావచ్చును. ప్రతి 8, 10 మైళ్ళకు collection booths పెట్టి ఇపుడు పాలు తీసుకుంటున్నారు. ప్రతి నాలుగుమైళ్ళ రేడియస్‌కు ఒక collection booth పెట్టి milk co-operative society ద్వారా తీసుకుని శీతల కేంద్రానికి స్కూటర్ ద్వారానో, van ద్వారానో తీసుకువస్తే బాగుంటుంది. రైతులకులోన్సు ఇస్తున్నారు. పది నెలల్లో తీర్చవలసి ఉంటోంది. ఇది రైతుకు చాలా సహాయంగా ఉంటోంది. ఒక side business గా ఉంటోంది. ఇదివరలో ఉత్పత్తి అయ్యే పాలనుంచి గ్రామాలలో నెయ్యి చేస్తూండేవారు. వ్యవసాయానికి తోడుగా ఈ పథకం తెచ్చినందుకు మా ప్రాంతాలలో రైతుకు సహాయంగా ఉంటోందని మనవిచేస్తున్నాను. గ్రామాలలోని గావు తానులలోని ఫలవృక్షాలు, చింతచెట్లు, మామిడి చెట్లు ఆదాయం గ్రామ పంచాయతీలకు రావాలని అటవీశాఖవారి జి.వో. ఉంది. అమలులో మాత్రం ప్రతి జిల్లాలోను ఒక విధంగా జరుగుతున్నది. హైదరాబాదు జిల్లాలో గ్రామ పంచాయతీవారే దానిని వేలం వేస్తూంటే మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ సంవత్సరం అటవీశాఖవారు దానిని హర్రాజు చేసారు. మొత్తం తాలూకాను ఒక యూనిట్‌గా పెట్టి హర్రాజు చేసారు. అయితే ఆదాయాన్ని ఏవిధంగా గ్రామ పంచాయతీలకు పంచుతారో గ్రహించజాలకపోతున్నాము. ప్రభుత్వం తగుచర్య తీసుకుని ఏవిధంగా చేస్తే బాగుంటుందనే విషయం ఆలోచన చేయవలసి ఉంది. గ్రామ పంచాయతీలకే ఫలవృక్షాలను ఆక్షన్ చేసే అధికారం ఇస్తే ఎక్కువ ధర వస్తుంది; గ్రామ పంచాయతీలకు లాభంవస్తుంది. అటవీశాఖవారు వేలం వేస్తే మొత్తం తాలూకాకు ఏ రెండు మూడువేలకో పోతుంది. వాటిని ఏ proportion లో గ్రామ పంచాయతీలకు పంచాలనేది కూడా చిక్కుసమస్యే. దీనివిషయమై తగు చర్య తీసుకుని ఈ వేలం పద్ధతిని మార్చి అనుగుణంగా చేస్తారని మనవి చేస్తున్నాను. ప్రజాశీకా కార్యక్రమాలన్నీ implement చేసేందుకు sole agency గ్రామ పంచాయతీ అంటున్నారు. మరొకవైపు గ్రామపంచాయతీకి implement చేసేందుకు

తగిన డబ్బులేదు. ఆదాయం సకాలంలోవస్తే ఇవి strengthen అయి కార్యక్రమాలు implement అవుతాయి. Additional Assessment Bill వచ్చింది. లోకల్ సెస్సు గ్రామపంచాయతీలకు రావచ్చునని అంచనాలు వేస్తున్నారు. దీనికి తోడు ఫలవృక్షాల ఆదాయం గ్రామపంచాయతీలకు ఇస్తే చాలా బాగుంటుంది. మత్స్యశాఖ విషయం చిన్న చెరువులలో చేపలను వేలంవేసే పద్ధతిలో ఆదాయం గ్రామ పంచాయతీలకు రావడంలేదు. అట్లావస్తే మన ప్రణాళిక అమలు చేయడానికి గ్రామ పంచాయతీలను sole agents గా ఏర్పాటుచేసినందుకు వారికి తగిన financial aid కలుగుతుందని మనవి చేస్తున్నాను. Breeding bulls ను బ్లాకుల ద్వారా 50 % contribution పైన సప్లై చేస్తున్నారు. వావిలాల గోపాలకృష్ణయ్య గారు సెలవిచ్చినట్లు, ఒంగోలు బుల్స్ ఆ ప్రాంతంలో పేరు పడ్డవి కావచ్చు; మరొక ప్రాంతంలో అభివృద్ధికాక పోవచ్చు. ఎన్నోరకాలుగా పరిశోధన చేసిన తరువాత మనదేశానికి ఒంగోలు బుల్ suit అవుతుందని వారి ఉద్దేశం. బ్లాకుల ద్వారా ఒంగోలు breeding bulls తీసుకోడానికి రికమెండ్ చేస్తున్నారు. దీనిని గవర్నమెంటు ఫారంనుంచి తీసుకోవాలని అంటున్నారు. రు. 1200 లు కంటే తక్కువ ధరలేవు. రు. 1500 లు ఉన్నా రు. 750 లు contribution చెల్లించవలసి ఉంటుంది. సామాన్య రైతు చెల్లించలేడు. బజారులో రు. 500 లకే లభిస్తాయి. District Veterinary Officer సలహాపైన, గవర్నమెంటు ఫారం నుంచి తొందరగా సప్లైఅయే అవకాశంలేదు కాబట్టి బజారులో నుంచి తీసుకునే అవకాశం కల్పిస్తే బాగుంటుందని నా మనవి. ఇదివరకు breeding bulls బ్లాకుల ద్వారా service చేసే ప్రయత్నంసాగింది. విజాగ్ ఫారం నుంచి పాడ్‌నగర్‌కు ముర్రా buffalo తెప్పించారు. దానివెల రు. 800 లు బ్లాకుకు వచ్చిన తరువాత రైతులందరికి ఏమి చెప్పారంటే, బర్రెలకు heat వచ్చిన తరువాత 24 గంటలలో తెస్తే సర్విస్ చేస్తుందని అన్నారు. పబ్లిసిటీ జరిగింది. అయితే బర్రెలను తెచ్చినపుడు పోతు సర్వీసుచేసే పరిస్థితి లేకపోయింది. ఒక incident గా చెబుతున్నాను సర్విస్‌చేసే పరిస్థితి లేకపోయింది. అక్కడఉన్న Extension Officer District Veterinary డాక్టరు సలహా పొందాడు. దాని feeding change చేయాలని వారి సలహా, అంటే ఆహారం change చేస్తూ దానిని train చేయాలని అపుడు బహుశా సర్విస్ చేయవచ్చునని సలహా ఇచ్చారు. తరువాత advisory committee కి వ్యవహారం వచ్చింది. చాలా ఘర్షణ జరిగిన తరువాత feeding change చేయబడ్డది. ఈ పరిశోధనపై రు 2000 లు పోతుపై ఖర్చు అయినది తరువాత కూడా సర్విస్‌చేసే పరిస్థితి లేకపోయింది. ఇది బ్లాకు మీద పెద్ద. భారం, రు 800 లు ఖరీదు రు 2000 లు ఆహారానికి ఖరీదైనది, ఇటువంటి పోతు అవసరంలేదు. దానిని free distribution చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. అయితే అటు తరువాత డిపార్టుమెంటుకు వ్రాసారు free distribution చేయగలమా, లేదా అని. ఆయిదారు నెలలవరకు జవాబు రానందువల్ల ప్రయివేటువ్యక్తి వద్ద ఉంచబడింది. free distribution స్కీముతీసి పారేసాము, దానిని వేలం వేయవలసిందని అన్నారు. వేలం వేస్తే రు 125 లు వచ్చాయి. ఇప్పుడు ఆ స్కీము wind upచేసి పారేసారు. ఇప్పుడు అక్కడ కేంద్రాలు పెట్టి artificial

insemination చేసి అక్కడ నుండి బ్లాకులలో insemination చేసే పద్ధతి వచ్చింది. చాలామంచి విషయం. ఈ breeding bulls ఇచ్చే టపుడు గవర్నమెంటు ఫారమ్సు నుంచి కాక District Veterinary Offiicer సలహాపైన ఇచ్చే పద్ధతి బాగుంటుందని మనవి చేస్తూ ముగిస్తూన్నాను.

శ్రీ విఠల్ రెడ్డి (నర్సపూర్):—అధ్యక్షా, ఇప్పుడు మనఅడవిశాఖ మంత్రిగారు అడవిశాఖ, ఏనిమల్ హస్బెండ్రీ, ఫిషరీస్ కుసంబంధించిన డిమాండ్లు ప్రవేశపెట్టారు. వాటిపైన మాటలాడడానికి కొద్దిసమయమే యిచ్చారు. ఆ సమయంలోనే పూర్తిచేయడానికి చాలామట్టుకు ప్రయత్నంచేస్తాను, పూర్వంనుంచిఉన్న అడవి శాఖ పరిపాలనలో మార్పురావలసిన అవసరముంది. పూర్వం నిజాంకాలంలోను ఇంగ్లీషువారి కాలంలోను ఏర్పరచినచట్టాలను, రూల్సును మార్చవలసిన అవసరం ఉంది. ఈనాడు పరిపాలనలో ఎన్నో దుర్వినియోగాలు జరుగుతున్నాయి. పది సంవత్సరాల క్రితం అడవి చాలా దట్టంగాఉండేది. ఇప్పుడు పలుచబడి బల హీనంగా తయారైనది. అడవిద్వారా ఆదాయం పెరుగుతోందని మంత్రిగారు చెప్పారు. ఆదాయం పెరుగుతోందని సంతోషించడంకాదు, ఆదాయం పెరగడానికి కారణాలున్నాయి. వేలంలో ఎక్కువరావడానికి కారణాలు రెండున్నాయి. డిమాండు ఎక్కువకావటం ఒకకారణం, రెండవది కూపులను గుత్తదారులు ఎక్కువ పాటపాడడానికి కారణం చుట్టుప్రక్కలనున్న అడవిని కొట్టుకొని విక్రయించుకుంటారు. ఫారెస్టుడిపార్టుమెంటు కొన్ని standards ఏర్పరచారు. కూపులలోమంచి మంచికట్టెలకు నంబర్లువేస్తారు. నంబర్లున్న కట్టె లను కొట్టకూడదు. యితర కట్టెలను కొట్టాలని ఫారెస్టు ఆఫీసర్లు చెబుతారు' అయితే రెండుసంవత్సరాల నుండి నంబర్లు వేసే ఆఫీసర్లులేరు. చౌకీదార్లు యితరులకు చెట్లను కొట్టుకొని అమ్ముకుంటున్నారు. ఇందులో ప్రధానమైన మార్పులురావాలి. పూర్వం పెట్టిన standards మంచిపద్ధతి కాదు.ఇక plantation విషయం గమనించుదాము. ఎక్కడ అడవులుపెరగవో అక్కడ plantation చేస్తున్నారు. అట్లానే 20 సంవత్సరాలనుంచి అడవులను కొట్టి plantation చేస్తున్నారు. ఉదాహరణకు నరసాపురం తాలూకాలో రెడ్డిపల్లి అనేగ్రామంఉంది. అక్కడ 50-60 సంవత్సరాల క్రితంనుండి ఉన్న యించుమించు 200 ఎకరాల అడవిని కొట్టి plantation చేశారు. ఇంచుమించు రెండులక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. అక్కడ plantation చేస్తే ఒక్క మొక్కకూడా లేదు. కాని పైసలు దుర్వినియోగం అవుతున్నాయి. ఎక్కడచెట్లులేవో ఎక్కడ కాస్తఖాళీగా భూమి ఉండి మంచిగా అడవివేస్తుందో అక్కడ ప్లాంటేషను వేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం ఉన్నది. కాని ఆఉద్దేశ్య ప్రకారం జరగడంలేదు. ఉన్న అడవు లను కొట్టేసి ప్లాంటేషను చేస్తున్నారు. దాని గురించి ఆలోచించి నివారించాలి. అట్లానే నరసాపురం జాగీరుపాయిగా గ్రామంలో 20-30 సంవత్సరాల నుండి సేద్యం చేస్తున్న భూములను అడవిలోనికి తీసుకున్నారు. రైతులు చాలా బాధ పడుతున్నారు. రివిన్యూడిపార్టుమెంటు నుంచి కూడా అంతమందికి పట్టాసర్టిఫి కేట్సు యిచ్చినారు. అయినప్పటికి అడవిశాఖావారు భూములను అడవిలో

కలుపుకొన్నారు. అంకారం గ్రామంలో అడవిశాఖకు సంబంధంలేని గైరాను భూమిని అడవిలోకి తీసుకున్నారు. 20-30 సంవత్సరాల నుంచి సేద్యం చేస్తున్నప్పటికీ బేదఖలుచేసి అడవిలో కలుపుకొన్నారు. అంకారం, ముచ్చర్ల, చింతకుంట గ్రామాలలో సేద్యంచేస్తున్న భూములను అడవిలోకి తీసుకున్న ఉదాహరణలున్నాయి. రైతులకు వ్యవసాయం గురించి పనిముట్లకు కట్టె సప్లయి కావడం లేదు. సప్లయి కాకుండా ఎక్కడినుంచి తెచ్చుకుంటారనేది ఆలోచించాలి. రైతులు దొంగతనాన్న పోయి అడవులను కొట్టుకొని తమపని ముట్లకు కట్టెతెచ్చుకొని ఉపయోగించుకొంటున్నారు. చౌకీదారుకి దొరికినప్పుడు కాస్త పైసలివ్వడమో లేక దండుగలు జరిమానాలు కట్టడమో జరుగుతున్నది. అందుచేత నాలుగైదు గ్రామాలకు ఒక డిపోపెట్టి చౌకగా రైతులకు కట్టె అందించినట్లయితే దొంగతనం జరుగకుండా సద్వినియోగమవుతుంది. దానిగురించి జాగ్రతగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. డిపార్టుమెంటు నుంచి కొన్ని వేలంవేస్తే కోట్లరూపాయలు ఆదాయం వస్తుందనే సంగతి తెలిసినదే దానితో పాటు 20-30 లక్షల రూపాయలు ఆదాయం వచ్చే sources పోగొట్టుకోకుండా అరికట్టడానికి ప్రయత్నంచేయాలి. అడవిలో మేకల ప్రవేశాన్ని నిషేధించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రొహిబిషన్‌ను పెట్టారు. ఇంచుమించు గౌరవ సభ్యులు implementation చేస్తుండవచ్చు. మేకలవిషయం వచ్చినప్పుడు implementation చేయడంలేదు. మేకలమాంసం అందరం ఉపయోగిస్తున్న సంగతి తెలిసినదే. ఆంధ్రలో మేకలు మస్తుగా ఉన్నాయి. అడవులలో చౌకీదారులు రేంజి ఆఫీసర్సు లక్షల రూపాయలను వసూలుచేసుకుని మేకలు అడవిలోకి పోవడానికి పర్మిషను ఇస్తున్నారు. మనం దానిని అరికట్టి మేకలకు plots ఏర్పాటుచేసి మేక ఒక్కంటికి రెండు రూపాయలు గాని ఒక రూపాయి గాని రుసుము ఏర్పాటుచేస్తే 20 లక్షలు 30 లక్షలు రూపాయలు ఆదాయము వస్తుంది. దీని గురించి ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. కోకోప్లాంటేషను చాల ముఖ్యం. కేంద్ర ప్రభుత్వము కోకోవేయాలని instructions పంపిస్తున్నది. ఘనానుంచి కోకో ప్లాంటేషను చేసే వారిని తెప్పిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో అనువైన స్థలముంది. తెలంగాణాలో ఎక్కువగా అనువైన స్థలం ఉంది కాబట్టి దానిగురించి బడ్జెటులో కేటాయించాలని మనవి చేస్తున్నాను. పశు సంపద చాలా ముఖ్యం. పశు సంపద పెరుగుతున్నదా అని ఆలోచించాలి. గ్రామాలలో పూర్వం ఉండే పరిస్థితి యీ నాడు లేదు, కాస్త బలమైన పశువులకు ఆహారం లేదు. పశువుల పెంపకంలో పూర్వం ఉన్న పరిస్థితి యీ నాడు లేదు. తెలంగాణాలో చిన్న పశువులు ఉన్నాయి. ఎక్కువ పాలీయవు. ఆంధ్రలో ఎక్కువ పాలిచ్చే పశువులున్నాయి. తెలంగాణాలో loans అందించితే ఉపయోగకరంగా ఉంటుంది. పశువులకు రోగాలు వచ్చి వేల సంఖ్యలో చనిపోతున్నవి. సక్రమంగా ఆదుకొనడానికి సెంటర్సు పెట్టారు. అయినప్పటికీ రోగానికి అనుకూలమైన మందులు సకాలంలో దొరకడం లేదు. రోగంవచ్చిన 15 రోజులకుగాని నెలరోజులకుగాని డాక్టరు గ్రామానికి రావడం లేదు. ఒక గ్రామములో సెంటరు పెట్టి తీసివేసిన ఉదాహరణలున్నవి. మూసా ప్రాజెక్టు పరిసరాలలో కృత్రిమ బీజం సెంటర్లు పెట్టారు. దానిని ఒక సంవత్సరం

నడిపించి తీసివేశారు కాబట్టి దీని విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. వ్యవసాయానికి ప్రధాన బాధ్యత వహించే పశుపోషణను జాగ్రత్తగా ఆలోచించాలి. మంచి విత్తనాల విషయములో ప్రభుత్వము ఖర్చు పెడుతున్నది కాని అది సక్రమముగా Implement అవుతున్నదా లేదా అనేది చూడవలసివున్నది. పశువులను, కోళ్లను ఈ నాడు గ్రామాలలో నష్టైచేస్తున్నారు. ఈ పశువులను పశుల ఉత్పత్తికి ఉపయోగించకుండా వ్యవసాయముకొరకు ఉపయోగిస్తున్న ఉదాహరణాలు అనేకము వున్నవి. వీటిని strict గా అమలు జరిపేదానికి ప్రయత్నముచేయాలని మనవిచేస్తూ ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యావాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. ఏసుపాదం (చింతలపూడి) :— అధ్యక్షా, అటవిశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు వారి ముందు వుంచ దలచుకొన్నాను. అటవిశాఖ ఆధ్వర్యము క్రిందవున్న భూములు అనే పేరుతో estates స్వాధీనం అయ్యేముందు వందలాది ఎకరాలకు పెద్ద భూస్వాములకు పట్టాలు ఇచ్చారు. అవే భూములమీద ఇప్పటికి forest watchers forest guards వుంటున్నారు. పెద్ద భూస్వాములు ఈ పట్టాలను సాకుగా తీసుకొని వాటిని స్వాధీనపరచుకొని సాగుచేస్తున్నారు వారిమీద Forest Department వారు ఏరకమైన చర్యతీసుకోనడము లేదు. అవి అపరిష్కారముగానే వుండిపోతున్నవి. అవి పేదవారికి అందుబాటులో లేకుండా పోయినవి. ఈ రకమైన instances ఏలూరు తాలూకాలోని పెదవేగిలోను, రామచంద్రపురం లోను వున్నవి. పట్టా తెచ్చుకునేశక్తి పేదవారికిలేదు. ముందు encroach చేస్తే తరువాత పట్టాలు వస్తాయేమో! కాని encroach చేసేదానికి Forest department వారు అడ్డువస్తున్నారు. భూస్వాములకు అడ్డువెళ్లడములేదు. Prohibition Department లో Corruption చాల ఎక్కువఅని ప్రతీతిగా చెప్పుకొంటున్నారు. అంతకంటె ఎక్కువగా ఈ Forest Department లో వున్నది గవర్నమెంటు hand over చేసుకోక పూర్వమువున్న forests కు ఈ నాటి forests కు తేడా ఎంతో వున్నది. ఇప్పుడు ఏ రకముగాను అభివృద్ధికాలేదు. ఎన్నో లక్షలు ఖర్చు పెడుతున్నారు అభివృద్ధిలేదు ఖచ్చితమైన అజమాయిషీ చేయించి జాగ్రత్తగా పరిశీలన చేసినట్లయితే నిజాయితీ బయటపడుతుంది. ప్రగడవరములో కో-ఆపరేటివ్ సొసైటీని పెడదామని పిటిషను పెట్టారు. కాని సొసైటీ register కాలేదు. అక్కడున్న forest area లో plantations వేయాలని కృషి చేస్తూవుంటే forest department త్రోసివేసి కొంతమంది encrochers వచ్చి ఆ భూములను ఆక్రమిస్తున్నారు. వారిమీద ఎటువంటి చర్య తీసుకోలేదు. Rangers, guards వునప్పటికి reserve forests నుంచి వందలకొలది లారీల కలప export అవుతున్నది. వాటికి ఏమి లైసెన్సులున్నవో ఏమో లేక వారంతా sharesపంచుకొంటుంన్నారో ఏమో నాకు తెలియదు. ఇది పరిశీలించినట్లయితే బయటపడుతుంది. ఎక్కువగా అడవులు వుంచవలసినదే. కాని అడవులు వుండడములేదు. 10 గజాలమేరనో, 15 గజాలమేరనో చుట్టూవుంటుంన్నచెట్లువున్నవికాని లోపలవున్న చెట్లు నరికించి

లారీలలో export చేయడం జరుగుతోంది. కాబట్టి సాగుకు లాయకీఅయిన భూములను పేదలకు పంచిపెట్టాలని మనవిచేస్తున్నాను. ఆ భూములలో చెట్లు లేకపోతే తుమ్మచెట్లు పెంచుతాముకాని assign చేయములని అంటున్నారు. కాబట్టి అడవులలోగల సాగుకులాయికీ అయిన భూములను వెంటనే convert చేసి పేదలకు ఇవ్వాలి. సెప్టెంబరు మొదలు డిసెంబరువరకు కొన్ని జాతుల చేపలను పట్టకూడదనే నిషేధము వున్నది. పల్లెలలో హరిజనులు, ఇతర వెనుకబడినకులాల వారు చిన్న మాపులువేసి పంట భూములమధ్యవున్న చిన్నచిన్న పంట కాల్వలలో నిషేధములేని చేపలను పట్టుకొంటూవుంటే ఈ Fisheries Department వారు నిషేధము వున్నదనే సాకుతో వారిమీదపడి హరామ్ చేస్తున్నారు. పెద్ద చేపలున్న చోట ఈ నిషేధాన్ని అమలుజరపడము ముదావహామే. కాని చిన్న పంటకాల్వ లలో చిన్న చేపలు పట్టుకొనేవారిమీద దాడిచేయడము, నిషేధాన్ని అమలు జరపడం న్యాయముకాదు. ఈ అరాచకాన్ని అరికట్టడానికి కృషిచేయాలని మనవిచేస్తూ నాకు ఈ సమయము ఇచ్చినందుకు వందనాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) :— అధ్యక్షా, గౌరవనీయులైన మత్స్య, ఆటవిక, పశుగణాభివృద్ధి శాఖామాత్యులు ప్రకటించిన statement చాల inadequate గా వున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఈ శాఖ చాల ముఖ్య మైన శాఖ. ఈ శాఖ అభివృద్ధి పొందాలని నేనేకాదు కేంద్రప్రభుత్వమువారు కూడ పశు సంపద క్షీణించిపోతున్నదని ప్రత్యేకముగా ఈ శాఖకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తూ కొన్ని ప్రణాళికలను తయారుచేశారు. ఆ దృష్టితో ఆలోచించినపుడు మంత్రిగారు ఇచ్చిన నివేదికలో స్పష్టముగా అన్ని విషయాలు చెప్పకపోవడానికి విచారిస్తున్నాను. ఈ శాఖద్వారా జరిగేది అభివృద్ధి పశు సంపద. పశు సంపద కేవలం వ్యవసాయానికే గాక ఆహార పదార్థాలకు కావలసిన ప్రొటైన్స్‌కు కూడ చాల అవసరమై వున్నది. ఈశాఖ క్రింద పశు సంపద, కోళ్ళ సంపద, మత్స్య సంపద మున్నగునవి వున్నవి. కేంద్ర ప్రభుత్వముచే వేయబడి రాష్ట్ర ప్రభుత్వములు అమలు పెట్టాలని ఆదేశించిన ప్రణాళికలను ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయకపోవటం శోచనీయమైన విషయం. పశు గణాభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వంవారు కీ విలేజ్ స్కీమ్స్‌ను తయారు చేశారు. దానిద్వారా పశుగణాభివృద్ధి జరగాలని అన్నారు. మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అటువంటి సెంటర్స్ ఏర్పాటు చేశారు. అక్కడ బ్రీడింగ్ బుల్స్ ఎక్కువగాలేవు. కాబట్టి పశు సంపద దినదినం క్షీణి స్తున్నది కాబట్టి ఆర్టిఫిషియల్ ఇన్సిమినేషన్ ద్వారా పశు సంపద అభివృద్ధి జరగాలన్నారు. ఆ ఉద్దేశంతోనే అసలు ఆ సెంటర్స్‌ను ఏర్పాటు చేశారు. ఆ సెంటర్స్‌లో రోగాలనుకూడ చూడాలన్నారు. అటువంటి సెంటర్స్‌లేనిచోట డిస్పెన్సరీలు ఏర్పాటు చేశారు. కాని కేంద్రం ఆదేశించినంతగా మన రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు. ఆ విషయం కేంద్ర ప్రభుత్వం పంపిన ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్టులోనే వుంది. రెండు పంచవర్ష ప్రణాళికలలోనూకూడా మనం ఆశించినంత

అభివృద్ధి జరగటంలేదు. వారు దానికి చూపించిన కారణాలలో ముఖ్యమయినది బ్రీడింగ్ బుల్స్ లేవనేది; పచ్చిక బయళ్లు చాలినంత లేవని పశువుల ఆహారానికి స్కీములువున్నా వాటివల్ల తగినంత లభింపలేదని, రోగాలు కంట్రోలు చేయబడటంలేదని; వారు ఆదేశించిన ప్రకారం కీ విలేజ్ సెంటర్స్ పనిచేయటం లేదని ఈ స్కీము అమలు జరగాలంటే కాస్ట్రేషన్ జరగాలని చెప్పారు. దానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ తీసుకోవటంలేదు. దానికి సంబంధించిన బిల్లును ప్రభుత్వం యింతవరకూ తీసుకురాలేదు. ఈ సెంటర్స్‌లో కంచెలను, పచ్చి మేతలను ఎక్కువ చేయాలని ఆదేశించారు. దానికొక కార్యక్రమం వేసుకొనటానికి ప్రభుత్వం ప్రయత్నించలేదు. పచ్చిమేత విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనటంలేదు. కేవలం పథకాలు వేసినంత మాత్రాన పశు సంపద అభివృద్ధి కాదు. ఇతర శాఖలకున్నంత ప్రాముఖ్యం ఈ శాఖకుకూడ వుందనే విషయం గుర్తించాలి. మన రాష్ట్రంలో మనం బ్రతికి వుండాలంటే, రైతు బ్రతికివుండాలి. రైతు బ్రతికి వుండాలంటే పశువులు బ్రతికివుండాలి. కేవలం పాలుయిచ్చే ఆవులు వున్నంత మాత్రాన చాలదు. కోళ్ళ అభివృద్ధి విషయంలోకూడ పెద్ద శ్రద్ధ చూపింపబడటంలేదు. హైదరాబాదులో ఎగ్జిబిషన్‌లో కోళ్ళను ప్రదర్శిస్తూ ఈ తెగ అని, ఆ తెగ అనిచెప్పటం తప్పితే అభివృద్ధికి ప్రయత్నిస్తున్నట్లు కన్పించటంలేదు. దీనిని రూరల్ ఇండిస్ట్రీగా చేయవలసివుంది. కోళ్ళకు రోగాలు వస్తూవుంటాయి. సంవత్సరానికి వస్తాయి, ఆరు మాసాలకుకూడా వస్తాయి. వాటంతట అవే పెరుగుతూ వుంటాయి, వాతంట అవే చస్తున్నాయి. వాటికి మందులు ఇప్పించే సౌకర్యములులేవు. ప్రతి ఇంటిలోనూ కోళ్లు వుంటున్నాయి. అటువంటి కోళ్లపై ప్రభుత్వం శ్రద్ధ వహించకపోవటం శోచనీయమైన విషయమని మనవిచేస్తున్నాను. గొర్రెల, మేకల విషయం గురించి రాంగోపాలరెడ్డి మొదలైన వారు చెప్పారు. ఆ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపించటం చాల అవసరం. మంత్రిగారు బీదవారికి మేకపాలు సప్లయి చేస్తే బాగుంటుందని చెప్పారు. బీద వారికి మేకలకు ఏమి సంబంధమో నాకు తెలియటం లేదు. బీదవాడు మేకలను సాకలేడు. అడవులలోనికి మేకలు పోకూడదన్నారు. గొర్రెలు పోకూడదన్నారు. మరి బీదవాడు వాటిని ఎలా పోషించుకోవాలో తెలియటం లేదు. గొర్రెల అభివృద్ధికి, కోళ్ల అభివృద్ధికి, చేపల అభివృద్ధికి మనం బాగా కృషి చేయవలసివుంది. ముఖ్యంగా కోళ్లకు రోగాలు వస్తే చూసేవారు ఎవరూ లేరు. కాంపౌండర్స్ తక్కువ వున్నారు. కనీసం ప్రతి పది గ్రామాలకైనా ఒక కాంపౌండర్‌ను వేసి కోళ్లను కాపాడవలసిందని కోరుతున్నాను. గొర్రెలకు, మేకలకు ఒక సిరమ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుచేశారు. దానిని మేము దర్శించినప్పుడు వారు 50, 60 రోగాలు వున్నాయి, కాని మేము ఒకటి రెండు రోగాలకే మందులు కనిపెట్టగలిగామని చెప్పారు. ఆ విషయంలో కూడ తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఇతర శాఖలలో జరుగుతున్నట్లుగా ఈశాఖల పనులు జరగటంలేదు కనుక ఇప్పుడైనా తగు శ్రద్ధతీసుకొని మొత్తం స్కీములను, ప్లానును ఇంప్లిమెంట్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (చిల్లంచర్ల):—అధ్యక్షా, అటవీశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్ సందర్భములో కొన్ని సూచనలు చేయటానికి నేను మీ అనుమతితో నిలబడ్డాను. అటవీశాఖ పద్దుక్రింద ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుపెట్టటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దానికి వచ్చే ఆదాయం బహు తక్కువని చెప్పకతప్పదు. ఉదాహరణకు 5 సంవత్సరాలకు పూర్వం క్యూబిక్ ఫీట్ కర్ర మూడు రూపాయలు వుంటే ఈనాడు పన్నెండు రూపాయలకు పెరిగింది. కాని అదే నిష్పత్తిలో ప్రభుత్వమునకు వచ్చేఆదాయం పెరిగినట్లు కనిపించదు. డబ్బుఅంతా ఎక్కడికి పోతున్నదో ప్రభుత్వము ఏనాడు శ్రద్ధతీసుకోవడంలేదు. పైగా ఒక్కొక్క గ్రామములో forest contractors పేరుపెట్టుకొని ఎంతోమంది లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం "పాపర్లు" గా ఉన్న వ్యక్తులు లక్షలాది డబ్బును సంపాదించారు. సంవత్సరానికి వారు పాడే పాట పదివేల రూపాయలకు మించి ఉండటం లేదు. కాని వారి ఆర్జన మాత్రం లక్షలకు మించి ఉంటున్నది. వారు ఆ డబ్బును ఎలా సంపాదిస్తున్నారో ప్రభుత్వం విచారించాలి. ఏ గ్రామములో చూచినా forest contractors "లైసెన్సు"ల కొరకు వందలాదిగా ముందుకు వస్తున్నారు. నీకు ఏ ఉద్యోగము కావాలని ఎవరిని అడిగినా తడుముకోకుండా "ఫారెస్టర్" ఉద్యోగము కావాలని కోరుతారు. నాకు తెలిసిన ఒక ఉపాధ్యాయుడు తన పనికి రాజీనామాపెట్టి రెండువందల రూపాయలు లంచమిచ్చుకొని "Forest Department" లో 'Ranger' ఉద్యోగము సంపాదించుకొని లక్షలు ఆర్జించాడు. అలాంటి వ్యక్తుల పేర్లు కావాలంటే యివ్వగలనుగానీ, అలా చెప్పడం భావ్యంకాదని తలంచుచున్నాను. వరంగల్ జిల్లాలో ఈ అన్యాయపు ఆర్జన మరీ ఘోరంగా ఉన్నది. Forest Department లో పని చేయు ఉద్యోగస్తులు కొందరు తమ లాభార్జనకోసం కొంతమంది M.L.A. లను కూడా పోషిస్తున్నారు. లక్షలాది డబ్బును మొన్న ఎన్నికలలో ఖర్చుపెట్టారు. వీటి అన్నింటిని గురించి సమగ్రంగా విచారించి, ఈ దురభ్యాసాన్ని అరికట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. పశుపోషణ నిమిత్తం ప్రతి గ్రామములోను గ్రామ కంఠం అనేవి ఉండేవి. ఇప్పుడు అలాంటివి అన్నీ పేదలకు పంచి పెడుతున్నారు. అందువల్ల గ్రామాలలో పశుసంపద క్షీణించి పోతున్నది. కాబట్టి అడవులలో కొన్ని 'ఫారమ్సు' ను ఏర్పాటుచేసి పశుసంపదను వృద్ధి చేయుటకు పూనుకోవాలి. అడవులలో లక్క, బంక మొదలైన "products" లభిస్తున్నవి. వాటిని వేలం పాటలలో బహుకొద్ది డబ్బుతో పొంది 'contractors' లక్షలాదిగా లాభాన్ని ఆర్జిస్తున్నారు. కాబట్టి Forest Department అధికారులు వీటిని చులకనగా తీసుకోకుండా ఈ Forest products తో ప్రభుత్వానికి కొంత revenue ను సంపాదించుటకు ప్రయత్నించాలి. Forest రక్షణ అనుపేరుతో కొన్నికొన్ని సందర్భాలలో వ్యవసాయ దారులకు కొంత నష్టము జరుగుచున్నది. నరసంపేట తాలూకాలో ఎంతో మంది రాజకీయ బాధితులు ఉన్నారు. వారు

పంటకాలువలు పోయే రిజర్వు ఫారెస్టులోని భూమిని యివ్వాలని కోరగా Forest అధికారులు "object" చేశారు. ఆ పంట కాల్వల వినియోగంకూడా లేదు. కాబట్టి దాని విషయంలో కొంత శ్రద్ధ తీసుకొని ఆ భూమిని వారికి యిప్పించిన వారికి లాభదాయకంగాను ఉంటుంది, ఆ పంట కాల్వలు వినియోగము అవుతవి.

పట్టణాలలోను, పల్లె ప్రాంతాలలోను వేలాదిగా బెస్తవారు నివశిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో నివశిస్తున్న బెస్తవారికి 'సిల్కు నెట్సు' ను పంచిపెట్టుచున్నారు. అవి చెరువులలో సరిగా పనిచేయ నందున వాటిని వారు 'తలగడలు' గా ఉపయోగిస్తున్నారు. 'సిల్కు నెట్సు' సముద్రతీర బెస్తవారికి 'కాటన్ నెట్సు' పట్టణవాసులగు బెస్తవారికి పంచి పెట్టటం ప్రయోజనకరంగా ఉంటుంది. వర్షా కాలములో నీరు ఎక్కువగా ఉండి చెరువులు లోతుగా ఉండుటవల్ల పల్లె ప్రాంతాలవారికి చేపలు పట్టడం కష్టంగా ఉన్నది. కాబట్టి చిన్న చిన్న పడవలను supply చేయాలని కోరు తున్నాను. 'రీసర్చి సెంటర్సు' అనే పేరుతో లక్షలాది డబ్బును ఖర్చు చేస్తున్నారు. తాలూకాకు ఒక శాఖ అని కాక, ఒకే పెద్ద 'రీసర్చి సెంటరు'ను ఏర్పాటుచేసిన డబ్బు వృధాకాకుండా ఎక్కువ ఉపయోగకారిగా ఉండును, వరంగల్ లో అటువంటి శాఖ ఒకటి ఉన్నది. వేలాదిగా బెస్తవారు ఉన్నా వారిని ఒకచోట సమావేశపరచిగానీ, ఒక సలహాయిచ్చిగాని ఎరుగరు. ప్రభుత్వం కొన్ని Depot లను పెట్టి forest products ను అమ్మిస్తోంది. అది ప్రభుత్వానికి కొంత లాభసాటిగా ఉన్నా, ప్రజలకుమాత్రం ఎక్కువ లాభం కలుగటంలేదు. చిన్న చిన్న 'యూనిట్సు' చేసి కలప అమ్మించినచో చిన్న పరిశ్రమలకు అందు బాటులో ఉంటుంది. Housing Societies కు కూడా ఉపయోగపడుతుంది. ప్రభుత్వము యిండ్లు కట్టుకొనుటకు అప్పులు యిస్తున్నది. కానీ, వారికి సిమెంటు ఉక్కు కలప సరిగా లభించుటలేదు. అందువల్ల ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము నెరవేరడంలేదు. కాబట్టి చిన్న చిన్న 'యూనిట్ల'ను పెట్టి కలపను చౌకగా సప్లై చేయాలని కోరుతున్నాను.

శ్రీ గంగిశెట్టి (అల్లవరం):—అధ్యక్షా! మత్స్య పరిశ్రమ, పశుపోషణ, అటవీశాఖల మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ కొన్నివిషయా లను మీద్వారా ప్రభుత్వానికి మనవిచేయదలచుకున్నాను. ఆంధ్ర ప్రాంతంలో సముద్రతీరము ఎక్కువగా ఉన్న విషయం అందరికీ తెలుసు. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో తీర ప్రాంతం ఎక్కువగా ఉన్నది. అక్కడ 'అగ్ని కులక్షత్రియులు' భూమి ఈనిందా అన్నంత ఎక్కువగా ఉన్నారు. వారిలో నూటికి, ఎనభైమంది చేపలవృత్తిని ఆధారముగా చేసుకొని జీవిస్తున్నారు. మత్స్య పారిశ్రామికులకు గత సంవత్సరంలో అనేక సదుపాయాలు ప్రభుత్వం కలిగించింది. మర పడవలు, నైలాన్ వలలు మొదలైనవి యిచ్చి సహాయ పడినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వం

A sum of Rs. 16.28 lakhs is provided during the Third Five Year Plan and roads over a distance of 190 miles are proposed to be laid in forests.

With the opening of forests additional areas will be brought under working and will add to the revenues of the State.

Lac cultivation was undertaken during the Second Plan period in Nirmal and Hyderabad divisions and the total output was 374 maunds. During 1961-62 lac cultivation was carried out in Nirmal division only and 125 maunds were obtained. 10,000 lb of sealing wax made from the lac was supplied to the Central Stores Purchase Department during 1961-62 and further supplies are proposed to be made.

Podu otherwise called shifting cultivation is widley resorted to by the Tribals in the Agency forests of Srikakulam, Visakhapatnam, East Godavari and West Godavari districts. To wean them from this evil and show them alterantive means of eking livelihood, a centrally sponsored scheme for Rs. 8.00 lakhs was sanctioned for raising 400, acres of Coffee Plantations in the Agency Forests during 1960-61 and subsequent years.

A separate State scheme for Rs. 2.00 lakhs was also sanctioned for raising 100 acres of Coffee plantation in Visakhapatnam District during 1960-61 and subsequent years. These two schemes have been brought under one composite scheme during the Third Plan at an estimated cost of Rs. 15.00 lakhs for raising Coffee Plantation of 400 acres in the Agency areas of Visakhapatnam and East Godavari Districts. 170 acres were planted during 1961-62 and a target of further 130 acres is envisaged for 1962-63.

Scheme for the amelioration and uplift of chenchus in Nallamalais of Kurnool District, Koyas, Konda Doras and Gonds in Agency areas and Yanadis in Sriharikota Island of Nellore District are being executed. Medical aid and education are provided to the Chenchus. Loans for purchase of bulls and agricultural implements are also advanced. During the First Year of the Third Five Year Plan, a scheme for supply dresses to chenchus in Giddalore division of Kurnool District and Mahaboobnagar Division was implemented at a cost of Rs. 34,780 and 15,000 respectively aiming at the welfare of the tribals.

To popularise the use of Secondary timbers and release teak and other valuable timbers for defence, beat building and other important constructional purposes, the errection of an integrated unit of Sawmills, seasoning Kiln, Treatment Plant and Wood Work Shop at Rajahmundry is on hand.

Some more new schemes are introduced for implementation during the Third Five Year Plan.

Farm Forestry: This scheme is intended to tap all available waste-lands outside Reserve Forest and other lands not fit for cultivation and develop them into Woodlets and pastures by planting with useful trees and grasses. The villagers can obtain from these Farm Forests small timber for agricultural implements and constructional purposes and fuel, fodder and green manure leaves. A sum of Rs. 5.00 lakhs is provided in the Third Five Year Plan for this purpose and Rs. 0.06 lakhs were spent during 1961-62.

Prelinvestment survey : A detailed survey of available resources is vital for planned economy and with a view to fulfilling this need, forest resources survey is proposed to be under taken at a cost of Rs.3.94

lakhs during the Third Five Year Plan period as a centrally sponsored scheme covering an area of 2,200 Sq. miles of forests. A provision of Rs. 2.26 lakhs is made in the annual Plan for 1962-63.

Scheme for raising quick growing species:—As already stated the problem of meeting the needs of the public for forest produce is of great importance. A scheme for raising such three species which grow fast and will be ready for exploitation within a short period is proposed to be implemented during the Third Five Year Plan. This scheme is aimed at improving the supply position of forest product and help in linking forestry with industry.

The Third Plan outlay under this scheme is Rs.27,22,000 and plantations of quick growing species are proposed to be raised over an area of 13,610 acres.

Scheme for Development of Chronic Drought affected Areas. As a mesure of permanent relief chronic drought affected areas in the State, large scale afforestation measures and Soil Conservation works are proposed at a cost of Rs. 34.25 lakhs.

Soil Conservation works in Machkund Basin :—It has already been stated above, that the Catchment areas of our rivers require to be covered with dense vegetation as trees help in absorbing, retaining and regulating the flow and checking soil erosion. It is needless to emphasise the need to grow adequate vegetation in catchment areas of rivers.

The total catchment of Machkund river is 855 sq. miles of which 568 sq. miles lie in our State.

It is proposed to afforest dended and poduced hill slopes in Machkund basin and aslo carry out Soil and Water Conservation works at a cost of 66.00 lakhs, as a centrally sponsored scheme.

Labour Amenities :—A scheme for providing adequate facilities for the labour engaged in works in forests is proposed at a cost of Rs. 1.00 lakh during the Third Five Year Plan. On the recommendation of the I. L. O. the Government constituted a Committee to study and report on the existing conditions of work and incidence of accidents in the timber industry in the State and suggest measures toimprove the conditions of work and to reduce the incidence of accidents in the light of the standards suggested by the International labour Organisation.

Wild Life :—Forest wealth includes not only the Flora but also the Fauna. Special interest attaches to the Wild Life associated with forests which serve as haven for a vast variety of game.

Reckless destruction of Wild Life in the recent past led to the disappearance of Wild Life to a large extent. The preservation of Wild Life is thus an immediate necessity and 4 Wild Life Sanctuaries are creatd for the purpose. An integrated Wild Life Bill is proposed to be introduced in the Legislature in the near future. An amount of Rs. 3.96 lakhs is provided during the Third Five Year Plan towards Wild Life conservation.

The need for a full-fledged Zoo in Andhra Pradesh is being fulfilled now with the estabishment of a Zoological Park on modern lines near Miralam tank within the twin cities at a total cost of Rs. 40.00 lakhs (non-recurring) and Rs. 3.96 lakhs (recurring). The work is in progress :

Forest Research is also receiving attention. There are six field research units distributed all over the State and during the Third Plan Farm Forestry and Soil Conservation Demonstration Centres are envisaged.

The Policy outlined above is aimed at attaining self sufficiency in forest resources within the shortest possible span of time.

With the addition of about 6000 sq.miles of Jagir, Zamindari forests and Panchayat forests, the forest area has become too unweildy to be efficiently managed by the existing staff. The overge area of the Forest Division in our State is 871 sq. miles whereas it is only 400 to 600 sqmiles in most of the States. As already stated the Department has expanded its activities to meet the demands of growing economy in the welfare state and the large and unweildy jurisdictions are not conductive to efficient administration. There is therefore, a need to reorganise the existing administrative units and increase the number of divisions and circles to cope with the situatioh.

To ensure proper protection in the valuable timber bearing divisions and ensure systematic working in the timber coupes, the Government have been considering the need to appoint some additional staff for checking and hammer-marking timbers before removal, in Telengana region. To start with some additional staff has been sanctioned for Adilabad District.

The Forest Guard is the backbone of the Department as he is primarily in charge of protection of forests entrusted to his care. In Andhra region, he is assisted by a Forest watcher but in Telengana he has to perambulate and protect this beat all alone. To give the neccessary assistance to the Forest Guards in Telangana and thus improve the protection of the forests, the question of appointing forest watchers in Telengana also, as in Andhra, is under active consideration of the Government.

Large timber bearing Bairoons (unreserves) which were originally left outside the Reserve boundaries in Telengana are found to be the easy targets of the smugglers and to give these Bairoon areas a measure of protection the Forest Department has been asked to taket hem over for protection and management. This has necessarily thrown a heavy burden on the already inadequate forest protective staff.

The large tracts of Jagir and Zamindari forests are being demarcated surveyed and notified under Forest Act and there is need to quicken this process to ensure early settlement on scientific management.

Forestry is a long term enterprise and the results of timely and propor action we take are reaped by the succeeding generations. We cannot be complacent in deriving increasing revenue without any planning for future. In order to obtain sustained or increasing returns

ferom forests and to perpetrate forest wealth for the prosperity of posterity, it is necessary to plough back a considerafile portion of the revenue we derive, into forests. Therefore, the demand whichis very modest compared to the needs of the forestry may please be voted without cut.

బడ్జెటు డిమాండు

మత్స్య పరిశ్రమశాఖ

యం. పళ్లంరాజు

డిమాండు XXI- మత్స్యపరిశ్రమ రూ. 40, 75, 800 ల గ్రాంటుకోసం 1962-63 బడ్జెటు డిమాండు.

సభాపతి మహాశయా !

"XXI — మత్స్యపరిశ్రమ" అనే పద్దుక్రింద ఈ డిమాండును సమర్పిస్తున్నాను.

దేశ ఆర్థిక వ్యవస్థలో మత్స్యపరిశ్రమ చాలప్రధానమైన పాత్ర వహిస్తున్నది. మనదేశానికి గల సహజ సంపదలలో ఇది ఒకటి. భారత దేశంలో సామాన్యుని ఆహారంలో మాంసకృత్తులు లోపించియున్నాయి. మాంసకృత్తులను చౌకగా అందజేసే ఆహారంగా చేపలు ఉపకరిస్తున్నాయి. మనదేశంలో దాదాపు పది లక్షల మంది బెస్తలు చేపలు పట్టుకుని జీవిస్తున్నారు. వీరేకాకుండ యింతకు మూడు, నాలుగు రెట్లమంది చేపలు పట్టడం ఉపవృత్తిగా పెట్టుకున్నారు. మనరాష్ట్రంలో సముద్రంలోను, జలాశయాలలోను చేపలు పట్టుకోడానికి సమృద్ధిగా జలసంపద వున్నది. మన రాష్ట్రానికి ఆరువందలమైళ్ల తీర ప్రాంతం వున్నది. దేశంలో ఏ రాష్ట్రానికి కూడా యింత తీర ప్రాంతం లేదు. ఈ జలాలను మనం ఇంకా పూర్తిగా వినియోగించుకోవడం లేదు. ఈ తీర ప్రాంతమే కాకుండా మన రాష్ట్రంలో ఎనిమిది లక్షల ఎకరాల మేర జలాశయాలు, మరో నాలుగు లక్షల మేర కయ్య ప్రాంతాలు వున్నవి. రాష్ట్రంలో సముద్రంలో చేపలు పట్టే బెస్తలు 1.76 లక్షలమంది వున్నారు. వీరు 350 గ్రామాలలో నివసిస్తున్నారు. వీరివద్ద రెండువేలపడవలు, 10, 504 వలలు ఉన్నవి. 1959-60 లో మత్స్య పరిశ్రమ వల్ల మన రాష్ట్రానికి మూడు కోట్లకు పైగా ఆదాయం లభించింది.

భారత దేశంలో రోజుకు ఒక్కొక్కరికి 6. 65 గ్రాముల మాంసకృత్తులు లభిస్తున్నట్లు అంచనా వేయబడింది. అందులో మూడవ వంతు చేపలమూలంగానే లభిస్తున్నది. నార్వే, జపాన్ వంటి దేశాలలో జాతీయ ఆదాయంలో అరవై శాతం వరకు మత్స్య పరిశ్రమ వల్లా, దానికి సంబంధించిన తదితర పరిశ్రమలవల్లనే వస్తున్నది. మన రాష్ట్రంలో కూడా మత్స్యపరిశ్రమలను అదే పద్ధతుల మీద అభివృద్ధి చేయవచ్చును.

మొదటి ప్రణాళికాంతం నాటికి మొత్తం దేశంలో చేపలు ఉత్పత్తి పది లక్షల టన్నులని అంచనా వేయబడెను. ఈ ఉత్పత్తి రెండవ ప్రణాళికాంతం నాటికి పధ్నాలుగు లక్షలకు పెరిగింది. ఇది మూడవప్రణాళికాంతం నాటికి పద్దెనిమిది లక్షలకు పెరగ గలదని ఆశించబడుతుంది. ఈ అధికోత్పత్తిలో 2/3 వంతు సముద్రజలాలనుంచే లభించగలదనే భావించ బడుతున్నది. మొదటి ప్రణాళికాంతం నాటికి దేశం మొత్తంమీద 650 పడవలకు యంత్రాలు అమర్చడం జరిగింది. రెండవ ప్రణాళికా కాలంలో మరో 850 పడవలకు యంత్రాలు అమర్చ బడినాయి. మూడవ ప్రణాళికా కాలంలో దేశం మొత్తంమీద 4,000 పడవలకు యంత్రాలను అమర్చటం లక్ష్యంగా పెట్టుకోబడింది. మూడవ ప్రణాళికా కాలంలో మన రాష్ట్రం రెండు వందల పడవలను నిర్మించడానికి ఉద్దేశిస్తున్నది.

రెండవ ప్రణాళికలో సాధించిన లక్ష్యాలను గురించి యీ దిగువ క్లుప్తముగా వివరించబడెను :—

(1) టి. సి. యం. క్రింద, బహుమతిక్రింద లభించిన రెండువందలయాభై టన్నుల కోల్డు స్టోరేజి యూనిట్ గల ఇరవై టన్నుల అయిసు ప్లాంటు విశాఖ పట్టణంలో పని ప్రారంభించింది. తూర్పు తీరంలో ఇంత పెద్ద ప్లాంటు మరెక్కడా లేదు. నాల్గు టన్నుల కెపాసిటీగల ఇదే విధమైన కోల్డు సోరేజి ఒకటి హైదరాబాదులో నెలకొల్పబడింది.

(2) 8. 47 కోట్ల చేప పిల్లలను సేకరించి వివిధ జలాశయాలలో నిల్వ వుంచడం జరిగింది. వీటివల్ల ఇరవైవేల టన్నుల చేపలు అదనంగా ఉత్పత్తి కాగల వని అంచనా వేయబడింది.

(3) మత్స్య శాఖ నిర్వహిస్తున్న పధ్నాలుగు క్యూరింగు యార్డులలో మొత్తం 6,133 మణుగుల చేపలు క్యూరు చేయబడెను.

(4) 37 యంత్రపు పడవలను నిర్మించి శిక్షణపొందిన బెస్తలకు వీటిని తగ్గింపు రేట్లకు ఇవ్వడం జరిగింది. ఈ ఏర్పాటు వల్ల సాలీనా 370 టన్నుల చేపలు అదనముగా ఉత్పత్తి కాగలవని ఆశించబడుతున్నది.

(5) ఈ ప్రణాళికా కాలంలో తొమ్మిది మత్స్య కేంద్రాలు నిర్మించ బడ్డాయి.

(6) చేపలు పట్టడంలో ఆధునిక పద్ధతుల్ని గురించి 122 మంది బెస్తలకు శిక్షణ ఈయబడింది.

(7) 100 నైలాన్ వలలు, 1337 పౌన్ల ఉరిలిన్‌లను బెస్తలకు తగ్గింపు రేట్లచొప్పున సరఫరా చేయబడెను. దీనివల్ల అదనముగా 2033 టన్నుల చేపలు ఉత్పత్తి కాగలవని ఆశింప బడుతున్నది.

(8) ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయటంద్వారా మూడు బ్లాకులు మత్స్య పరిశ్రమాభివృద్ధి కార్యక్రమాన్ని తీవ్రతరం చేసేపని చేపట్టబడింది.

(9) 'పెప్టోన్' అనేది సులభంగా జీర్ణమయ్యే మాంసకృత్తులను అందజేస్తుంది. దీనిని బయోలాజికల్ లేబరెటరీలో ప్రయోగాత్మకముగా తయారు చేయడం జరిగింది. ఇప్పుడు మార్కెటింగుకోసం దీనిని పెద్దయెత్తున వ్యాపార సరళిలో తయారు చెయ్యాలని సంకల్పించబడింది.

(10) చేపలను క్యూరు చేయడానికి బెస్తలకు ఉప్పు ఉచితంగా సరఫరా చేయబడుతుంది. ఇలాచేస్తున్నది మనరాష్ట్రం ఒక్కటే.

మూడవ పంచవర్శ ప్రణాళిక

మత్స్య పరిశ్రమాభివృద్ధికై ఆంధ్రకు రు. 94.50 లక్షలు, తెలంగాణాకు రూ. 20.50 లక్షలు మొత్తం రూ. 115 లక్షలు కేటాయించబడెను. ఈ మొత్తం సరిపోదు. 1961-62 వ సంవత్సరానికి రూ. 14.62 లక్షల మొత్తం కేటాయించగా రూ. 16.11 లక్షలు ఖర్చుచేయడం జరిగింది. ఆంధ్రలో రూ. 13.74 లక్షలు తెలంగాణాలో, రూ. 2.37 లక్షలు ఖర్చుచేయబడింది.

ఈ పరిశ్రమకు సంభంధించిన ముఖ్యాంశాలు 1961-62 సాధించిన లక్ష్యాలు ఈ క్రింద పొందు పరుపబడెను.

30 పడవలకు యంత్రాలు అమర్చబడినాయి. ఆధునిక పద్ధతులపై చేపలు పట్టడంలో 40 మంది బెస్తలకు శిక్షణ యివ్వబడింది.

207 లక్షల చేపపిల్లల్ని కేంద్రాలలో ఉత్పత్తి చేయటం, సహజ వనర్లనుంచి సేకరించటం వాటిని వివిధ జలాశయాల్లో వదలటం జరిగింది.

38.43 లక్షల చేపపిల్లలు ప్రైవేటు పార్టీలకు సరఫరా చేయబడ్డాయి. వాటి అమ్మకం వల్ల రూ. 72.089 మొత్తం లభించింది.

17,534 పౌన్ల నైలాన్ ట్వయను దారాన్ని బెస్తలకు పంపిణీచేసే నిమిత్తం స్టీకరించడం జరిగింది. దీని అవసరం యింకా ఎక్కువగా ఉన్నప్పటికి విదేశ మారక ద్రవ్యం తగినంతగా లభించకపోవటం వల్ల సరఫరాలో చాలినంతగా చేయలేక పోతున్నాం.

ఈ శాఖలో పనిచేసే ప్రత్యేక యూనిట్లు రిజర్వాయరులో నుంచి 87,974 కిలోగ్రాముల చేపలు పట్టారు.

1961-62 లో ఈశాఖ ప్రత్యక్ష రాబడులు ప్రతిపథకం క్రిందకూడా బాగా పెరిగాయి. గత సంవత్సరం కంటె రాబడి 58 శాతం అధికమైంది. సిబ్బంది కయ్యే వ్యయంలో 15 శాతం మేరకు పొదుపు చేయటం జరిగింది. ప్రణాళికలో కోత జరిగినప్పటికి ప్రతిపథకం క్రింద భౌతిక లక్ష్యాలను సాధించటమేకాదు, అధిగమించటంకూడా జరిగింది. ఈశాఖ తన కార్య కలాపాలద్వారా సుమారు 80 వేల టన్నుల చేపలను జలాశయాలనుంచి 1,50,000 టన్నుల చేపలను సముద్రము నుంచి పట్టడానికి తోడ్పడింది. మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఈ శాఖ వారి పథకాల మూలంగా చేపల ఉత్పత్తి జలాశయాలలో మరో 30,000 టన్నులు

సముద్ర జలాలలో 3,800 టన్నులు అధికమౌతుంది. దాని మూలంగా రూ. 3.38 కోట్ల ఆదాయం లభిస్తుంది.

ఎగుమతులు:— తీరప్రాంతాలలోను, కయ్యి ప్రాంతాలలోను మేలు రకపు చేపలు, ముఖ్యంగా రొయ్యలు అపారంగా లభిస్తాయి. భారత ప్రభుత్వం వ్యవసాయ యంత్రాంగ శాఖవారి మార్గదర్శకత్వం క్రింద ఎగుమతులను ప్రత్యేకించి చలవచేసిన ప్రాసెస్‌చేసిన రొయ్యల ఎగుమతిని వృద్ధిచేయటానికి తీవ్ర ప్రయత్నాలు చేయబడుతున్నాయి. విశాఖపట్నం "కోల్డు స్టోరేజి" లో ఏర్పాటు చేయబడుతున్న డీప్ ఫ్రీజు యూనిట్ ప్రైవేటు సంస్థలు ఎగుమతికోసం రొయ్యలను చలవ చేయడానికి తోడ్పతుంది. అప్పుడే ఒక ప్రైవేటు సంస్థ ప్రయోగాత్మకంగా చలవ చేసిన ఒక టన్ను రొయ్యల్ని విశాఖపట్టణం నుంచి అమెరికాకు ఎగుమతి చేసింది కూడా. ఆకివీడు ప్రాంతం నుంచి పులికట్టప్రాంతం నుంచి ఎండు రొయ్యలు, సగం ఎండిన రొయ్యలు, కలకత్తా మద్రాసు, రేవులగుండా బర్మాకు దూరప్రాంతానికి ఎగుమతి చేయబడుతున్నాయి. ఈ వర్తకం విస్తృతం చేయబడుతుంది.

1962-63 బడ్జెట్‌లో రూ. 40.75 లక్షల మొత్తం ఖర్చు పెట్టదలచారు. ఇందులో రూ. 17.83 లక్షల మొత్తం ప్రణాళికా పథకాలకు రూ. 22.9 లక్షల మొత్తం ప్రణాళికేతర పథకాలకు వినియోగించ బడుతుంది. రూ. 6.13 లక్షల మొత్తాన్ని వివిధ పథకాలక్రింద ఋణాలుగా ఇవ్వడానికి ప్రతిపాదించ బడుతుంది. మత్స్య పరిశ్రమలో శిక్షణ, మత్స్య కేంద్ర స్థాపన చేప పిల్లల సేకరణ పంపిణీ పడవలకు యంత్రాలు అమర్చడం ఐసు-కమ్-కోల్డు స్టోరేజి ప్లాంట్లస్థాపనఫిష్‌హార్బర్ల నిర్మాణం షార్కు-లీవర్ అయిల్ ప్లాంట్లుస్థాపన చేపలుపట్టటానికి కృత్రిమ దారపు వలలు, నైల్వాన్ తప్పలు, గాలాలు మొదలైన అవసరాలను తీర్చటం, విస్తరిత అహారపుష్టి కార్యక్రమాన్ని 20 బ్లాకులలో అమలు పర్చటం, నాగార్జునసాగర్ వద్ద మత్స్య కేంద్రాన్ని స్థాపించడం రిజర్వాయర్లలో చేపలను వృద్ధిచేయడం మొదలైన అనేక పథకాలను ఈ శాఖ అమలు జరప సంకల్పించినది.

పడవలకు యంత్రాలనమర్చే కార్యక్రమం క్రింద 30 యంత్రాలు అమర్చిన పడవలను సరఫరా చేయటానికి అప్పు సబ్సిడీపద్ధతిపై 20,000 పౌన్ల కృత్రిమ నారతాళ్లను, 50 తెప్పలకు దూలాలను, 10,000 గాలాలను పంపిణీచేయటానికి ఉద్దేశించారు. 624 లక్షల చిన్న చేపలను 173 లక్షల చేప పిల్లలను సేకరించ డానికి రిజర్వాయర్లనుండి 1.65 లక్షల కిలోగ్రాముల చేపలను పట్టడానికి 2,000 కిలో గ్రాముల షార్కు-లీవర్ ఆయిల్ తీయటానికి కూడా ప్రతిపాదించ బడింది. రూ. 1.6 లక్షలు విలువ చేసే చేప పిల్లలను అమ్మడానికి కూడా ఉద్దేశించబడింది. చెరువులద్వారా రూ. 8.00 లక్షలు లభించగలదని ఆశించ బడుతున్నది.

వచ్చే మూడు సంవత్సరాలకు కార్యక్రమం

రాష్ట్రంలో ఐదు ప్రాంతీయ చేప పిల్లల కేంద్రాలను నెలకొల్పడానికి ఈ శాఖ ఉద్దేశిస్తున్నది. చిన్న చేపల దశనుండి చేప పిల్లలవరకు కనీసం 30 శాతం

జీవించి ఉండేటట్లు చూడడం ఈ శాఖవారు చేప పిల్ల పెంపకం విషయంలో లక్ష్యంగా పెట్టుకున్నారు. 1960 లో ఈ రేటు 5 శాతం మాత్రమే ఉంది. 1961లో కొన్ని కేంద్రాలలో 40 శాతం ఉండటం వల్ల మొత్తం మీద సగటున 14 శాతం కల్పించి. జెన్తల స్థితిగతులను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో చెరువులను మూడు సంవత్సరాల దీర్ఘకాలిక కౌలుకు యివ్వడానికి ఉద్దేశించ బడింది. అందువల్ల వారికి చెరువు మీద యాజమాన్యపు హక్కు లభిస్తుంది. చెరువులను శుభ్ర పర్చుకోవడానికి కూడా పూనుకుంటారు. చేపలు పెంపకంలో ద్విగుణీ కృతమైన ప్రోత్సాహన్ని ఇవ్వడానికి ఉద్దేశించ బడింది. దాని వల్ల మంచి రకం చేప పిల్లలు లభ్యమవుతాయి. బాంకాకు నుంచి తెచ్చిన "మిర్రర్ కార్ప్" అనే కొత్త రకం చేపలను విరివిగా నిలవచేయటానికి కూడా ఉద్దేశించ బడింది. ఇది సంవత్సరం పొడుగునా విస్తారముగా గుడ్లను పెడుతూఉంటుంది. కనుక నిరంతరం ప్రవహించే నీటిలో ఎల్లప్పుడూ నిల్వచేసే సమస్య తీరుతుంది. 200 పడవలను నిర్మించటానికి 1700 నైలాన్ వలలను పంచటానికి కార్యక్రమం ఏర్పాటయింది. మనకు కావలసిన వాటిని దేశంలో తయారు చేసుకోగలిగే వరకు మెరీను డీసెల్ ఇంజన్లు నైలాన్ దారం విదేశాలనుంచి తెప్పించుకోవలసి వుంటుంది. శాఖా ప్రణాళికలో విదేశ మారక ద్రవ్యం అవసరం అవుతుంది. వీటికయ్యే ఖర్చు మాత్రమే నిజాంసాగర్, సూర్యాపేట, కాకినాడ, ఆకివీడు కృష్ణా పట్టణాలలో కోల్డు స్టోరేజి సౌకర్యాలు లభ్యమవుతాయి. విశాఖ పట్టణంలో ప్రస్తుతం వున్న కోల్డు స్టోరేజి ప్లాంటుకు డీప్ ఫ్రీజింగ్ యూనిట్ కూడా చేర్చ బడుతుంది. నెల్లూరు, విశాఖపట్టణం, హైదరాబాదుల మధ్య ఇన్సులేటెడ్ వేన్‌లను నడపవలసిందిగా రైల్వే వారిని కోరుతున్నారు. మొట్ట మొదటి ఫిషరీస్ హార్బర్ కాకినాడలో, నెలకొల్పబడుతూంది. నిర్వహణలో ఆలస్యం జరుగకుండా ఉండేటందుకు సంబంధించిన అధికారులందరితో పరిశీలక బృందం ఏర్పాటు చేయబడుతుంది.

ముగింపు :—

ఈ సంవత్సరంలోను రానున్న సంవత్సరాలలోను విదేశీ సహకారంతో డీప్ సేఫింగ్ కంపెనీని నెలకొల్పటం మీద అమూల్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని దేశానికి సంపాదించేటందుకుగాను రొయ్యలను మంచిరకం చేపలను ఎగుమతిని అధికం చేయడంమీద ఈ శాఖవారు గట్టిగా కృషిచేయడానికి వుద్దేశిస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలోని రిజర్వాయరులను దశలవారిగా అభివృద్ధి కాగలవని ఆశింపబడుతున్నవి. యిదివరకే నిజాంసాగర్ రిజర్వాయరు ఒక టన్ను చేపలను ప్రతిరోజు అందజేస్తున్నది. నైలాను ఫిలమెంటు ప్లాంటు నైలాను స్పిన్నింగు ట్విస్టింగు ప్లాంటు మెరయిన్ డీసిల్ యింజను ఫ్యాక్టరీ కోల్డు స్టోరేజి ఐసు ప్లాంటు షార్కు లివరు ఆయిలు ప్లాంటువంటి మత్స్య పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన పరిశ్రమలను, ఉప పరిశ్రమలను నెలకొల్పుకొనే విషయాల్లోకి ప్రైవేటు వ్యాపారస్తులకు కూడా ఈశాఖవారు సలహాలిస్తారు.

ఈ విధంగా మత్స్య సంపదను మత్స్య పరిశ్రమకు సంబంధించిన ఉప పరిశ్రమలను సాధ్యమైనంత అధికంగా అభివృద్ధిపరచే వుద్దేశంతో ఈ శాఖవారు ఈ పరిశ్రమ పట్ల ఆసక్తిగల ప్రజలు కలిసి మెలిసి సహకార భావంతో కృషి చేస్తారు.

పశుసంవర్థకశాఖ-డిమాండు

1962-1963

మళ్లిపూడి పళ్లంరాజు

సభాపతి మహాశయా!

పారిశ్రామికీకరణకై మనం ఎంతో తీవ్రంగా కృషిచేస్తున్నప్పటికీ మన జాతీయ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉన్నదని, మరి కొన్ని దశాబ్దాలవరకు అలాగే ఉండగలదని, చెప్పడం అసత్యమేమీ కాదు. వ్యవసాయం పశుసంవర్థనతో సన్నిహితంగా ముడిపెట్టబడకపోతే అది అర్థరహితంగా ఉంటుందనడంకూడా సత్యమే. పశుసంవర్థన యొక్క ప్రాముఖ్యాన్ని గురించి జాతీయ ఆర్థిక వ్యవస్థలో దాని స్థానాన్ని గురించి నేను ఎక్కువగా చెప్పనవసరం లేదు. అదీగాక ఈరోజు నేను చేయదలచిన ఈ క్లుప్తమైన ప్రసంగంలో ఈ విషయాన్ని నేను పూర్తిగా విశదీకరించలేనుకూడ. వ్యవసాయాన్ని సుప్రతిష్ఠితం చేసేటందుకు అవసరమైన సాంకర్షిక శక్తిని చేకూర్చడం, ఆరోగ్యవంతమయిన జాతి నిర్మాణానికి గాను ప్రజలు తీసుకొనే ఆహారంలో పుష్టిని అభివృద్ధిపరచడం—చర్మాలు, తోళ్ళు ఎగుమతిచేయడంద్వారా ఎంతో అవసరమైన డాలర్లను సంపాదించడం అన్నవి—మనం పెట్టుకున్న ముఖ్యమైన మూడు ఆశయాలు, లక్ష్యాలు అని ఇక్కడ చెప్పితే చాలు.

ఆహార ఉత్పత్తిని గరిష్ఠ పరిమితికి పెంచే కార్యక్రమానికి అత్యంత ప్రాముఖ్యం ఉన్నందువల్ల పశుసంవర్ధన సాంకర్షిక శక్తిని సమకూర్చడం ద్వారా ప్రముఖపాత్ర వహించవలసి వుంటుంది. యాంత్రిక వ్యవసాయం ఎంత అభిలషణీయమైనప్పటికీ మనదేశంలో దానిని అవలంబించటం నేడే కాదు ఇంకా చాలా కాలంవరకు సాధ్యంకాదు. మన జాతీయ వ్యవసాయ కార్యకలాపాలకు 30 నుండి 40 లక్షల వరకు అశ్వశక్తి, ప్రధానంగా సాంకర్షిక కార్యాలకోసం కావలసి వుంటుందని అంచనా వేయబడింది. ఈ శక్తిని కేవలం ఎడ్లమూలంగానే సమకూర్చుకోవలసి వుంటుంది. మొత్తంమీద జాతీయ స్థాయిలో సుమారు 7 కోట్ల ఎడ్లు మనకు అవుసరమవుతాయని అంచనా వేయబడింది. ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంత వరకు సాంకర్షిక శక్తి పరిస్థితి దేశంలోని అనేక ఇతర ప్రాంతాలలోకంటే చాల మెరుగ్గా ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అయినప్పటికీ పశువుల సంఖ్యను పెంచడానికే కాకుండా వాటి నాణ్యాన్ని పెంచేటందుకు కూడ సర్వ ప్రయత్నాలు చేయబడుతున్నవి. పెంపకం, పోషణ, వ్యాధుల నివారణ విషయాలలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంద్వారా నాణ్యాన్ని అభివృద్ధిపరచడానికి సంకల్పించబడింది,

ఇక పెంపకం విషయంలో సంతానోత్పత్తికి పనికొచ్చే ఆవుల, గేదల స్థాయిని పెంచడం కోసం అఖిలభారత కీలక గ్రామీణపథకం క్రింద, కీలకగ్రామా కేంద్రాలను మనం ఏర్పాటు చేసుకున్నాం. ఒక్కొక్క కేంద్రము సంతానోత్పత్తికి అర్హమైన అయిదారు వేల ఆవులకు, గేదెలకు ఉపయోగపడుతున్నది. ఇంతేకాకుండా పశువుల పెంపకం విషయంలో త్వరితగతిని అభివృద్ధి సాధించడం కోసం ఏటా సుమారు 300 మేలుజాతి ఆబోతులు రాష్ట్రంలో సబ్సిడీ పద్ధతిపై పంపకం చేయబడుతున్నవి.

కేంద్ర ప్రభుత్వం ప్రసిద్ధిచెందిన ఒంగోలు జాతి పశువుల శక్తినిగుర్తించి "పెంపకపు ప్రయోగ పథకం" అనే ఒక పథకాన్ని మొదటిదశ క్రింద రు.14 లక్షల ఖర్చుతో అమలుపరచేటందుకు సమ్మతించటం ఎంతో ముదావహమైన విషయం. ఈ పథకం క్రింద అయ్యే ఖర్చును చాలావరకు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. అనావృష్టి పరిస్థితులకు తట్టుకోగలిగి పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండేటట్లుగా ఈ ఒంగోలు జాతి పశువుల స్థాయిని అభివృద్ధిపరచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం.

పశువుల సంఖ్యను అధికం చేయడానికి మనం చేసిన నిరంతర కృషి ఫలించిందనడానికి ఈ దిగువ ఇచ్చిన అంకెలు నిదర్శనం :—

1956 లో పశువుల సంఖ్య 11.2 మిలియన్లు కాగా 1961 లో ఉన్న పశువుల సంఖ్య 12 మిలియన్లు. అంటే పశువుల సంఖ్య సుమారు 8 శాతం హెచ్చిందన్నమాట. ఇందులో కేవలం పనిచేసే ఎద్దులే 1956 లో 45.5 లక్షలు ఉండగా 1961 లో సుమారు 50 లక్షలు ఉన్నవి. అంటే వీటి విషయంలో 10.88 శాతం పెరుగుదల కన్పించింది.

ఆ విధంగా మొత్తంమీద చూస్తే మన రాష్ట్రం ఇప్పట్లో మెరుగైనస్థితిలో ఉన్నప్పటికీ ఈ విషయంలో ఊరక కూర్చోలేదని స్పష్టమౌతుంది. అంతేగాదు మూడవ, నాలుగవ ప్రణాళికల కాలంలో వ్యవసాయ కార్యకలాపాలు తీవ్రతరం చేసేకొద్దీ ఎడ్ల అవసరం అధికమవుతుందన్న సంగతిని దృష్టిలో పెట్టుకొని ఎడ్ల నాణ్యతను, సంఖ్యను అభివృద్ధిచేసేటందుకు ఈ రాష్ట్రం అన్ని చర్యలనూ తీసికొంటున్నది.

ఈ ప్రజల ఆహారపుష్టిని పెంచే విషయంలో ఈ శాఖ నిర్వహిస్తున్న కార్యకలాపాలతో పాల సరఫరా అగ్రస్థానం వహిస్తున్నది. ఆరోగ్య రక్షణకు తగినన్ని పాలు సేవించవలసిన ఆవశ్యకతను గూర్చి నేను అంతగా చెప్పనవసరం లేదు. అనాదినుంచి మనకు గోవు పట్ల ప్రేమ, అనుబంధం ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తు మన పాలదిగుబడి ప్రపంచంలోకల్లా చాల తక్కువ కావడం శోచనీయము. రోజుకు తలసరి పాలవాడకం 10 ఔన్సులు—ఇదే ఎంతో తక్కువ ఉండాలని మనం లక్ష్యంగా పెట్టుకొన్నప్పటికీ దేశం మొత్తానికి రోజుకు 50 లక్షల టన్నుల పాలు కావాల్సి వుంటుంది. కాని ప్రస్తుతం మనదేశంలో రోజుకు సుమారు 50 లక్షల టన్నుల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. ఆంధ్ర

ప్రదేశ్‌లో మాత్రం పాలవాడకం జాతీయ స్థాయికన్నా కొంచెం ఎక్కువగా ఉన్నది. జాతీయ స్థాయిలో తలసరి పాలవాడకం సగటున 5 ఔన్సులు మాత్రమే కాగా ఇక్కడ తలసరి వాడకం 5, 6 ఔన్సులు. రాష్ట్రంలో పాల ఉత్పత్తి సంవత్సరానికి సుమారు 1.55 మిలియను టన్నులు. పెద్ద తరహా పాడి పథకాలు అమలు జరగనందువల్ల సక్రమమైన ఏర్పాట్లేవీ లేవు. ఈ కారణంగా పాలను సత్వరంగా పంపకం చేయడానికి వీలవడంలేదు. అందువల్ల పాలలో చాలభాగం నేయి, కోవా, వెన్న మొదలయిన పాడి వస్తువులుగా మార్చడం జరుగుతున్నది. పాలవాడకం ఎంతో తక్కువ స్థాయిలో ఉన్న ఇప్పటి పరిస్థితుల్లో ఇది ఎంత మాత్రం వాంఛనీయం కాదు. ఇప్పట్లో ఇతర రాష్ట్రాలకు సుమారు 2 నుండి 3 కోట్ల రూపాయలు విలువ చేసే నేయిని ఈ రాష్ట్రం ఎగుమతి చేస్తున్నది. ఇందులో అధిక భాగం కృష్ణా డెల్టా నుండి ఎగుమతి అవుతున్నది.

పాల ఉత్పత్తి విషయంలో ఆవులు మెరుగా, గేదెలు మెరుగా అన్న వివాదం జోలికి పోకుండా వాస్తవ విషయాన్ని గమనించి చూస్తే ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఆవుల కంటే గేదెలు రెండింతలు ఎక్కువగా పాలు ఇస్తున్నాయి. ఈ విషయం దిగువ ఇచ్చిన అంకెలవల్ల విదితమౌతుంది.

ఆవు పాలు మొత్తం ఉత్పత్తి అంచనా 6.65 లక్షల టన్నులు కాగా, గేదె పాల మొత్తం ఉత్పత్తి 12.81 లక్షల టన్నులు.

ఇక సాంకేతిక రంగంలో పశుసంవర్ధన శాఖ మన ఆవుల, గేదెల యొక్క ఉత్పాదక శక్తిని అధికం చేసేటందుకు చర్యలను తీసికొంటున్నది. కీలక గ్రామ పథకం యొక్క మూల సూత్రం కూడ ఇదే. పెంపకపు కేంద్రాల సంఖ్యను అధికం చేయడం ద్వారాను, రాష్ట్రంలో స్థాపించిన 14 పశు గణక్షేత్రాలలో మేలు జాతి ఆబోతులను గ్రామీణ ప్రాంతాల్లో పంపకంచేయడం కోసం ఉత్పత్తి చేయుట ద్వారాను ఇది సాధింపబడుతున్నది.

పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులు అవలంభించడాన్ని, వాటికి సమానంగా మేత పెట్టడాన్ని ఈ శాఖ ప్రచారం చేస్తున్నది. వీటికి తగిలే వివిధ వ్యాధులను కట్టుదిట్టంగా నిరోధించేటందుకు తగిన చర్యలను కూడ ఈ శాఖ తీసికొంటున్నది. ఈ చర్యల ఫలితాలను పాల ఉత్పత్తి పెరుగుదలను బట్టి లెక్క గట్టవచ్చును. 1956 లో పాల ఉత్పత్తి మొత్తం 18.55 లక్షల టన్నులు కాగా 1961 లో ఉత్పత్తి చేసిన పాలు 19.60 లక్షల టన్నులు. అనగా పాల ఉత్పత్తి 5.7 శాతం పెరిగిందన్నమాట.

ఈ శాఖ పేద ప్రజలను, వారి పాల అవసరాన్ని గుర్తించి, చౌక రకపు మేక పాలఉత్పత్తిని అధికం చేయడానికి చర్యలు తీసుకొంటూ ఉన్నది. పాలిచ్చే మేకలకయ్యే ఖర్చు ఏమంత ఎక్కువగా వుండదు కాబట్టి రైతులు కొన్ని పాలిచ్చే మేకలను వుంచుకొనడం తేలిక కాబట్టి ఈ సమస్యను పరిష్కరించడం జరుగుతున్నది.

ఉత్పత్తి ఎంత ముఖ్యమో పంపిణీ కూడ అంతే ముఖ్యం. అందువల్ల పంపిణీ విషయంలో ఏకీకృత పాల పథకాన్ని తయారు చేసుకుంటున్నాం. పూర్తి అవడంతో అది దేశంలోని ప్రధాన పథకాలలో ఒకటి అవుతుంది. ఈ పథకం అంతమంగా రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సరఫరా చేయడానికి ఉద్దేశిస్తున్నది. ఈ పథకం కృష్ణా డెల్టాలో పాల ఉత్పత్తికి ఉండే బ్రహ్మాండమైన అవకాశాలను వినియోగించుకోవడానికి ముఖ్యంగా ఉద్దేశించ బడింది. ఈ ప్రాంతంలోని మిగులు పాలు గిట్టుబాటు కాని చిల్లర పాల పదార్థాలను ఉత్పత్తి చేయడం మూలంగా వృథా అయిపోతున్నాయి. విజయవాడ నుండి సరఫరా అయ్యే పాలను కలుపుకొని జంటనగరాలకు మొదట 50 వేల లీటర్ల పాలు సరఫరా చేయబడతాయి. అవి అంతమంగా మూడవ ప్రణాళిక ఆఖరుకు 1.25 లక్షల లీటర్లకు పెరుగుతుంది. ఈ పథకాన్ని అమలు జరపడం వాస్తవంగా గత సంవత్సరమే ప్రారంభమయింది. అప్పటి నుండి నిర్మాణాల పనులు శీఘ్రగతిని జరుగుతున్నాయి. పామర్రు, హనుమాన్ జంక్షన్, వీరంకి లాకు వద్దఉన్న మూడు శీతలీకరణ యంత్రాల బేస్ మెంటు పని ఇదివరకే పూర్తయింది.

జంట నగరాల్లో గత సంవత్సరం రోజుకు 2,000 మొదలుకొని 3,000 లీటర్లవరకు పాలు సరఫరా చేయబడగా పైలట్ పథకం క్రింద ప్రయోగాత్మకంగా ఇప్పుడు రోజుకు 5,500 మొదలుకొని 6,500 లీటర్ల వరకు పాలు సరఫరా చేయబడుతున్నాయి. ప్రభుత్వం వారు ఒక సమగ్రమైన పాల సలహా బోర్డు ఏర్పాటు చేశారనే విషయాన్ని బట్టిచూస్తే పాలను సక్రమంగాను, సముచితంగాను పంపిణీచేసే విషయానికి ఉండే ప్రాధాన్యం సుస్పష్టమవుతుంది. ఈ ముఖ్య సమస్యకు సంబంధించిన అన్ని అంశాలకు ఇది వర్తిస్తుంది.

మానవుని ఆహారంలో పుష్టిని, పోషక పదార్థాలను పెంపొందించే విషయంలో పశు సంవర్ధక శాఖ వారు చేసిన మరో ముఖ్యమైన కృషి ఏమిటంటే మాంసం, గ్రుడ్ల వాడకాన్ని అధికంచేయడం. సామాన్య భారతీయుని భోజనంలోని అవశ్యకంగా ఉండవలసిన పుష్టికర ఆహారాలు లోపించి వుంటున్నాయి. ఈ కృషి ప్రాముఖ్యాన్ని నొక్కిచెప్పవలిసిన అవసరంలేదు. అది జీవన ప్రమాణాన్ని పెంచడానికి మనం చేస్తున్న కృషిలో ప్రధానాంశం. దాని మూలంగా ఆహార ధాన్యాల మీద అధిక మవుతూ ఉన్న గిరాకీ ఒత్తిళ్లను తగ్గించడానికి కూడ వీలు పడుతుంది. ఈ విధానాన్ని పురస్కరించుకొని పశు సంవర్ధక శాఖవారు అనేక పథకాలను చేపట్టారు. ఆ పథకాల మూలంగా 1956-61 కాలంలో మాంసం ఉత్పత్తి సుమారు 9.8 శాతానికి పెరిగింది. కోళ్లు, బాతులు మొదలైన వాటి మాంసాన్ని చౌక ధరలో విడిగా ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలను పరిశీలించేటందుకు విదేశాలనుండి వైట్-రాక్స్ జాతి కోడి పిల్లల ప్రత్యేక రకాలను దిగుమతి చేసుకొని, పచన మాంసం వాడకాన్ని ప్రచారంలోకి తేవడానికి ప్రయోగాలు చేయబడుతున్నాయి. మన స్థానిక ఎస్సేల్ జాతి కోళ్లను ఈ వైట్ రాక్స్ జాతి కోళ్లతో త్రొక్కించేడానికి గల అవకాశాలను పరిశీలించడానికై చాలా పెంపకపు ప్రయోగాలుకూడ అనేకం ప్రస్తుతం చేపట్టబడినాయి. ఎస్సేల్స్ జాతి విషయంలో ఈ రాష్ట్రానికి

ప్రముఖస్థానం ఉంది. మేలు రకం ఎస్సేల్సును ఉత్పత్తి చేయటంలో ఈ రాష్ట్రం అగ్రగామిగా వుందని అంగీకరించబడింది. మేలు రకపు మాంసం విషయంలో ఈ జాతికి గల అవకాశాలను పరిశీలించడానికై ఒక ప్రత్యేక పథకం, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ వారు ప్రతిపాదించిన పథకం క్రింద, ఈ రాష్ట్రంలో చేపట్టబడుతున్నది. భారత దేశంలో చేపట్టబడిన ఇటువంటి పథకాలలో ఇదే మొదటిది.

ఈ ఉద్యమంలో ఒక భాగంగా మేలురకపు సీమ పందులను పెంచి పంది మాంసం ఉత్పత్తిని అధికం చేయడానికి గల అవకాశాలు పరిశీలించబడుతున్నాయి. ఉత్పత్తి అయ్యే పంది మాంసానికి మంచి మార్కెటు వుండేటట్లు చూడడానికి గాను, పంది మాంసం భుజించటానికి నైతికాభ్యంతరం లేని వారి మధ్య దాని వాడకాన్ని ప్రచారం చేయడానికి గట్టి కృషి జరుగుతున్నది. ఎగుమతి అవకాశాలను కూడా అన్వేషించడం జరుగుతున్నది.

పశువుల ఆరోగ్యాన్ని సక్రమంగా కాపాడి వాటి ఆయుర్దాయాన్ని హెచ్చిస్తేనే తప్ప వాటి సంఖ్యను పెంచినంత మాత్రాన లేక వాటి నాణ్యతను అభివృద్ధిచేసినంత మాత్రాన ఏమి ప్రయోజనంచేకూరదు. కాబట్టి జంతువుల ఆరోగ్య విషయంలో, చికిత్సకు వ్యాధినిరోధానికి సంబంధించిన కార్యకలాపాలను డిపార్టుమెంటు వారు అధికం చేశారు. ప్రస్తుతం 573 పశువైద్య సంస్థలున్నాయి. అందులో 37 సమస్త సదుపాయాలతో కూడిన ఆసుపత్రులున్నాయి. పై సంస్థల్లో 55 గత సంవత్సరంలో స్థాపించ బడ్డాయి. ఈ సంవత్సరంలో ప్రస్తుతం వున్న 103 పశు వైద్య ప్రథమ చికిత్సా కేంద్రాలను గ్రామీణ పశు వైద్య డిస్పెన్సరీల స్థాయికి పెంచడమే కాక మరో 33 పశువైద్య శాలలను ప్రారంభించడానికి ఉద్దేశించ బడింది. రాష్ట్రంలోని మారుమూల ప్రదేశాలకు పశువైద్య సహాయాన్ని అందజేయడంలో డిపార్టుమెంటువారు చేసిన కృషికి గ్రామీణ ప్రజలనుండి బ్రహ్మాండమైన ప్రోత్సాహం దానంతట అదే వచ్చింది. అనేక కేంద్రాల్లో కొత్త వైద్యశాలలు, కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు మొదలైన వాటిని ప్రారంభించడానికి భూములు, భవనాలు, డబ్బు రూపంలో ఉదారంగా విరాళాలివ్వడానికి ప్రజలు ముందుకు వచ్చారు.

నిరంతర పరిశోధన, తగినంత పరిజ్ఞానం లేకుండా ఎటువంటి సాంకేతిక కృషి కాని ఎంతో కాలం మనజాలదు. రాష్ట్రంలో హైదరాబాదులోను, తిరుపతిలోను ప్రస్తుతమున్న రెండు పశువైద్య కళాశాలల్లోను, విశాఖపట్టణం, హైదరాబాదుల్లో ఉన్న రెండు పాఠశాలల్లో కూడా జరిపిన కృషి ద్వారా, డిపార్టుమెంటు వారి కార్య కలాపాలకు సంబంధించిన ఈ అంశం శక్తిని పుంజుకోగలిగింది. కళాశాలలు పశువైద్య పట్టభద్రులకు శిక్షణ నిస్తుండగా పాఠశాలలు లైవ్‌స్టాక్ ఇనస్పెక్టర్లను తయారు చేస్తున్నాయి. కళాశాలల ప్రమాణాలను అభివృద్ధి పరచడానికి తిరుపతి కళాశాలల్లో ఆచార్య పీఠాన్ని ఏర్పాటు చేయడంతోబాటు ఆరు వరకు రీడర్ల పదవులనుకూడా ఏర్పాటు చేయడం జరిగింది.

పరిశోధన విషయంలో సాధారణంగా పశుగణానికి వచ్చే వివిధ వ్యాధులకు కారణాలను,వాటికి చికిత్సల గురించి నిరోధక చర్యల గురించి పరిశోధించడానికి హైదరాబాదులోని విస్తరిత పశు వైద్య జీవశాస్త్ర పరిశోధనా కేంద్రంలో ప్రారంభించడమే కాకుండా రాష్ట్రం అంతటా ఈ వ్యాధులను ఎదుర్కోడానికి వెటర్నరీ బైలాజికల్ పదార్థాలను ఉత్పత్తి చేయడానికి ఎంతగానో కృషి జరుగుతున్నది. పశు గణాల ఉత్పాదక శక్తిని, నాణ్యతను పెంపొందించే ఉద్దేశంతో పశుగణక్షేత్రాలపై పరిశోధనను కూడ ప్రారంభించడం జరిగింది.

పశువులకు వచ్చే వ్యాధులను నిరోధించే విషయంలో పశువులను ఘోరంగా తుడిచి పెట్టే వ్యాధి అయిన గాళ్లవ్యాధిని జయప్రదంగాను, సమూలంగాను నిర్మూలించడంలో మనరాష్ట్రం ప్రముఖస్థానాన్ని ఆక్రమిస్తున్నది. భయానకమైన గుర్రపు వ్యాధిని కూడా మనం తుడిచి వేయగలిగాం.

పరిపాలిక విషయాలకు సంబంధించి—డిపార్టుమెంటు ప్రస్తుతం ఒకటి రెండు జటిలమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. గాళ్ళవ్యాధి నిర్మూలన పథకం ముగిసిన తర్వాత ఉద్యోగంనుండి తొలగింపబడిన సుమారు 200 మంది వేక్సినేటర్లకు ఉద్యోగావకాశాలను కల్పించడం మనేది అందులో ఒకటి. సాధ్యాసాధ్యాల నన్నింటిని పరిశీలించిన మీదట డిపార్టుమెంటు ఈ వేక్సినేటర్లలో సుమారు 120 మందికి ఉద్యోగాన్ని చూపించగల పథకాలను ఇదివరకే రూపొందించింది. మిగిలినవారి విషయాల్లో కూడా బ్లాకులు మొదలైన వాటిల్లో కాంపౌండర్లుగా వారిని తీసికొనేటట్లు చూడడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. హైదరాబాదు, విశాఖపట్టణంలలోని ఈ రెండు పాఠశాలలు మనకు కావలసినంత మంది లైవ్‌స్టాక్ ఇనస్పెక్టర్లను అందివ్వగలిగాయి. అందువల్ల మన ప్రస్తుత అవసరాలు తీరాయి. కాబట్టి ఈ సంవత్సరం లగాయితు ఈ కోర్సుకు ప్రవేశాలు ఆపుచేయడానికి నిర్ణయించడం జరిగింది. నేను చెప్పినదాన్ని బట్టి మనకు తప్పనిసరిగా కావలసినటువంటి ప్రధానమైన అవసరాలను తీర్చడానికి రూ. 2,27,25,200.00 మంజూరు ఎందుకూ చాలదన్న విషయాన్ని కూడా మీరు అంగీకరిస్తారు. నేనిదివరలో చెప్పి ఉన్న ప్రతి పథకానికి కావలసిన అవసరాలవల్ల ఏర్పడేటటువంటి అధికమైన ఒత్తిడి ఎలా ఉన్నప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ అత్యవసర సేవకు అధికమైన కేటాయింపును పొందడం సాధ్యమయ్యేలాగ కన్పించడం లేనందుకు విచారిస్తున్నాను. ఒక విధంగా ఈ విషయం విచారకరంగా ఉన్నప్పటికీ లోక్‌సభలో కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రాంగ శాఖ మంత్రిగారు ఇటీవల వారిచ్చిన బడ్జెటు ప్రసంగంలో చేసిన వాగ్దానం ఆశా కిరణాన్ని ప్రసరింపజేస్తున్నది. వారేమన్నారంటే—

"ఏదైనా ఒక విషయాన్ని తీసికున్నప్పుడు ఒకోసారి డబ్బు చాలకపోవచ్చు అనేది నిజమే. పశు సంవర్ధంకోసం రూ. 56 కోట్లు, పాలు మొదలైన వాటికోసం రూ. 34 కోట్లు మొత్తంమీద రూ. 90 కోట్లు మనం కేటాయించుకున్నాం. కాని ఇంకా ఎక్కువ అవసరం అవుతుందనుకోండి. అప్పుడు డబ్బు ఎక్కడోచోట దొరుకుతుంది. ఎందుచేతంటే ఈ దేశంలో మంచి పథకం ఏదీ ద్రవ్యలేమివల్ల నిలిచిపోలేదు"

నిజంగా మంచి పథకాలు నిధులు లేకపోవడంవల్ల దెబ్బతినవనే లోపాన్ని భర్తీ చేయడానికి కేంద్రంనుండి ఇంకా ఎక్కువగా అవసరమైనటువంటి సహాయం లభ్యమవుతుందనే ఆశిస్తున్నాం.

అటవీశాఖ పద్దు

1962-63

శ్రీ మల్లిపూడి పళ్లంరాజు.

అధ్యక్షా,

ఇప్పుడు నేను సమర్పిస్తున్న బడ్జెటు, 1962-63 పూర్తి సంవత్సరానికి చెందిన అటవీశాఖ పద్దులకు సంబంధించినది.

దేశంలోని, ముఖ్యంగా రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఈ పద్దును కోరటం జరుగుతోంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో రూపొందించుకొన్న మన ఆశయాలను, బాధ్యతలను కూడా దృష్టిలో పెట్టుకొనడం జరిగింది.

గౌరవ సభ్యులకు ఆటవీశాఖ పద్దును పరిచయం చేసేముందు అడవుల అభివృద్ధికి సంబంధించిన ముఖ్య విషయాలను మాత్రం ప్రస్తావిస్తాను.

ఆర్థిక రంగంలోనేగాక, సాంఘిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక రంగాల్లో కూడ అడవులకు ప్రత్యేక స్థానముంది. దేశం అభివృద్ధి పొందుటకు, అడవులు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహాయపడుతున్నాయి.

అడవులకు వ్యవసాయానికి అవినాభావసంబంధముంది. భూసారం పోకుండ, భూమి కోసుకొనిపోయి నిరుపయోగం కాకుండ అడవులు ఉపయోగిస్తాయి. నదులు పుట్టినచోట్ల అడవులు లేని ఎడల నీటిపారుదల సక్రమంగా ఉండదు. నదీ గర్భాలు మేటివేసి, నదులలో నీరు ప్రవహించే శక్తి క్షీణిస్తుంది. ఆనకట్టలు, పంటలకు ఏర్పాటైన నీటి పారుదల సౌకర్యాలు, నిరుపయోగమౌతాయి. జలాశయాలు మేటవేసి జలవిద్యుత్తుకై కావలసిన నీరు లభించదు. కొండలపై కురిసిన వర్షం, ఒక్కుమ్మడిగా మైదానాల్లోనికి ప్రవహించి, వరదలభీభత్సం జరగకుండ అటవీ సంపద ఉపయోగిస్తుంది.

ఇంతేగాక అడవులు మానవుని అవసరాలను ఎంతోగానో తీరుస్తున్నాయి. మూడు పొద్దుల పొయ్యిలోనికి కావలసిన కట్టెలు మొదలు, మేడలు మిద్దెలు కట్టుకునేందుకు కావలసిన కలపవరకు మనం అడవులపైన ఆధారపడుతున్నాం.

పశుగ్రాసం, పొలాలలో ఎరువుగా ఉపయోగించే పచ్చి రొట్ట, అడవుల నుండే లభిస్తున్నాయి. రకరకాలైన పశులకు జంతువులకు ఆశ్రయమిచ్చేవి అడవులే.

అడవులు నశించటంవల్లనే అనేక సభ్యతా దేశాలు కాలగర్భంలో కలసిపోయాయి. మనం క్రాంతి పథంలో పురోగమిస్తున్న ఈ తరుణంలో అడవుల అభివృద్ధిని విస్మరించరాదు.

ఈ విషయాన్ని గుర్తించే భారత ప్రభుత్వం వారు 1962 వ సంవత్సరంలో క్రొత్త అటవీ విధానాన్ని రూపొందించారు. దాని ప్రకారం అడవులు భూభాగంలో మూడవవంతు ఉండాలని నిర్ణయించారు.

అయితే మనం రాష్ట్రంలో అడవులు మొత్తం భూభాగంలో, 24 శాతం మాత్రమే. ఇంకా 10 శాతం వరకు అడవుల విస్తీర్ణాన్ని పెంచవలసిన అవసరం ముంది.

అడవులను నరికి వ్యవసాయ క్షేత్రాలుగా మార్చడంవల్ల కలిగే అనర్థాలు చాలా ఉన్నాయి. అందుచేతనే ప్రభుత్వం అడవులనుండి భూమిని వ్యవసాయానికి యీయకూడదని నిశ్చయించింది. ఈ నిర్ణయం మనం మన శ్రేయస్సు కొరకే చేసుకొన్నదని అంతా భావించాలని కోరుతున్నాను.

వ్యవసాయానికి పనికి రాని బంజర్లలో కూడ చెట్లు, వచ్చిక భీడులు పెంచి అడవుల విస్తీర్ణం పెంచవలసి వుంటుంది.

అడవుల నుండి వచ్చే వివిధ రకాల ఫలసాయాన్ని క్రమ పద్ధతిలో కూపులుగా వేసి వేలం వేస్తున్నాం.

పాపికొండల్లోను, భద్రాచలం అడవుల్లోను. ఆదిలాబాదు జిల్లాలోని జన్నారం, పెద్దూరు, ప్రాంతంలోను వరంగల్లు జిల్లాలోను కొన్ని ప్రాంతాలలోను ప్రభుత్వమే కూపులు నరికించి కలప వేలం వేస్తుంది. చిత్తూరు జిల్లాలో దొరికే మంచి గంధపు చెట్లను, రాజమండ్రి కాగితపు మిల్లుకు కావలసిన వెదురును ప్రభుత్వమే నరికిస్తోంది.

ప్రభుత్వ అధ్వర్యాన జరుగుతూవున్న ఈ కార్యక్రమాల మూలంగా 1961–62 వ సంవత్సరంలో 20 లక్షల రూపాయల అదనపుఆదాయం వచ్చింది. అడవుల ఆదాయ వ్యయాల్ని పరిశీలించండి. గత అయిదు సంవత్సరాలుగ ఆదాయం పెరుగుతోందిగాని తరగడంలేదు.

1957–58వ సంవత్సరంలో అడవులనుండి వచ్చిన ఆదాయం 2 కోట్ల 89 లక్షలైతే 1961–62 వ సంవత్సరంలో ఆదాయం 3 కోట్ల 12 లక్షలవరకు పెరిగింది. 1961–62 వ సంవత్సరంలో ఆదాయపు ఖాతాక్రింద ఒక కోటి 11 లక్షలు, పెట్టుబడి ఖాతాక్రింద 6 లక్షలు, షెడ్యూల్డ్ తరగతులవారి సంక్షేమానికై సుమారు 6 లక్షలు ఖర్చయింది.

1962–63 అంచనాలను చూస్తే ఆదాయ, వ్యయాలు ఈ విధంగా ఉంటాయని ఊహించవచ్చును.

వివరాలు

ఆదాయము	—	3 కోట్ల 45 లక్షలు
ఆదాయపు ఖాతాన ఖర్చు	—	1 కోటి 43 లక్షలు
పెట్టుబడి ఖాతాన ఖర్చు	—	9 లక్షల 25 వేలు

కావున మొత్తం ఆదాయంలో, ఆదాయపు ఖాతాన ఖర్చు 41.45 శాతం మాత్రమే. ఇంక ప్రణాళికా విషయాల్ని గురించి ప్రస్తావిస్తాను.

మన రాష్ట్రంలోని అడవుల అభివృద్ధికై మూడవ ప్రణాళికలో 160 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. ఇంకా 15 లక్షల రూపాయలు షెడ్యూల్డు తరగతుల సంక్షేమానికి కేటాయించాం.

ప్రభుత్వ స్వాధీనంలో వున్న అడవుల్లో మూడింట రెండు వంతులు శాస్త్రీయ పద్ధతిలో నిర్వహింప బడుతున్నాయి. మిగతా ప్రాంతాన్నికూడా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించే కార్యక్రమం క్రమేపీ ప్రారంభిస్తున్నారు.

అటవీ ఫలసాయానికి గిరాకీ హెచ్చింది. ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పూనుకొంది.

విలువైన కలపజాతుల చెట్లను, వంటచెరకుకు పనికివచ్చే సరుగుడు, యూకలిప్టస్ చెట్లను పెంచుతున్నాం.

కోసుకుపోయి నిరుపయోగమైన భూమిని చెట్లుపెంచి ఉపయోగకరంగా చేసే ప్రయత్నాలు ప్రారంభమైనాయి.

రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో పెంచిన తోపుల వివరాలు:—

1) విలువైన కలపనిచ్చే తోపులు	—	3,600 ఎకరాలు
2) వంటచెరకుకు పనికివచ్చే సరుగుడు యూకలిప్టస్ తోపులు	—	30,600 ఎకరాలు
3) జీడిమామిడి తోపులు	—	24,200 ఎకరాలు
4) అగ్గిపెట్టెలకు అగ్గిపుల్లలకు పనికివచ్చే తోపులు	—	450 ఎకరాలు

మూడవ ప్రణాళికా కాలంలోని లక్ష్యాల వివరాలు :—

1) విలువైన కలపనిచ్చే తోపులు	—	11,588 ఎకరాలు
2) సరుగుడు తోపులు	—	5,000 ఎకరాలు
3) యూకలిప్టస్ తోపులు	—	7,000 ఎకరాలు

4) రక్త చందనపు తోపులు — 750 ఎకరాలు

5) తదితరములైన తోపులు — 5,610 ఎకరాలు

ఈ తోపులను పెంచుటకై 31 లక్షల 60 వేల రూపాయల ఖర్చు అగునని అంచనా వేయబడింది. 1961-62 సంవత్సరంలో సాధించిన లక్ష్యాల వివరాలు :—

1) విలువైన కలపనిచ్చే తోపులు — 2,429 ఎకరాలు

2) సరుగుడు తోపులు — 750 ఎకరాలు

3) యూకలిప్టస్ తోపులు — 689 ఎకరాలు

4) అగ్గిపెట్టెలు అగ్గిపుల్లలకు పనికివచ్చే తోపులు — 300 ఎకరాలు

5) రక్తచందనపు తోపులు — 140 ఎకరాలు

ఈ తోపులను పెంచుటకై 5 లక్షల 89 వేల రూపాయలు ఖర్చు అయింది.

రెండవ ప్రణాళికా కాలంలో అడవుల్లో 450 మైళ్ల పొడవున రోడ్డు వేసేము. మూడవ ప్రణాళికలో 16 లక్షల 28 వేల వ్యయంతో 190 మైళ్ల పొడవున రోడ్డు వేయదలచాం. నిర్మల్ హైదరాబాదు డివిజనులలో రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 374 మణుగుల లక్క ఉత్పత్తి అయినది.

1961–62 వ సంవత్సరంలో నిర్మల్ డివిజన్‌లో 125 మణుగుల లక్క ఉత్పత్తి అయింది. 10,000 వేల పౌనుల సీలు వేసే లక్క సెంట్రల్ స్టోర్స్ పర్చేజి డిపార్టుమెంటుకు అమ్మినాము. ఇంకా సప్లయిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇంక గిరిజన సంక్షేమాన్ని గురించి కొన్ని విషయాలు.

తూర్పు కోస్తాలోని శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరులలోని గిరిజనులు కొండ పోదులు చేస్తూండటం మనకందరకూ తెలిసినదే. ఈ వ్యవసాయ పద్ధతులవలన గిరిజనులకు ఏమంత లాభం కలుగక పోవుట, అడవులు క్షీణించుట జరుగుతోంది. గిరిజన సంక్షేమాన్నితలపెట్టి వారికి వేరే జీవనోపాధి సౌకర్యాలు కలిగించే యోచనలు కొంతకాలంగా ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి.

అందుకొరకై 15 లక్షల వ్యయంతో మూడవ ప్రణాళికా కాలంలో ఏజన్సీ అడవుల్లో కాఫీతోటలు పెంచే పథకం అమలు జరుగుతోంది.

1961-62 వ సంవత్సరంలో 170వ ఎకరాల మేర కాఫీతోటలు పెంచినాము. ఈ అధిక సంవత్సరంలో 130 ఎకరాలలో కాఫీతోటలు వేస్తున్నాము.

ఏలకులు, మిరియాలు, లవంగాలు కూడ పండించే అవకాశాలు పరిశీలింప బడుతున్నాయి.

విముక్త జాతుల సంక్షేమ పథకం క్రింద కర్నూలు జిల్లాలోని చెంచులు నెల్లూరు జిల్లాలోని శ్రీహరి విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేయబడినాయి. నాగళ్లు, బళ్లు, యెద్దులు కొనుక్కొనేందుకే ఋణాలు ఇస్తున్నాము. 1961-62 వ సంవత్సరంలో కర్నూలు, మహబూబ్ నగర జిల్లాలోని చెంచులకు 45,000 రూపాయల మేరకు ఉచితంగా బట్టలు పంచబడ్డాయి.

రాజమహేంద్రవరంలో ప్రభుత్వ ఆధ్వర్యాన కంచుకోటమిల్లు, వర్కుషాపు, సీజనింగ్ కిల్ను, ట్రీట్ మెంటు ప్లాంటు ఏర్పాటు అవుతున్నాయి.

ఇవిగాక మూడవ ప్రణాళికలో ఫారం ఫారెస్ట్రీ అనే పథకాన్ని 5 లక్షల రూపాయల వ్యయంతో అమలు జరుపుతున్నాము. దీనివలన వ్యవసాయానికి లాయకుగాని బంజర్లలో చెట్లు, పచ్చిక బీడులువేసి గ్రామ ప్రజలకు వ్యవసాయపు పనిముట్లు, కలప, వంట చెరుకు, పశుగ్రాసం అందుబాటులో అందేటట్లు చేయ బడుతోంది.

ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థతో ప్రకృతి సంపదను అంచనా వేసిగాని ఏ విస్తృత కార్యక్రమాన్నైనా తలపెట్టరాదు. అందుకోసమని అడవుల నుండి వచ్చే ఫలసాయాన్ని అంచనా వేసే తలంపు వుంది. 3 లక్షల 94 వేల రూపాయల వ్యవయంతో అమలు జరపబోయే ఈ పథకం కేంద్ర ప్రభుత్వం వారి యోచనలో ఉన్నది. అటవీ సంపద మీద ఆధారపడిన పరిశ్రమలను స్థాపించటానికి ఈ అంచనా చాలా సహాయపడుతుంది.

రాష్ట్రంలో కలప, వంటచెరుకు కొరతను తీర్చుటకు, ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని 27 లక్షల 22 వేల వ్యయంతో త్వరితగతిని పెరిగే చెట్లను పెంచే, పథకం ప్రభుత్వం యోచనలో వుంది.

వర్షాభావము, వలన ఏటేటా నష్టపడుతూన్న ప్రాంతాల అభివృద్ధికి తయారైన దీర్ఘ కాలిక ప్రణాళిక ఒకటి పరిశీలనలో ఉంది. 34 లక్షల 25 వేల రూపాయలు ఖర్చు అయ్యే ఈ పథకం అమలు జరిపినప్పుడు చెట్లు నాటుట, భూసార సంరక్షణ కార్యక్రమాలు తలపెట్ట బడతాయి.

మచ్చు గుండం నదీ పరివాహక ప్రాంతంలో భూసంరక్షణ పథకాన్ని 66 లక్షల వ్యవయంతో ప్రభుత్వం అమలు జరుపుతోంది. దీన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించేరు.

మూడవ ప్రణాళికలో అడవుల్లో పనిచేసే శ్రామికుల సౌకర్యాలకని ఒక లక్ష రూపాయలు కేటాయించేం.

కలప పరిశ్రమలో శ్రామికుల స్థితి గతులను విచారించేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

గత ఐదు దశాబ్దాలుగా అడవులతోబాటు అడవి జంతువులు కూడ క్షీణించటం మొదలు పెట్టేయి.

బుద్ధ భగవానుడు, గాంధీ మహాత్ముడు పుట్టిన ఈ పుణ్య భూమిలో మూగ ప్రాణులకు ఆశ్రయ మిచ్చుటకు పథకాలు వేయబడ్డాయి.

నాలుగు వన్యమృగ సంరక్షణ కేంద్రాలు ఏర్పాటైనాయి. మూడవ ప్రణాళికలో వన్య మృగసంరక్షణకై 8 లక్షల 96 వేల రూపాయలు కేటాయించేం. జంట నగరాల కనతిదూరంలో మీరాలంచెరువు వద్ద జంతు ప్రదర్శనోద్యానమొకటి ఏర్పాటౌతోంది.

తెలంగాణాలో 2,000 చదరపు మైళ్లు జాగిరు అడవుల్ని, ఆంధ్ర ప్రాంతంలో 4,000 చదరపు మైళ్ళ జమీందారీ, ప్రవేటు అడవుల్ని, ఇప్పుడు ప్రభుత్వం తన యాజమాన్యం క్రిందకు తీసికొన్నది. రంప ఏజన్సీలో 509 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల అడవులు అటవీ చట్టం క్రిందకు తీసికురాబడ్డాయి.

ఈ విధంగా రిజర్వు అడవులతో కలిపి మొత్తం 25,585 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల అడవులను సమర్థనీయంగా పరిపాలించేందుకు ప్రస్తుతం ఉన్న సిబ్బంది చాలదు.

ఆంధ్రలోవలెనే తెలంగాణాలో చౌకీదార్లకు వాచర్ల సహాయ మివ్వ వలసిన అవసరం ఉంది. డివిజన్ల విస్తీర్ణం తగ్గించి క్రొత్త డివిజన్లు ఏర్పరుపవలసి ఉన్నది. కంట్రాక్టర్ల కలప పై హేమరు కొట్టేందుకు సిబ్బంది అదిలాబాదు జిల్లాలో మాత్రమే నియమించేం. మిగతా తెలంగాణా జిల్లాల్లో అందుకోసమై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయవలసి ఉన్నది. ప్రజావసరాలు తీరగా మిగిలిన ప్రభుత్వ అడవులలో కలిపి వేయబోతున్నాం.

ఈ పథకాలవల్ల అటవీ శాఖ పరిపాలన ఎంతో సమర్థనీయంగా జరుగగలదని ఆశించవచ్చును.

అడవుల అభివృద్ధి ఒక దీర్ఘకాలిక విషయము. శ్రేయో రాజ్యంలో ప్రభుత్వమే కలుగచేసికొని ప్రజాక్షేమానికై పథకాలు వేసి అమలు జరుపవలసి ఉన్నది. అడవుల అభివృద్ధికి ఖర్చు హెచ్చు చేయవలసిన అవసరం ఎంతైనాఉంది.

ఒక కోటి 43 లక్షల రెండువేల రూపాయల పద్దును ఏవిధమైన కోత లేకుండ అంగీకరింప వలసినదని కోరుతున్నాను.